# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, జూలై 28, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- VI నంబరు --3

శక సంవత్సరము - 1926, శ్రావణం - 6

## WEDNESDAY, THE 28th JULY, 2004

**12 L.A. I (II) S. VOL-- VI No. - 3**

6 - Sravan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

## ( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఇరువై ఏడవ రోజు )

## బుధవారము, జూలై 28, 2004

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**28-7-2004**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 1)

5. ప్రకటన

   1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లెక్కల సమితి అధ్యక్షులు మరియు సభ్యుల జాబితా గురించి
   2. అంచనాల సమితి అధ్యక్షులు మరియు సభ్యుల జాబితా గురించి
   3. ప్రభుత్వ సంస్థల సమితి అధ్యక్షులు మరియు సభ్యుల జాబితా గురించి

6. సభా సమక్షములో ఉంచిన పత్రములు

7. ప్రభుత్వ బిల్లు

   2004, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్లు (సవరణ)బిల్లు
   (ప్రవేశపెట్టబడినది)

8. సంతాప తీర్మానము

9. ప్రత్యేక ప్రస్తావన

10. 2004–2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

    అభ్యర్థన నెం . XXXI (31) – పంచాయితీరాజ్
    అభ్యర్థన నెం . XVII (17) – పురపాలన, పట్టణాభివృద్ధి
    అభ్యర్థన నెం . XXXII (32) – గ్రామీణాభివృద్ధి
    అభ్యర్థన నెం . VI (6) – అబ్కారీ పాలన
    అభ్యర్థన నెం . X (10) – హోం పాలన
    అభ్యర్థన నెం . VII (7) – వాణిజ్య పన్నుల నిర్వహణ
    అభ్యర్థన నెం . V (5) – రెవిన్యు, రిజిస్ట్రేషను, సహాయం
    అభ్యర్థన నెం . VIII (8) – రవాణా నిర్వహణ
    అభ్యర్థన నెం . XV (15) – క్రీడలు, యువజనసేవలు
    అభ్యర్థన నెం . XIV (16) – వైద్య, ఆరోగ్యం
    అభ్యర్థన నెం . XII (12) – పాఠశాల విద్య
    అభ్యర్థన నెం . XIII (13) – ఉన్నత విద్య

    అభ్యర్థన నెం . XIV (14) – సాంకేతిక విద్య
    అభ్యర్థన నెం . XL (40) – ప్రభుత్వరంగ సంస్థలు
    అభ్యర్థన నెం . XXXIX (39) – ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు
    అభ్యర్థన నెం . XXXVII (37) – పర్యాటన, కళలు, సంస్కృతి
    అభ్యర్థన నెం . XXVI (26) – మత సంబంధ దర్మాదాయాలు నిర్వహణ
    అభ్యర్థన నెం . XXIX (29) – అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
    అభ్యర్థన నెం . XX (20) – కార్మిక, ఉపాధికల్పన
    అభ్యర్థన నెం . II (2) – గవర్నరు, మంత్రి మండలి
    అభ్యర్థన నెం . III (3) – న్యాయ పరిపాలన
    అభ్యర్థన నెం . IV (4) – సాధారణ పరిపాలన, ఎన్నికలు
    అభ్యర్థన నెం . XIX (19) – సమాచార, పౌర సంబంధాల

అభ్యర్థన నెం . I (1) – రాష్ట్ర శాసనమండలి
అభ్యర్థన నెం . IX (9) – విత్తపాలన, ప్రణాళిక,సర్వేలు, గణాంకాలు

(ఆమోదించబడినవి)

----------

## సభా కార్యక్రమము

MR. SPEAKER: I have received adjournment motion given notice of by Sri T. Devender Goud and others regarding the failure of the Government to give protection and arrest of continued political murders and it has been disallowed.

I have received another adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi regarding the need to stop the menace of betting on cricket matches since the people are losing crores of rupees during international cricket matches during illegal gambling in Twin Cities and it has, also, been disallowed.

I have received another adjournment motion given notice of by Sri G. Kishan Reddy regarding the panic among the people due to wide-spread viral and dengu fever in many districts of our State and death of a person in Khammam district due to non-availability of medicines and proper care and the same is disallowed.

I have received yet another adjournment motion given notice of by Sri Komireddy Ramulu regarding the dilapidated condition of several school buildings in Metpally Constituency and threat of their collapse in rainy season due to leakage and it has, also, been disallowed.

(Interruptions)

మిస్టర్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజెలౌ అయింది. మీకు తెలుసు. Q.No.225.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్ల నుండి లేచి అంతరాయం కలిగించారు.)

శ్రీ ఇ. దయాకర్ రావు(వర్థన్నపేట): అధ్యక్షా, సాక్ష్యం చెప్పాడని , షెల్టర్ ఇచ్చాడని చంపారు. మరల ఒక మర్డర్ అయింది. వారికి రక్షణ కల్పించాలి.

(అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, నా నియోజక వర్గంలో చిన్న పిల్లలకు డెంగ్యూ వ్యాధి ఎఫెక్ట్ అయింది. చాలా ప్రమాదకరమైనది. రోశయ్యగారు ఈ శాఖను చూస్తున్నారు. ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలని కోరుతున్నాను

MR. SPEAKER: You come in a different form.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Sir, 15 crore rupees are betted during international cricket match between India and Pakistan. Yesterday Rs.11 crores are betted in connection with the international cricket match played between India and Sri Lanka. Many people are losing money because of cricket matches.

MR. SPEAKER: You raise the issue during discussion on Appropriation Bill

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఈ ఇష్యూ కూడా అప్రాప్రియేషన్ లో You can raise this issue during discussion on Appropriation Bill tomorrow. Under law and order subject also you can raise when the Appropriation Bill comes up for discussion. రేపు అప్రాప్రియేషన్ బిల్ ఉంది.

శ్రీ ఇ.దయాకర్ రావు: మీరు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టారు. సాక్ష్యం చెప్పిన అతనిని చంపారు.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): మాకు మా కార్య కర్తలకు రక్షణ లేదు. నర మేధం ఆపమనండి.

R. SPEAKER: Please take your seats. Let us go to Question-Hour.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): ఇప్పటికి 21 మంది చనిపోయారు. 47 మంది మీద దాడులు చేసిన సంగతులున్నాయి.

MR. SPEAKER: Please resume your seats. You made your point very clear. Please resume your seats.

శ్రీ పి. కేశవ్: ప్రజాస్వామ్యానికి పునాదులైన పార్టీలు, పార్టీ కార్యకర్తల మీద దాడులు జరిపితే ఈ సభ ఉంటుందా? ఈ సభలో మేమూ ఉండము. ఆలోచించాలి. కక్ష సాధింపు చర్యలు కరెక్ట్ కాదు.

(అంతరాయం)

MR. SPEAKER: I have given the option to you. You can raise it tomorrow under discussion on Appropriation Bill. Now, let us go to Question-Hour. మీరు చెప్పారండి. మీరు కూర్చోండి. మీరు అంతా కూర్చోండి.

శ్రీ ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట): అధ్యక్షా...............

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్: ఉదయభానుగారిని అనలేదు. తెలుగుదేశం మీద దాడులు జరుగుతున్నాయని అన్నాము. అధ్యక్షా, మీరు ఇంటర్‌ఫియర్ కాక తప్పదు.

MR. SPEAKER: You can raise the issue tomorrow. అందుకే అప్రాప్రియేషన్ బిల్‌లో టేకప్ చేయండి. The matter can be discussed under law and order. I am sorry. That is the only option available to you. Now, Mr. Gafoor.

శ్రీ పి. కేశవ్: ఈ హౌస్ దాని మీద నాలుగుసార్లు చర్చించింది. మీరు ఇంటర్‌ఫియర్ కావాలి సర్. రకరకాల రూపాలలో ఈ సభ ముందు పెట్టినా, ప్రభుత్వ స్పందన అంతంత మాత్రంగా ఉంది. నరమేధం జరుగుతుంటే ఏమిటి?

MR. SPEAKER: I called Gafoor. Please resume your seats. You have to utilise the option.
ఉ 8.40

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : అర్థం చేసుకోండి సర్. అన్యాయంగా వందల ఎకరాల తోటలు నరికి వేస్తున్నారు. మానవతా ధృక్పథంతో వారికి రక్షణ కల్పించండి. అక్కడ ఎక్కడా నామమాత్రంగా కూడా ఎవిడెన్స్ లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దయచేసి మీరు అర్థం చేసుకోండి. దీనిపై ప్రభుత్వం స్పందించాలి. ముఖ్యమంత్రి గారు స్పందించాలి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): మీ దగ్గర మీటింగ్ పెట్టారు కాని ఏమి జరిగింది సర్. ప్రభుత్వం రక్షణ ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్ : క్వొశ్చన్ అవర్ పూర్తి చేద్దాం, after that you can have your option.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, క్వొశ్చన్ అవర్ చాలా ముఖ్యమని మాకు కూడా తెలుసు. ఇది ప్రజాస్వామ్యమా అని మేము అడుగుతున్నాము. రాష్ట్రంలో వున్న పార్టీలకు రక్షణ లేదు. పార్టీలు వుంటేనే ప్రజాస్వామ్యం సర్. దయచేసి అర్థం చేసుకోండి. ఎజెండాను పక్కన పెట్టి మేము ఇచ్చిన ఎజెండాను టేకప్ చేయండి.

MR. SPEAKER : You know that question-hour is very important and we have to complete it.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభలో గౌరవనీయులైన మిత్రులు నిన్న జరిగినటువంటి సంఘటన గురించి ప్రస్తావించారు. ప్రభుత్వం నోటీసుకు తెచ్చారు. ఇమ్మీడియట్‌గా, వున్న పళంగా జవాబు ఇచ్చే దానికి ఆస్కారం లేదు. వాళ్లు చెప్పవలసింది చెప్పారు. సభకు నోటీసు వచ్చింది. గవర్నమెంట్ వీటి మీద సీరియస్‌గా వుంది తప్ప జరిగేది జరిగి పోతుందిలే అని లేదు. లేకపోతే గతంలో ఏ సంవత్సరం ఎంత జరిగింది అని లెక్కలు చెప్పడమే సమాధానమని నేను అనుకోవడం లేదు. అందుకని నేను మనవి చేసేదేమిటంటే సభ బయట ఒక సంఘటన జరిగింది, దానిని అందరమూ ఖండిస్తున్నాము. సభలో సభా కార్యక్రమాలు సజావుగా జరిగేందుకు ఆస్కారం కల్పించి, రేపు అప్రాప్రియేషన్ బిల్లులో మాట్లాడమనండి లేదా ఇంకొక సందర్భంలొ తమ అనుమతితో రమ్మనమని చెప్పండి. Governemnt is always prepared to answer.

శ్రీ కళా వెంకట్రావు (పనుకూరు): సర్, దీని మీద ఒక అరగంట పోయినసారి చర్చించాము. ఒక్క అనంతపురంలోనే 7 మర్డర్స్ జరిగాయి. ఇంతవరకు ఒకే పొలిటికల్ పార్టీలకు సంబంధించిన వారు 21 మంది మర్డర్ అయ్యారు. పెనుగొండ హాస్పిటల్‌లో గోరంట్లకు సంబంధించిన నరసింహయ్య అనే వ్యక్తి చనిపోయాడు. గోరంట్ల నియోజక వర్గములో ఎన్నికలు అయిన మరుసటి రోజు నుండి ఆయనను చంపుతారేమోనన్న భయంతో దూరపు బంధువుల ఇంటిలో వున్నాడు. ఇతను ఇంటిలో లేకుండా, డైరీలో వున్నప్పుడు తీసుకువెళ్లి చంపడం జరిగింది. భోజనం పెట్టినందుకు ఆయనను చంపిన పరిస్థితులు వున్నప్పుడు పొలిటికల్ పార్టీల కార్యకర్తలకు రక్షణ వుందా? అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : సభలో ఎలా టేకప్ చెయ్యాలో మీరు సజెస్ట్ చెయ్యండి. You can raise it during discussion on Appropriation Bill.

శ్రీ కళా వెంకట్రావు : పొలిటికల్ పార్టీ కార్యకర్తలకు రక్షణ వుందా, దీని గురించి అందరూ డిస్కస్ చేశారు.

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం వెంకట రావు గారూ, ఇప్పుడు ఈ ఇష్యూను You have to listen. The Government has responded and they have given the option.

శ్రీ కళా వెంకట్రావు : అధ్యక్షా, మీ డైరెక్షన్ వున్నప్పుడు కూడా ఈ విధంగా చంపుతూ వుంటే ఎలా? రేపటితో సభ అయిపోతుంది. మరలా మూడు నెలల తరువాత వరకు మా గోడు వినిపించుకునే వారు ఎవరు? అందువలన దీని మీద గవర్నమెంట్ ఇమ్మీడియట్‌గా రెస్పాండ్ కావాలి. మీరు 20 రోజులు అవకాశం ఇచ్చిన తరువాత కూడా ఇంతవరకు ఒక్క కానిస్టేబుల్‌ను కూడా అదనపు ప్రొటెక్షన్ కొరకు ఇవ్వలేదు. వీటన్నింటి గురించి కూడా చర్చించాలి.

( అంతరాయం )

MR. SPEAKER : Please take your seat. ఇప్పుడే వెంకట్రావు గారు చెప్పారు. ఈ ఇష్యూ గురించి రేపు మార్నింగ్ చర్చించండి. రేపు మార్నింగ్ అప్రాప్రియేషన్ బిల్లు వుంటుంది, దాని పైన చర్చించండి.

శ్రీ పి. కేశవ్ : రాష్ట్రంలోని ప్రజాస్వామ్యం గురించి జాతీయస్థాయిలో పత్రికలు చెబుతున్నాయి. జాతీయ పత్రికలు ఏమి చెబుతున్నాయో తమరు తెలుసుకోండి. అవి మీ దృష్టికి రావలసిన అవసరం వుంది. Democracy has become a mafia warfare.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, ఇప్పటికే మొదటి ఐదు రోజులలో ఒకసారి డిస్కస్ చేశాము. Post and pre poll violence. దీనిపైన ఇంతకు ముందు ఒకసారి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. మీ ఛాంబర్‌లో డిస్కస్

చేశాము. ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ ఎప్పుడు ఇవ్వవచ్చో మీరు క్లియర్‌గా డిఫైన్ చెయ్యండి. I draw your attention to Page 505 of Kaul & Shakdhar. "A matter which has, already, been discussed by the House during the same session cannot be raised again through adjournment motion. Similarly, notice of adjournment motion cannot be amended from day-to-day as a new situation in respect of same matter arises." సర్, నిన్న చదివి వినిపించాను, ఈ రోజు చదివి వినిపించాను. మీరు క్లియర్‌గా డైరెక్షన్ ఇవ్వండి. ఏమిటి ఇది? రోజూ వాళ్లకు ఏమీ సబ్జెక్ట్ దొరకడం లేదు. The issue is discussed in the House already. We have discussed in your Chambers. The Government is taking every action. They have discussed. This is not good. రోజూ వచ్చి ఏదో ఒక విషయం చెప్పి ఒక అరగంట సేపు ఈ విధంగా చేస్తే ఎలా? ఈ విధంగా సేమ్ సబ్జెక్ట్‌ను తీసుకోవలసిన అవసరం లేదు.

MR. SPEAKER : Tomorrow you can take it up. Now, what has been raised is he sought my direction on the very issue of adjournment motion. వెంకట్రావు గారూ, మీరు సజెస్ట్ చేయండి. The same issue is being rased. అనే దాని పైన ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారు. He has asked for a direction from the Chair. Keeping that in view...

SRI Y. RAMAKRISHNUDU (Tuni):We are asking the Government. అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు రెయిజ్ చేశారు. అది ఈ context కు వర్తించదు. ఎందుచేతనంటే ఒకసారి ఇష్యూ చేసిన తరువాత అదే ఇష్యూపై రెండవ సారి ఇవ్వకూడదు అనేది అందరికీ తెలిసిన విషయం. నెంబరు 2 ఏమిటంటే ఇక్కడ మేము ఇచ్చింది ఎమెండ్‌మెంట్ కాదు, నోటీసు ఇచ్చాము. ఒకసారి నోటీసు ఇచ్చిన తరువాత దానికి సబ్‌సీక్వెంట్‌గా ఎమెండ్‌మెంట్ చెయ్యకూడదని వారు చదివారు. అది కూడా కాదు. ఇక్కడ మేము ఇచ్చింది ఫ్రెష్ ఇష్యూ. ఇంతకు ముందు జరిగిన ఇన్సిడెంట్స్‌పై ఇంతకు ముందు రెయిజ్ చేశాము. మరలా ఇన్సిడెంట్స్ కంటిన్యూస్‌గా జరిగాయి. ఈ జరుగుతున్నటువంటి ఇష్యూల గురించి మాకు ఇవ్వడానికి మెంబర్స్‌గా మాకు రైట్ వుంది. మీ దగ్గర ఆల్ పార్టీ మీటింగ్ పెట్టారు. ఈ సభలో వున్న సభ్యులకు సెక్యూటీ ఇస్తామని చెప్పారు. అదే విధంగా బయటి వాళ్లకు కూడా ఇస్తామని చెప్పారు. సెక్యూరిటీ ఇప్పుడు బయటి వాళ్లకు లేదు. ఇక్కడ సభ్యులుగా వున్న వారికి అడిషనల్‌గా ఒక్క కానిస్టేబుల్‌ని కూడా ఇవ్వలేదు. అందుచేత మీరు ఇచ్చినటువంటి డైరెక్షన్‌కు, మీ సమక్షంలో జరిగినటువంటి నిర్ణయాలకు ఈ విధమైనటువంటి రెస్పాన్స్ గవర్నమెంట్ ఇచ్చింది అంటే మెంబర్స్‌కు సెక్యూరిటీ ఎలా వుంటుందోననే ఆవేదనతో మేము ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము, దానికి సమాధానం చెప్పవలసిన అవసరం గవర్నమెంట్‌కు వుంది.

MR. SPEAKER : As far as security for the Members is concerned ఆ రోజు మీటింగ్ అయిన తరువాత The Hon'ble Member came and met me. Action has been taken. I have provided.
ఉ.8.50

సెకండ్ అంశం ఏమిటంటే, వారు రెయిజ్ చేసినా, మీరు రెయిజ్ చేసినా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎప్పుడు టేకప్ చేయాలనే సమస్య వస్తుంది. Everyday, I am getting this request from that side and this side as to when I should take up adjournment motion. మీ అందరికీ తెలుసు. క్వశ్చన్ అవర్ అనేది చాలా ఇంపార్టెంట్. దీనిని దృష్టిలో పెట్టుకొని I have to take a decision on when the adjournment motion should be taken up. ఎందుకంటే, we are losing time అని చాలా మంది సభ్యులు అంటున్నారు. Definitely, the chair will examine the request. I will come up with a proper solution to this problem. సభ్యులందరూ ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు అడ్జర్న్‌మెంట్ మోషన్‌కి ఇంపార్టెన్స్ ఉంది మరోవైపు క్వశ్చన్ అవర్‌కి కూడా ఇంపార్టెన్స్ ఉంది. ఈ రెండు మ్యాచ్ అయ్యే విధంగా I will definitely look into it and come up with a solution to this aspect. నిన్న మీటింగ్ అయిన తరువాత ఒక మర్డర్ జరిగిందని ఇందాక రామకృష్ణుడు గారు చెప్పారు. How do we take it up? Definitely you can take it up. Under Appropriation Bill

tomorrow you will have ample time. ఇనీసియేషన్ కాని వైండింగ్ అప్ కాని మీరే చేస్తారు కాబట్టి you will be allowed. I will see that the Government also positively responds to that.

SRI Y. RAMAKRISHNUDU: Sir, debate on Appropriation Bill is a totally different one where we will raise so many issues. This also may be one of the issues. But then there will be so many other issues. మా వర్రీ ఏమిటంటే, రేపటితో శాసనసభ పూర్తవుతుంది. ఈరోజు ఒక్కరోజే మెంబర్స్‌కి అవకాశం ఉంది. ఇవ్వాల్టితో శాసనసభ ఇంచుమించు పూర్తయినట్లే. రేపంతా కూడా అప్రాప్రియేషన్‌కి సంబంధించి డిస్కషన్, డిబేట్స్ ఉంటాయి. అది తెలిసి ఉండి మేము అడుగుతున్నాము. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి ప్రభుత్వం వాగ్దానం చేసి, మీరు డైరెక్షన్ ఇచ్చి పది రోజులవుతుంది. ఇప్పటికి కూడా ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదని మేము రెయిజ్ చేశాము. దీంట్లో తప్పు లేదు. మాకు ఆన్సర్ కావాలి అనడంలో తప్పు లేదు. ఆల్ పార్టీ మీటింగ్ అయిన తరువాత గవర్నమెంట్ తరపున ఎవరెవరికి ఏమేమి ప్రొవైడ్ చేశారు? ఎవరికైనా అడిషనల్‌గా సెక్యూరిటీ ఇచ్చారా? ఇవ్వకపోతే we are supposed to know from the Government. You were also a party to the debate, Sir.

SRI N. KIRAN KUMAR REDDY: Sir, the first word itself is "Continuing political murders." We already discussed this. How can it be a new incident? It is not a new incident. ప్రి పోల్ వయోలెన్స్, పోల్ వయోలెన్స్ ముందు అయిదు రోజులలో చర్చించడం జరిగింది. రెండు మూడు సార్లు మీ ఛాంబర్స్‌లో డిస్కస్ చేశాము. Let us get into question hour.

MR.SPEAKER: The issue before the House is-- మీరు ఇష్యూ రెయిజ్ చేశారు. Adjournment Motion has been disallowed. How to take up the issue? ఎందుకంటే మనకి ఈ రోజు చాలా అజెండా ఉంది. As far as Members security is concerned, I will definitely review the issue and get back to the member who has been expressing anxiety on the need for more security. ఏ సభ్యుడైతే అధనపు సెక్యూరిటీ కోరుతున్నాడో, ఆ సభ్యుడిని నేను పిలిపించి, మాట్లాడి.. I will definitely call the member and discuss it with him. I will issue necessary direction to the Government. Let us close it. We cannot get into this subject.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, మేము మీకు ఈ హౌస్‌లో లా అండ్ ఆర్డర్ పైన, అనంతపురంలో దాడుల విషయం పైన చాలా సార్లు చర్చించిన తరువాత ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టారు, నన్ను కూడా పిలిచారు. పరిటాల రవీంద్ర గారు సెక్యూరిటీ లేదని అసెంబ్లీకి రాలేకపోతున్నాడని ఆ రోజు నేను మీకు చెప్పాను.

(ఇంటరప్షన్స్)

సెక్యురిటీ ఎందుకు ఇవ్వలేదు? ఈ మధ్యలో ఎవరైనా చనిపోయుంటే మీరు బాధ్యత తీసుకునేవారా! ముఖ్యమంత్రి గారు బాధ్యత తీసుకునేవారా! మేము ప్రాణభయం ఉందని చెప్పాం, అయినా కూడా లైట్‌గా తీసుకుంటున్నారు. మీటింగ్ పెట్టి ఎన్ని రోజులయ్యిందో మీరే చెప్పండి. అనంతపురం ఇష్యూ ఇక్కడ మాట్లాడాము. వారేమో మళ్లీ ఎందుకు రెయిజ్ చేశారని అంటున్నారు. నిన్న మళ్లీ ఒక మర్డర్ జరిగింది. ఎవరినైతే అక్కడ చంపేశారో ఆయనకు షెల్టర్ ఇచ్చారని, ఆయన విట్‌నెస్‌గా ఉన్నాడని, అతనిని కూడా నిన్న చంపేశారు. అసలు ఏమి అవుతుంది? మేము ఏ విధంగా బయటకి వెళ్లాలి? ఇవాల్టితో అసెంబ్లీ దాదాపు పూర్తవుతుంది. రేపు ఒక్క రోజు మాత్రమే ఉంది. సభ అయిన తరువాత మేము ఊళ్లకి వెళ్లాలి, వెళ్లిన తరువాత ఎవరు బ్రతికి వస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఈ విషయాలను దయచేసి అర్థం చేసుకోవాలి. ఇప్పటికే 21 మంది చనిపోయారు. 115 గ్రామాలలో ఈ హత్యలు జరిగాయి. మీరు ఈ రోజు డిస్కషన్‌కి అలవ్ చేయకపోతే చాలా ప్రమాదం ఉంటుంది. అందుకని, మేము అడుగుతున్నాము. రాజకీయ కక్షల గురించి మేము చెబుతూనే ఉన్నాము. దీనికంటే ముఖ్యమైన సబ్జెక్ట్ ఏమి లేదు.

ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మనుగడ ఉండాలి. రాజకీయ పార్టీలు లేకపోతే ప్రజల సమస్యలను మాట్లాడలేము. రాజకీయ హత్యలను ఆపమంటున్నాము. ఇవి ఇంక జరగడానికి వీలు లేదు. ఇవి ఇట్లాగే కొనసాగితే రాజకీయ పార్టీలు ఉండవు. మేము ప్రైం మినిస్టర్ గారికి, ప్రెసిడెంట్ గారికి, గవర్నర్ గారికి కూడా చెప్పడం జరిగింది.

MR. SPEAKER: As far as the subject of security to members is concerned, let me reiterate once again. ఆ రోజు మీటింగ్ పెట్టాం. Government has already come forward. I will review it today itself. I will examine it.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని మీరు డిజలవ్ చేసిన తరువాత అటువైపు నుండి ఒక మెంబర్‌కి అవకాశం ఇచ్చారు, వారు సబ్జెక్ట్‌లోకి వెళ్లి మాట్లాడారు. తరువాత ప్రతిపక్ష నాయకులికి అవకాశం ఇచ్చారు. వారు కూడా సబ్జెక్ట్‌లోకి వెళ్లి మాట్లాడారు. మీకు గుర్తుందో లేదో, గత 5 సంవత్సరాలలో ఎప్పుడైనా ప్రతిపక్ష నాయకునికి ఏ రోజైనా అప్పుడున్న స్పీకరు అటువంటి అవకాశం ఇచ్చారేమో ఒక సారి రికార్డ్స్ చూడండి. ప్రతిపక్ష నాయకుని మైక్ కట్ చేయడం బాగుండదని మీరు చాలా డెలికేట్‌గా ఫీల్ అవుతున్నారు. ఈ విధంగా మర్యాద పూర్వక దోరణిని అవలంభిస్తున్నారు. అటువంటి వాతావరణాన్ని మీరు కలుగజేసే ప్రయత్నం చేస్తుంటే, ప్రతిపక్ష నాయకులు దానిని టోటల్‌గా మిస్‌యూస్ చేస్తున్నారు. I am very sorry about that. గత అయిదు సంవత్సరాలలో ఏ ఒక్క రోజైనా ప్రతిపక్ష నాయకునికి అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో సబ్జెక్ట్ గురించి మాట్లాడడానికి అవకాశాం ఇచ్చారా, అప్పుడు మీరు కూడా ఉన్నారు. దయచేసి రికార్డ్స్ చూడండి. We will go by precedents. దానికి పద్ధతి ఉండాలి. ఒక చిన్న విషయం ఎక్కడైనా జరిగితే దానిని పెద్ద ఇష్యూ చేయాలని వారు ప్రయత్నిస్తున్నారు కాని మరొకటి కాదు. As far as this particular murder in Anantapur is concerned-- ఇవ్వాళ ఉదయం 5 గంటలకే ఎంక్వయిరీ చేశాను. S.P. has already visited the place. He very strongly feels that it may not be related to politics at all. కేవలం బ్రదర్స్‌కి సంబంధించి కుటుంబ తగాదా అనే ఫీలింగ్‌లో ఉన్నారు. I am not committing at all. He has got very strong suspicion about this particular aspect. ఎంత చిన్న విషయం జరిగినా కూడా ... Don't take it in a different way... అక్కడ చనిపోయిన మనిషి నాకు తెలిసినంతవరకు ఒక లెవల్ అఫ్ లీడర్ కూడా కాదు. I am not trying to go into the details at all.
ఉ. 9.00

ఎంత చిన్న ఇన్సిడెంట్ అక్కడ జరిగినా, హౌస్‌ని మిస్‌యూజ్ చేసే పద్ధతిని తీవ్రంగా గర్హిస్తున్నాను. I only look at the things happened in the last five years. How many times the Leader of the Opposition was given opportunity? మీ చేతికి ఎడమ వైపున మైక్ బటన్ ఉంటుంది. దానిని ముందున్న స్పీకర్ ఎంత ఎక్కువగా వాడారు, ఇప్పుడు మీరు దానిని వాడడానికి ఎంత ఇబ్బంది పడుతున్నారనేది దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలవ్ చేశాను. మీకు మరొక ఫార్మ్‌లో రమ్మని చెప్పాను. ఏ సమయంలో అడ్మిట్ చెయ్యాలనేది స్పీకర్ ముందుంటుంది. నేను ఎగ్జామిన్ చేస్తాను.

SRI Y. RAMAKRISHNUDU: I am not discussing the subject. I am not going into the details....

( అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER: The issue is closed. You will not be allowed. Let us take up question hour. You have already lost half an hour.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, చెప్పవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు అప్పుడు అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఏం చెప్పారో మేము చెప్పవలసిన అవసరం ఉంది. He has gone against the Chair. It is against the duties and functions of the Chair. Let us express my views on the procedures, not on the subject. I am not going into the subject.

MR. SPEAKER: The issue is closed. A fundamental question has come up before the House. The fundamental question is how do we take up the adjournment motion with no disruption to Question Hour. We leave it there. Now supplementaries on the question. గఫూర్ గారూ సప్లిమెంటరీ అడగండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్(కర్నూలు)ః ఇప్పటికి అరగంట అయిపోయింది. ..

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ః అధ్యక్షా, మీరు కూడా మా రెస్క్యూకి రాకపోతే ఎట్లా?

శ్రీ ఎం.ఎ. గఫూర్ః అధ్యక్షా, ప్రశ్న చాలా స్పష్టంగానే ఉంది. ఆర్.టి.సి పరిరక్షణ ఉద్దేశంతోనే ప్రశ్న వేశాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా, రాజకీయాలకు సంబంధం ఉందా, లేదా అనేది పత్రికలలో చదవండి. ఆ వ్యక్తి ఎన్నికలలో ఏ పార్టీ తరఫున ఎంత చురుకుగా పని చేసింది ఉంది. రాజకీయాలకు సంబంధిరా, కాదా అనేది ఉంది.

మిస్టర్ స్పీకర్ః ఇష్యూ క్లజ్ అయింది.. కూర్చోండి.

SRI P. KESAV: We are requesting the Chair to come to our rescue. మా రెస్క్యూకి రాకపోతే ఎట్లా?

MR. SPEAKER: The adjournment motion is disallowed. Please don't rake it up again. You come in a different form. I made a suggestion to you to come under a different rule. I will examine it.

శ్రీ ఎం. ఎ. గఫూర్ః అధ్యక్షా, ఆర్.టి.సి చాలా ప్రాముఖ్యత గలది, ప్రజోపయోగమయిన సంస్థ. దీని పరిరక్షణ ఉద్దేశంతో ఈ ప్రశ్న వేశాము. ప్రభుత్వం కూడా కమిట్ అయి ఉంది. గవర్నరు గారి ప్రసంగంలో, బడ్జెట్ ప్రసంగంలోను ఆర్.టి.సిని పరిరక్షిస్తామని అన్నారు. ఆలోచనలు మంచివే. కానీ ఆచరణకు సంబంధించి ఏం చేస్తారు అని అడగదలుచుకున్నాను. గతంలో .....

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా, సభా సమయం వృధా చెయ్యాలని మా ఆలోచన కాదు. మేము అడిగిన దాని మీద అరగంట చర్చకు అనుమతి ఇవ్వండి. దాంతో సమాజానికి మంచి జరిగే అవకాశముం˜.

MR. SPEAKER; You give a notice. I will examine.

( టి.ఆర్.ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. కేశవ్ః శాసన సభలోకి రావడానికి పార్టీలుండవు సార్. పునాదులు పెకిలిస్తున్నారు.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట)ః 9 సంవత్సరాల పాటు తెలుగు దేశం చేసినవి తీసి చూడమనండి. ఎమర్జెన్సీకి మించింది.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఒక సమస్య మీద ఆందోళనతో వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. తమరు డిస్‌ఎలవ్ చేశారు. 35 నిమిషాలయింది. ప్రశ్న వేసిన సభ్యులు పెద్దలు నర్సింహయ్యగారు, వీరభద్రం గారు, రామయ్యగారు, గఫూర్ గారు, సున్నం రాజయ్య గారు, లక్ష్మణ మూర్తిగారు ఇంకా కొంత మంది ప్రశ్న వేశారు. సమాధానం రాబట్టుకోడానికి వారికి హక్కు ఉంది. దానిని హరించడం సబబా? దానికి అడ్డం రావడం సబబా? తెలుగు దేశం పార్టీ కూడా చాలా కాలం పరిపాలన చేసింది. మళ్లీ ప్రజల వోట్లతో అధికారానికి రావాలని ఆశపడుతున్నారు. ప్రతి రోజు ఇదేం పద్ధతండీ? రేపు అప్రాప్రియేషన్‌లో మాట్లాడండి లేదా ఇంకో రకంగా రండి అని మీరు అన్నారు. ముఖ్యమంత్రిగారు ఇంటర్‌విన్ అయి ఒక మాట చెప్పారు. తమ హక్కులకు భంగం కలిగించరాదు అంటారు. అయితే ఎంతో మంది సభ్యులు ప్రశ్నలు వేసి, సమాధానానికి ప్రయత్నం చేస్తుంటే, అది కూడా ప్రజలకు సంబంధించిన సమస్య అయితే, ఈ విధంగా వారు వ్యవహరించడం ఏ మాత్రం గౌరవప్రదం కాదు. వారు చెప్పవలసింది చెప్పారు. ఎఫెక్టివ్‌గా చెప్పారు. మామూలుగా కాదు. గవర్నమెంట్ తగిన సమయంలో, తగిన రీతిలో స్పందించి జవాబు చెబుతుంది. క్వశ్చన్ అవర్‌కు ప్రొసీడ్ అవుదాము.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, this is too much.

MR. SPEAKER: The Minister for Legislative Affairs assisted the Chair on the procedure. There is no deviation. Your point has been made clear. It is only assisting the Chair.

శ్రీ ఎం. ఎ. గఫూర్ః అధ్యక్షా, రోజూ క్వశ్చన్ అవర్ పోతోంది. చాలా ముఖ్యమైన ప్రశ్న. ఈ రకంగా అయితే ఎట్లా? వారు అడుగుతుంటే మేము కూర్చున్నాము. వారు కూడా కోఆపరేట్ చెయ్యాలి కదా? క్వశ్చన్స్ రాకుండా చేస్తున్నారు, వారి ఉద్దేశమేమిటో తెలీదు.

SRI Y. RAMAKRISHNUDU: I am not going into the subject.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న.

శ్రీ పి. కేశవ్ః ప్రజల గురించి మాట్లాడాలి అంటున్నాము. ఆ ప్రజల వాక్కు వినిపించకుండా చేస్తున్నారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః ఈ ప్రభుత్వం నష్టం చేసిందని కాదు. ఆర్.టి.సి నష్టానికి కారణం టి.డి.పి అధికారంలోకి వచ్చిన తరువాత 1994లో ఆర్.టి.సి మీద విపరీతంగా పన్నుల భారం వేశారు. ప్రైవేట్ ఆపరేటర్స్ పట్ల ప్రేమ చూపారు......

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలవ్ అయింది. ఏ విధంగా అడగాలో చెప్పాను. No. You do not get mike. కూర్చోండి. చాలా సమస్యల మీద మాట్లాడాలి.

శ్రీ పి. కేశవ్: ప్రజాస్వామ్యానికి పునాదులు కదులుతున్నాయి. విలువలు ....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: ఇష్యూ రేపు టేకప్ చెయ్యండి. రేపు అప్రాప్రియేషన్ ఉంది.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి: అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్: వన్ మినిట్. కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

( ఉభయ కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులు క్వశ్చన్ అవర్ టేకప్ చెయ్యాలని డిమాండ్ చెయ్యసాగారు.)

అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ఎలవ్ అయిన తరువాత, అవకాశం ఇచ్చాను. మీ వ్యూ ఎక్స్‌ప్రెస్ చేశారు. గవర్నమెంట్ చెప్పి...". Now the subject is closed. The subject can be taken up tomorrow under Appropriation Bill. You give me a notice. I will examine it. దయచేసి కోఆపరేట్ చెయ్యండి. క్వశ్చన్ అవర్‌కు పోదాము. I said that the adjournment motion is disallowed. But you can mention the subject tomorrow under Appropriation Bill. I gave you two options. You can utilise any one of the options.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, మీరు చాలా లిబరల్‌గా ఉంటారు. పెద్ద మనసుతో అంగీకరించండి.

**ఉ. 9.10**

MR. SPEAKER: I have been very clear in my saying. The issue has been disallowed. You may come under a different rule. First, we have to complete the Question Hour. డిమాండ్స్ మీద చివరి రోజు. చర్చించాలి. ఎజెండా చాలా ఉంది. I request all the Members to take their respective seats.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి: వారు అడిగేది సభ్యుల రక్షణ గురించే కదా? దానికి అందరం కట్టుబడి ఉన్నాము. అదొకటే కదా కోరేది? దయచేసి వారు కూర్చోవాలి. క్వశ్చన్ అవర్ పోతుంది. జీరో అవర్ కూడా రాదు.

శ్రీ ఎం.ఎ. గఫూర్: రోజూ ఇట్లా అయితే ఎట్లా?

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి: సభా సమయం వృథా చేస్తున్నారు. అనేక ప్రజా సమస్యలు ఉన్నాయి. జీరో అవర్ పోతోంది.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER; The issue has been disallowed. I request all the Members to take their respective seats.

శ్రీ కె. అచ్చన్నాయుడు: గవర్నమెంట్ చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ః గవర్నమెంట్‌కు అవకాశం లేదు. నేను డిస్‌ఎలవ్ చేశాను. మీకు రెండు ఆప్షన్స్ ఇచ్చాను. Nothing more than this.

శ్రీ కె. అచ్చన్నాయుడుః క్వశ్చన్ అవర్ తరువాత అరగంట ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, రూల్ 300కి తమరి అటెన్షన్ చేస్తున్నాను. I would like to draw the attention of Hon'ble Speaker to the said rule, which says that " The Speaker, if he deems it necessary, name a Member who disregards the authority of the Chair or abuses the rules of the House by persistently and willfully obstructing the business thereof." అటువంటి మెంబర్ పైన చర్య తీసుకుంటే తప్పు కాదని తమరిని కోరుతున్నాను. చాలా బాధగా ఉంది. "5 వారాల నుంచీ శాసన సభ జరుగుతుంటే, ఇట్లా ఊరుకున్నారు, అప్పట్లో ఎన్ని సార్లు మిమ్మల్ని బయటకు పంపాము, ఎన్ని సార్లు సస్పెండ్ చేశాము, మమ్మల్ని ఒక్క సారి కూడా పంపరా ఏమిటి" అనే ఆవేదన పొందుతున్నారు. నేను కోరేది సభను ఆర్డర్లీగా నడపండి. పరిమితులు ఉన్నాయి. పరిమితి దాటి, సార్లు మీరు చెప్పినా, వారు సరిగ్గా వ్యవహరించడానికి తయారుగా లేరు. You name them and run the House according to rules.

SRI Y. RAMAKRISHNUDU; Sir, I will only confine to the procedure. The Hon'ble Speaker got a right to name the Member. దానిలో అనుమానం లేదు. ఇక్కడ ప్రొసీజర్ గురించి ఇద్దరూ మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మంత్రిగారు మాట్లాడారు. అందుచేత మా హక్కులగురించి అడుగుతుంటే డిఫరెంట్‌గా ఇంటర్‌ప్రిట్ చెయ్యడం కరెక్ట్ కాదు. రూల్‌లో మీకు నేమ్ చెయ్యడానికి హక్కు ఉ...¨... Why are we obstructing the proceedings of the House? మాకు ప్రాణ రక్షణకి సెక్యూరిటీ కావాలని పది రోజుల క్రితం రెయిజ్ చేశాము. దానికి చెప్పడం లేదు. ముఖ్యమంత్రి గారు లేచారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పింది " ప్రొసీజర్ ఇట్లా ఉంది, మా వద్ద సమాధానం లేదు, చెప్పలేము, ప్రతిపక్షాల వారి క్వశ్చన్స్ ఉన్నాయి, అయిదుగురు వేశారు, లేవండి, మీ హక్కులు పరిరక్షించుకోండి" అన్నట్లు మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు మమ్మల్ని ఎలిమినేట్ చేస్తూ మాట్లాడడం, రెచ్చగొట్టేట్లు మాట్లాడడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారని ఆశించాము. వారేమో, స్పీకర్ హక్కులు, ఫంక్షనింగ్ గురించి ......

(ఈ దశలో మైక్ కనెక్షన్ తొలగించబడింది)

మిస్టర్ స్పీకర్ః మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలవ్ అయింది. ఇష్యూ రెయిజ్ చెయ్యడానికి లేదు. వేరే ఫార్మ్‌లో రండి. అవి కూడా సజెస్ట్ చేశాను. అప్రొప్రియేషన్‌టేకప్ చేస్తున్నాము. దానిలో చెప్పవచ్చును. You know Ramakrishnudu garu, once an Adjournment Motion was disallowed, no discussion is allowed on that. I already told you to come in another form. You can give a separate notice for that and I will definitely allow that to be discussed in the House.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, మీ వద్ద బటన్ ఉంటుంది. ఆయనకు ఎట్లా తెలుసు? మీ ఫంక్షనింగ్ మీద ఏ విధంగా మానిటర్ చేస్తున్నారు. ఆ రకంగా మాట్లాడడం మంచిది కాదు. ఇది కరెక్ట్ కాదు. ఇది మంచిది కాదు. మేము స్పెసిఫిక్‌గా అడిగాము. మా మెంబర్స్‌కి సెక్యూరిటీ ఇస్తామని మీ సమక్షంలోనే చెప్పారు. ఇప్పటి వరకూ ఎందుకు ఇవ్వలేదు.

MR. SPEAKER; I am sorry. Subject is closed. Now we will take Question hour...

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. కేశవ్‌: రోశయ్య గారు మాట్లాడారు. రైట్ టు స్పీక్,రైట్ టు లివ్ అనేది లేదన్నట్లుగా మాట్లాడారు.

శ్రీ ఎం. ఎ. గఫూర్‌: రామకృష్ణుడు గారు కూడా ఆ ఛైర్‌లో కూర్చున్నారు. ఈ రకంగా వ్యవహరిస్తే ఎట్లా?

శ్రీ పి. కేశవ్‌: '' మీకు మాట్లాడే హక్కు లేదు, మీ వాదన వినిపించే హక్కు లేదు, బ్రతకడానికి కూడా హక్కు లేదు'' అనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. రాజ్యాంగం మాకు ఇచ్చిన హక్కులు కూడా ఇవ్వరా?

శ్రీ ఎం.ఎ. గఫూర్‌: ముఖ్యమైన ప్రశ్నలు ఉన్నాయి. ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత జరిగిన విషయాల మీద సభా నాయకుడు, ప్రతిపక్ష నాయకులు అన్ని విషయాలను చర్చించారు. ఇష్యూ లోపలికి కొంత దూరం పోయారు. మళ్లీ వెనక్కి తిరిగారు. నేను కోరేది, ఇప్పుడు ఉన్నటువంటి ఈ పరిస్థితులలో నిన్న డిమాండ్స్ మొత్తం పోయాయి. కనీసం నాలుగయిదు అయినా వస్తాయనుకుంటే రాలేదు. '' మమ్మల్ని రెచ్చగొట్టేలా రోశయ్య గారు చెబుతున్నారు'' అని రామకృష్ణుడు గారు చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇప్పుడు గల పరిస్థితులలో సమస్య సెల్ఫ్ ప్రొటెక్షన్ కావాలి. రక్షణ కోసం తమరి ముందు ముఖ్యమంత్రిగారిని కోరాము. ఈ విధంగా జరగరాదని వారుకూడా ఒప్పుకున్నారు. ఇక్కడ దాని పైన గొడవ చెయ్యడం వల్ల ప్రయోజనం లేదు. మీరు ఒక డైరెక్షన్ ఇచ్చారు. ఇప్పుడు చెప్పారు. మీ డైరెక్షన్ ప్రకారం ప్రభుత్వం సెక్యూరిటీ ఇవ్వక పోతే మీరు రెవ్యూ చేసి పూర్తి వివరాలు తెలుసుకుని చెబుతాను అని అన్నారు. కానీ ఎట్లా ఉందంటే '' మొగుడు దెబ్బలుకొట్టినందుకు కాదు పంచాయతీ, సవితి నవ్వినందుకు'' అన్నట్లు ఉంది. అనంతపూర్ వారు చూస్తున్నారు,'' మా నాయకత్వం ఎన్ని సార్లు సస్పెండ్ అవుతారు, ఎంత అల్లరి చేస్తారు అని''. వారికి హక్కు ఉంది. ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ప్రతిపక్షనాయకులకు రిక్వెస్ట్. ఇప్పుడు గల పరిస్థితులలో ప్రొటెక్ట్ చేసుకోవడం రాజ్యాంగపరమైన హక్కు. వేరియస్ రీజన్స్ చర్చించాము. గతంలో కూడా తమరు చూశారు. ఏదయినా అడిగితే ప్రతి మాటకు – అంటే విద్యుత్ కొనుగోలు వ్యవహారం కానీ, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్స్ విషయం కానీ ఏదయినా కానీ అవతల వేసే అలవాటు ఉండేది. కనుక వారి అలవాటు ప్రకారం ఒక్కసారయినా రోశయ్యగారు ప్రతిపాదించరా, స్పీకర్‌గారు చెయ్యరా అన్నట్లుగా ఉంది అని అర్థం చేసుకుంటున్నాను. ఆర్.టి.సి కోసం మేము జైలుకు పోయాము. లక్షలాది మందిప్రయాణీకులకు సంబంధించిన సమస్య. కార్మికుల సమస్య. దాని మీద వారు దాదాపు ప్రక్కకు పారేసే పని చేశారు. జైలులో పెట్టారు. మొదటి ప్రశ్నగా ఉంది. స్పాయిల్ చెయ్యడానికి చేస్తున్నారా? రేపు అప్రాప్రియేషన్ ఉంది. ఎంత అడుగుతారో అడగవచ్చు. ఆర్.టి.సి పరిరక్షణ కోసం ప్రశ్న వచ్చింది. ఈ రోజు ఈ పరిస్థితి రావడం దయనీయంగా ఉంది. ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను.

**ఉ.9.20**

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు సంబంధించి 50 నిమిషాలు పోయింది. సభలో ప్రజలకు సంబంధించిన అంశాలు గురించి చర్చించాలని ఎంత ప్రయత్నించినా సక్రమంగా నిర్వహించబడటం లేదు. సరే తెలుగుదేశం పార్టీ వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు వారికి అన్యాయం జరుగుతున్నది. హత్యలు జరుగుతున్నాయని వారు చెపుతున్న దాంట్లో ఎవరికీ అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పారు, ప్రతిపక్ష నాయకులు కూడా మాట్లాడారు. ఈ సమస్యను ఎట్లా పరిష్కరించుకోవాలి అనే దానిపై వారు ఒక ప్రతిపాదన చేయాలే కాని ఈ విధంగా సభా సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడుతూ ఈ అంశం యొక్క ప్రాధాన్యత గురించి చెప్పారు. కాబట్టి రేపు ఏదో ఒక సందర్భంలో ఒక స్టేట్‌మెంట్ ఇస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. సెక్యూరిటీకి సంబంధించి మీ

సమక్షంలోనే ఫ్లోర్ లీడర్స్ అందరూ కూర్చొని చర్చించడం జరిగింది. మీరు కూడా చెప్పారు సభ్యులకు సెక్యూరిటీ కల్పిస్తామని. ముఖ్యమంత్రిగారు కూడా రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలు కాపాడుతాము, ఎక్కడ జరిగినా అది మాకు బాధాకరం అని చెప్పారు. కాబట్టి దానిని నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలి. కాబట్టి ప్రతిపక్ష నాయకులు సభను సరిగా నడవడానికి సహకరించాలి. మీరు చెప్పారు రేపు అప్రాప్రియేషన్ సందర్భంగా కూడా వారు మాట్లాడవచ్చునని. ఇప్పటికే 50 నిమిషాలు అయిపోయింది. సభలో కొత్త సభ్యులు ఉన్నారు. క్వశ్చన్ అవర్‌కు వెళ్లాదాం . ఎందుకంటే మా యొక్క క్వశ్చన్స్ కూడా ఉన్నాయి. సభను చట్టబద్ధంగా నడిపించి, మా హక్కుల్ని కూడా కాపాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, గతంలో ఈ అంశంపై చాలాసార్లు చర్చించడం జరిగింది. మీ ఆదేశం మేరకు మీ సమక్షంలో మీ ఛాంబర్స్‌లో సమావేశం జరిగింది. ఆ సమావేశంలో చెప్పడం జరిగింది తప్పకుండా ఎవరికయితే ప్రాణ భయం ఉందో, నాయకులు కానివ్వండి, కార్యకర్తలు కానివ్వండి, వారికి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దాని అమలుకు మీరు ఎందుకు రూలింగ్ ఇవ్వరు? ఇప్పటికి పది రోజులయింది సమావేశం జరిగి, ఇప్పటి వరకు ప్రభుత్వం మీ సమక్షంలో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయకపోవడం చాలా విచారకరం . అసలు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నదా? మీ సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు కాబట్టి, అది వెంటనే అమల్లోకి వస్తుంది అనుకున్నాము. దాని మీద చెప్పమనండి కనీసం .

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్): అధ్యక్షా, వారు (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి ) ఉద్దేశ్యపూర్వకంగా సభా సమయాన్ని వృధా చేయాలని ప్రయత్నిస్తున్నట్లుగా క్లియర్‌గా తెలుస్తున్నది. ఈ రెండు రోజులు సభ సాఫీగా నడవాలంటే ఇప్పటికైనా వారిని సస్పెండ్ చేయండి. మేము అడగవలసిన మంచి క్వశ్చన్స్ ఉన్నాయి. వారికే కాదు ప్రజల మీద ప్రేమ, మాకు కూడా ఉంది. కాబట్టి దయచేసి ఇప్పటికైనా వారిని సస్పెండ్ చేస్తే, ఈ రెండు రోజులు హాయిగా బిజినెస్ జరుపుకోవచ్చు.

శ్రీ కె.రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ప్రభుత్వ పక్షాన ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు మాట్లాడారు. ఇంతకు ముందే మీ సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు కాబట్టి, ఇప్పుడైనా సభా కార్యకలాపాలు చేపట్టండి. సభా సమయాన్ని వారు వృధా చేయడం మంచిది కాదు. వెంటనే సభా కార్యక్రమాన్ని చేపట్టమని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, నాకు అర్థం కానిది ఏమిటంటే, మాట్లాడిన సభ్యులందరూ సభ్యుల యొక్క రక్షణ కావాలన్నారు. దాని గురించి మీ దగ్గర చాలాసార్లు డిస్కషన్ జరిగింది. కాని కుటుంబ తగాదాల వల్ల హత్యలు జరిగితే, దానిని ఇక్కడ ప్రస్తావించి, సభ్యుల రక్షణ విషయంతో లింక్ చేయడం ఏమిటి అధ్యక్షా? దానికి, దీనికి సంబంధం లేదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అది ఒక పార్ట్ అయితే, రెండవది, విల్‌ఫుల్‌గా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు అనే దానికి ఈరోజు ఇక్కడ జరుగుతున్నదే నిదర్శనం తప్ప ఇంకొకటి కాదు. ఇప్పటికి 4 లక్షల 15 వేల రూ.ల ప్రజా ధనం దుర్వినియోగం చేయబడింది. ఎందుకంటే రామకృష్ణుడుగారికి బాగా తెలుసు నిమిషానికి 7 వేల రూ.ల చొప్పున ఖర్చు అవుతుందని. అధ్యక్షా, నేను అడుగుతున్నాను, రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు ఏ రోజు అయినా, ఏ సందర్భంలో అయినా అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ప్రతిపక్షనాయకులను మాట్లాడించిన సందర్భాలు ఉన్నాయా? ఆ తరువాత అయిదు సంవత్సరాలు పాటు స్పీకర్‌గా పనిచేసిన ప్రతిభా భారతిగారు ఒక్క నిమిషం అయినా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారా? అప్పట్లో ఏ రోజు అయినా అడ్జర్న్‌మెంట్ మోషన్ అలా చేయమంటూ గంట తక్కువ కాకుండా డిబేట్ జరిగిన సందర్భం ఏదైనా ఉందా? వారు అధికారంలో ఉండీ ప్రజా ధనం దుర్వినియోగం చేశారు, ఈనాడు ప్రతిపక్షంలో ఉండీ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. దిస్ ఈజ్ టూ మచ్. ఇప్పటికైనా వాళ్లు ఆ పద్ధతి మానుకుని ప్రజాధనం సద్వినియోగం అయ్యేటట్లు చూడమని కోరుతున్నాను. ఎక్కడో

అనంతపురం జిల్లాలో  కుటుంబ తగాదాలతో  హత్య జరిగితే దానిని తీసుకుని వచ్చి ఇక్కడ సభ్యుల రక్షణతో లింక్ చేయడం సమంజసం కాదు. It is the most unfortunate things. ప్రతి వాడికి ఏదో ఒక పార్టీ అఫిలియేషన్ ఉంటుంది. కాదనడం లేదు. కాని దానిని తీసుకుని వచ్చి, కావాలని సభా సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు. నేను గతంలో కూడా చెప్పాను ఒక అబద్దాన్ని హౌజ్‌లో పదిసార్లు చెప్పి నిజం అని చెప్పడం మంచిది కాదని. సభ్యులకు రక్షణ ఇవ్వడంలో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. శాసనసభ్యులను చంపే అలవాటు వారికి ఉంది. కాబట్టి దానిని ప్రతి రోజూ మా మీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అడ్జర్న్‌మెంట్ మోషన్ డిసలౌ అయిన తరువాత రెండు ఆప్షన్స్ ఇచ్చాను. Once an Adjournment Motion was disallowed, a discussion is not going to be held on that. So, I have asked you to give a separate notice. Kindly come in another form. I will definitely allow it.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్‌గారూ, ఈ శాసనసభ సమయాన్ని వృధా చేయాలని మాకేమాత్రం లేదు. దయచేసి మా యొక్క ప్రాబ్లమ్‌ను మీరు అర్థం చేసుకోండి. సభ్యుల సెక్యూరిటీ విషయమై అనేక పద్ధతులలతో మీ ముందుకు వచ్చాము. ఆ తరువాత అన్నీ ఛానల్స్ వాడుకున్నాము. గవర్నర్‌గారికి చెప్పుకున్నాము. ప్రెసిడెంట్ గారికి, ప్రైమ్ మినిస్టర్‌గారికీ చెప్పుకున్నాము. ఆ తరువాత you are kind enough మీ యొక్క ఛాంబర్స్‌లో పిలిచి ఈ సమస్యను రిజాల్వ్ చేద్దామని మీ దగ్గర మీటింగ్ పెట్టారు. ఆ మీటింగ్‌లో ప్రభుత్వం ఒప్పుకుంది. అవునండీ, పేర్లు ఇవ్వండని అన్నది. పేర్లు ఇచ్చాము. వీరికి ప్రొటెక్షన్ ఇస్తామని మీ సమక్షంలోనే గౌ.ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు ఒప్పుకున్నారు. స్పీకర్‌గారి సమక్షంలో ఒప్పుకున్నారు కాబట్టి హౌజ్‌లో ఒప్పుకున్నట్లే అని మేము భావించాము. తప్పకుండా ప్రొటెక్షన్ ఇస్తారని అనుకున్నాము. సమావేశం జరిగి ఎన్ని రోజులయింది అధ్యక్షా? పది రోజులు అయింది. ఇంతవరకు దానిపైన ఎలాంటి చర్య తీసుకోలేదు. తీసుకున్నారేమో చెప్పమనండి. ఎలాంటి ప్రొటెక్షన్ ఇవ్వలేదు. మీ సమక్షంలో సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ప్రామిస్‌ను నిలబెట్టుకోలేదు అన్నదే మా యొక్క ఆందోళన. రేపటితో హౌజ్ అయిపోతుంది. కనీసం ఈ హౌజ్ లోపల ఈ యొక్క హౌజ్ మెంబర్స్‌కు సంబంధించి రక్షణ గురించి చెపుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పుడైనా మీరుచెప్పండి అధ్యక్షా, because you are our custodian తమరు చెప్పండి what is the way out ? ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి... Yes I will give the necessary protection... అనే మాట చెపితే అసలు ఈ గొడవే ఉండదు. ఆ విధంగా చెపుతారని మేము ఊహించాము . కాని దానిని వదిలిపెట్టి ప్రొసీజర్ గురించి మాట్లాడారు.

ఉ.9.30

SRI T. DEVENDER GOUD: You were also a Member. వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా స్పీకర్‌గారు అవకాశం ఇవ్వలేదని చెపుతున్నారు. రికార్డ్సు ఉన్నాయి. మేము ఇప్పుడు అడుగుతున్నది what is the way out? తమరి సమక్షంలో సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్న ప్రామిస్‌ను పది రోజులు అయినా దానిపైన చర్య తీసుకోలేదు. ఈ హౌజ్ ఇంకా నడుస్తూనే ఉంది. ఇప్పటికీ ఇదే హౌజ్ నడుస్తున్న సందర్భంలో ఇంతవరకు చర్య తీసుకోకపోతే మమ్మల్ని ఏం చేయమంటారు? What is the way out? కాబట్టి మేము అడిగేది, క్వశ్చన్ అవర్ అయిన తరువాత అయినా ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. పరవాలేదు. What is that the government is going to do? వాళ్లు ఏమి చేయదలచుకున్నారో చెప్పమనండి. ఏమి చేశారు, ఏమి చేయబోతున్నారో చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, తమరు నోటీసు చేయండి. నిన్న జరిగిన ఒక సంఘటన గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు.....

SRI P. KESAV: These are continuous attacks.

శ్రీ కె. రోశయ్య : మీ అంత భాషాపరిజ్ఞానం కల్గిన వాడిని కాదు. నాకు అర్థం కాదు. నేనేదో ఎలిమెంటరీ పాఠశాలలో చదువుకుని వచ్చిన వాడిని. అతి తెలివి తేటలు ప్రదర్శించబోకు. అధ్యక్షా, ఎవరో పది మంది తమ ఇష్టం వచ్చినట్లు ఈ సభను నడుపుతాము అనే భావనకు అవకాశం లేదు. వారికి తెలుసు, రామకృష్ణుడుగారికి మరీ మరీ తెలుసు. అధ్యక్షా, ఒక గంటకు 4 లక్షల 20 వేల రూ.లు ఖర్చు అవుతున్నది. చూడండి ఇప్పుడు ఎంత అయింది? కరెక్టుగా ఒక గంట. ఈ రోజే కాదు, ప్రతి రోజూ ఇలాగే చేస్తున్నారు. ఇప్పుడు సెక్యూరిటీ గురించి రేయిజ్ చేశారు. అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో సెక్యురిటీ భాగమవుతుందా? వారు ఒక మాట చెప్పారు. మీ దగ్గర జరిగిన సమావేశంలో వారి వారి డిమాండ్స్ తీసుకుని వస్తే, గౌ.ముఖ్యమంత్రిగారు వాటిని విచారిస్తామన్నారు.

ఇప్పుడు దయాకర్‌రావుగారికి సెక్యూరిటీ నిమిత్తం 20 మంది ఉన్నారు. కాబట్టి సెక్యురిటీ ఇచ్చే దానికి ఒక ప్రాసెస్ ఉంటుంది. The Government is not silent. గవర్నమెంట్ ఆలోచన చేస్తుంది. కింది నుండి రిపోర్టు తెప్పించుకోవాలి. అధ్యక్షా, నాకు కూడా త్రెట్ ఉందని చెప్పి సెక్యూరిటీ ఇవ్వమని ముఖ్యమంత్రిగారికి ఒక లేఖ వ్రాస్తే, దాని మీద వెంటనే ఉత్తర్వు ఇస్తారా? ఇదివరలో ఎప్పుడైనా అలా జరిగిందా? ఇప్పుడు వేయగల్గుతారా? ఆ వచ్చిన దరఖాస్తును పరిశీలన చేయాలి. తమరి సమక్షంలో సమావేశం జరిగిన తరువాత, the Government is not silent. దానిని ప్రాసెస్ చేస్తున్నారు. వారు ఒక మాట చెప్పారు. నేను రిపీట్ చేస్తున్నాను. ఏ పార్టీకి చెందిన సభ్యుడికైనా దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే it will be a blot on the ruling party. మాకూ నామోషీ. కాబట్టి మేము అందరికీ రక్షణ కల్పించాలనుకుంటున్నాము. ఏ ఒక్క మెంబర్‌కి అపకారం జరగకూడదు. మెంబర్లకే కాదు, బయట కూడా శాంతిభద్రతలు కాపాడాలని సర్వ విధాల ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ప్రయత్న లోపం వల్ల కాదు. కాని స్థానికంగా ఉన్న పరిస్థితుల వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. అందువల్ల దయచేసి రెండూ మిళితం చేసి, సభా సమయాన్ని వృథా చేయడం మంచిది కాదు. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ చేసినా, దానిని ఒక రొటీన్ చర్చగా మార్చడం ఏ మాత్రం న్యాయం కాదు. ఇప్పటికే గంటా అయిదు నిమిషాలయిపోయింది. Let us proceed with the question hour.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ ...ఎస్ గఫూర్‌గారూ మాట్లాడండి...

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్): పెద్దలు రోశయ్యగారు చెప్పిన దానికి అడిషనల్‌గా ఒక విషయం చెపుతాను. నేను ఇంతకు ముందు కూడా రిక్వెస్టు చేశాను. తమరు ఇచ్చిన డైరక్షన్స్ మేరకు సిట్టింగ్ మెంబర్స్ యొక్క సెక్యూరిటీకి సంబంధించి మళ్లీ మీరు ఒకసారి స్క్రూటినైజ్ చేయండి సెక్యూరిటీ ఇప్పించడానికి ....

మిస్టర్ స్పీకర్ : నేను ఆల్‌రెడీ చెప్పానండీ. I will call the concerned Member.

శ్రీ నోముల నరసింహయ్య : మీ దగ్గరకు పిలవండి. చెప్పండి. రేపటితో హౌజ్ అయిపోతుంది, ఆ తరువాత ఎవరి దారి వారు వెళ్లిపోతారు. రేపు ఒకసారి మీ దగ్గరకు పిలిపించుకోండి. ఇప్పుడు సభను నడిపించేటట్లు చూడండి.

(శ్రీ ఇ.దయాకర్‌రావు నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దయాకర్‌రావుగారూ, మిమ్మల్ని టీ బ్రేక్‌లో పిలుస్తాను. మీ సెక్యూరిటీ గురించి I will call you in the tea break and sort out the problem and inform the government.

(శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం )

కేశవ్‌గారూ ఒక నిమిషం వినండి. ఇప్పుడు దేవేందర్ గౌడ్‌గారు అడిగారు What is the way out అని. I will definitely call the concerned Member, I will take his opinion and inform the government about it. నాకు ఉన్న సెక్యూరిటీ సరిపోయేంత లేదని ఎవరయితే అంటున్నారో I will call those Members. As far as the Adjournment Motion Notice is concerned, I have disallowed it. You can come in a different form and I will examine it. అనే మాట చెప్పాను. Now, let us go into the question hour.

శ్రీ నోముల నరసింహయ్య : మీరు ఫ్లోర్ లీడర్స్‌ను పిలవండి.

మిస్టర్ స్పీకర్ :ఎస్....గఫూర్‌గారూ...

శ్రీ ఎం .ఎ.గఫూర్ : అధ్యక్షా, ఆర్‌టిసికి సంబంధించి ...

శ్రీ నోముల నరసింహయ్య : సార్, టీ బ్రేక్‌లో పిలవండి..

మిస్టర్ స్పీకర్ : నేను చెప్పాను కదండీ ! I will call him and check it up. అని చెప్పాను కదా !

శ్రీ జి. కిషన్ రెడ్డి : మీ సమక్షంలోనే నిర్ణయం జరిగింది అధ్యక్షా . కాబట్టి టీ బ్రేక్‌లో మళ్లీ ఒకసారి పిలిచి రివ్యూ చేయండి. మీ సమక్షంలోనే నిర్ణయం తీసుకున్నారు. ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయలేదు.

MR. SPEAKER: What is this? I have clearly said that the concerned Member will be called. రెవ్యూ చేస్తాననే మాట అప్పటి నుండి చెపుతున్నాను.

(అంతరాయం )

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, నాకు ఇది పనిష్మెంట్ అయిపోయింది. అక్కడ నుండి, ఇక్కడ నుండి అందరూ మాట్లాడుతున్నారు. నాకు అవకాశం ఇవ్వడం లేదు.

(అంతరాయం కొనసాగింపు )

MR. SPEAKER: The issue is closed. Please take your seats.

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, సభలో అన్ని మర్యాదలు అయిపోతున్నాయి. నేను మిమ్మల్ని ప్రార్థించేది వారు చాలా ఉత్సాహపడుతున్నారు, సభలో కూర్చొని కార్యక్రమాలు నడవడానికి ఏ మాత్రం ఇష్టం లేకుండా ఉన్నారు. వారికి సెలవు ఇచ్చి బయటకు పంపించి వేద్దాము. You permit me to move the suspension motion.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు ఓ.కే. .ఓ.కే. అన్నారు )

MR. SPEAKER: I have been informing that I will call the concerned Member to my office. అని చెప్పాను. When I have assured the Member, what more do you want? I will the Member అని చెప్పిన తరువాత ఇంకా ఏమిటి? హౌజ్‌ను రన్ చేయాలి కదా ! I will take care of his security. What more do you want? The House has to run.

(అంతరాయం )

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, పెద్దలు రోశయ్యగారికి ఓపిక నశించి, చిట్టచివరకు సస్పెన్షన్ అనే మాట అన్నారు. ఇప్పటికే గంటా పది నిమిషాలయిపోయింది. నా రిక్వెస్టు ఏమిటంటే, రేపు అప్రాప్రియేషన్ బిల్లు చర్చకు వస్తుంది. ప్రధాన ప్రతిపక్షంగా వారు ఉండవలసిన అవసరం ఉంది. కాబట్టి సస్పెన్షన్ అని మరొకటి మరొకటి చేయడం కాకుండా, టీ బ్రేక్‌లో ఫ్లోర్ లీడర్స్‌ను పిలవండి. సెక్యురిటీ ఇబ్బంది ఉన్న ఒకరిద్దరు మెంబర్లను పిలవండి, మాట్లాడండి. కాకపోతే అప్పుడు మాట్లాడుదాము.

MR. SPEAKER: Please take your seats. The House has to function. We have to draw the line at certain point. It cannot go like this. What is this? నేను ఈ మాట మొదటే చెప్పాను వారికి.

శ్రీ నోముల నరసింహయ్య : వారికి సంబంధించిన సమస్య గురించి వినడం మీ బాధ్యత. అదే విధంగా మెంబర్లకు సెక్యూరిటీ ప్రొవైడ్ చేయడం ప్రభుత్వ బాధ్యత. ప్రభుత్వం కూడా చెప్పింది మాకు ఇది మచ్చ, కాబట్టి ఆ మచ్చను రానీయమని చెపుతున్నారు. ఇక ఇబ్బంది ఏముంది సార్?
ఉ.9.40

మిస్టర్ స్పీకర్ : మెంబర్సు ఎవరైతే అడిషనల్ సెక్యూరిటీ కావాలనుకుంటున్నారో వారితో మొన్న మీటింగు అయింది. Again, I will call the concerned Member or Members and examine their request.

( అంతరాయం)

I have already said that I will call the concerned Member and definitely get it examined. మళ్లీ చెప్పాను. కన్‌సెర్నెడ్ మెంబర్సును పిలుస్తానని చెప్పాను.

శ్రీ కె. రోశయ్య : ఎక్కడైనా సహజంగా వివాద పడినపుడు, మాట మాట వచ్చినపుడు ఒక పెద్ద మనిషి చెబితే వినాలి. నరసింహయ్య గారు సలహా చెప్పారు. ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. వారి సలహా ప్రకారం ఏర్పాటు చేయండి . ఆ మాట కూడా వినను అంటే నేనేం చేయలేను.

MR. SPEAKER: During the tea break, I will call the leaders. Let us get back to the question hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పై విధించిన పన్ను

ప్రశ్న నెం.251(225)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, టి.వీరభద్రం(ఖమ్మం), పాటూరు రామయ్య(నిడుమోలు), సున్నం రాజయ్య(భద్రాచలం), ఎం .ఎ.గఫూర్, ఎం.నర్సింహ(ఇబ్రహీంపట్నం), కె.వెంకటనర్సయ్య( మధిర), కె.లక్ష్మణ మూర్తి (నాగూరు) – గౌరవనీయులైన రవాణా శాఖామంత్రి దయచేసి ఈ క్రింది సమాచారము తెలియజేస్తారా:

అ) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పై విధిస్తున్న పన్ను పక్షపాతంగాను, ప్రయివేటు రవాణాదారులకు అనుకూలంగాను ఉన్న మాట వాస్తవమేనా?

ఆ) అయితే, ఒసామాజిక బాధ్యతల దృష్ట్యా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పై పన్ను భారాన్ని తగ్గించడానికి తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

**రవాణా శాఖామంత్రి (శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : చాలా సంతోషం అధ్యక్షా. ప్రశాంతత వచ్చింది. ఆర్టీసీ పరిరక్షణ కు సంబంధించిన ప్రశ్న. గవర్నమెంట్ ఆలోచనలు బాగున్నాయి. గవర్నరు గారి ప్రసంగంలో, బడ్జెటులో కూడా ఆర్టీసీ పరిరక్షణ ప్రస్తావించారు. రూ.100 కోట్లు ఇస్తామన్నారు. ఆలోచన వరకూ ఈ గవర్నమెంటు బాగానే ఉంది, అభినందిస్తున్నాను. ఆచరణలో లేకపోతే బాగుండదు.

మేము అడిగింది, ఈ ఆర్టీసీ విషయంలో వివక్షత చూపి, పన్నుల భారం పెంచడం వల్ల ఈ సంస్థ నష్టాల పాలవుతున్నది. సామాజికంగా ఉన్న ఆర్టీసీకి ప్రత్యేకించి పన్ను భారం తగ్గిస్తారా అని అడిగేము. లేదన్నారు. 1994లో తెలుగుదేశం మొట్ట మొదటి సారి అధికారంలోకి వచ్చినపుడు ఆదాయాన్ని పెంచుకోవడం కోసం అన్యాయంగా ఆర్టీసీ గొంతు కోశారు. 2 వేల బస్సులకు ఆపరేటర్ల ఆదాయం మీద 15 శాతం పన్ను వసూలు చేస్తామని, 1994లో మొట్టమొదట కానుక ఇచ్చారు. దీని వల్ల ప్రజలలో వ్యతిరేకత వచ్చింది. ఆర్టీసీ మీద పన్నుల భారం పడింది. లెక్కల ప్రకారం రూ.1,023 కోట్లు నష్టాలలో ఉంది. ఆర్టీసీ మీద అదనంగా పన్నులు తీసుకుంటూ రూ.1400 కోట్లు గవర్నమెంటు లాక్కుంది. సామాజికంగా వికలాంగులకు, పిల్లలకు, ఎమ్మెల్యేలకు రాయితీలు ఇస్తున్నారు. ఆడపిల్లలకు 10వ తరగతి వరకూ ఫ్రీగా ఇస్తున్నారు. రాయితీలు ఇవ్వడం మంచిదే. కాని వాటిని రీయింబర్సు చేయాలి. సంవత్సరానికి రూ.300 కోట్లు ఆర్టీసీ ఖర్చు చేస్తోంది. నేను మనవి చేసేది, ఆలోచించండి. ఈ విధంగా ఏ రాష్ట్రం లోనూ లేదు. టాక్సు 15 శాతం ఉండదు. ఆర్టీసీ ఉద్యోగులు, కాంగ్రెసు పార్టీ కూడా ఆనాడు ఆందోళనలో పాల్గొంది. అప్పుడు ఈ మినిస్టర్లు కూడా కొందరు జైలుకి పోయారు. అప్పుడు ఆందోళన జరిగేక 15 శాతం నుంచి 12.5 శాతానికి తగ్గించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోల్చి చూస్తే, అసలు దక్షిణ భారత దేశంలోనే లేదు. ప్రైవేటు ఆపరేటర్లకు పన్నులు తక్కువ, ఆర్టీసీకి ఎక్కువ. ప్రైవేటు ఆపరేటర్లకు సామాజిక బాధ్యత లేదు. కాని ఆర్టీసీకి సామాజిక బాధ్యత ఉంది. నేను మనవి చేసేది, ఇతర రాష్ట్రాలలో ఉన్నట్లు పన్నుల భారం ఆర్టీసీ మీద తగ్గించండి.

రెండవది, రాయితీలు ఇస్తున్నారు. ఇది గవర్నమెంటు హక్కు. కాని వాటికి రీయింబర్సు చేయడం గవర్నమెంటు బాధ్యత. దయచేసి, రాయితీలు రీయింబర్సు చేయండి.

మూడవది, ఆర్టీసీ తో ప్రైవేటు సర్వీసుల పోటీ కూడా చాలా విచ్చలవిడిగా వస్తున్నారు. వారు పన్నులు కట్టడం లేదు. బస్సులు తిప్పడానికి ఆర్‌టిఏ అధికారులు అనుమతి నిస్తున్నారు. ఇది అన్ని పత్రికలలో వచ్చింది. నేను పంపిస్తాను, కావాలంటే. ఒకే నెంబరుతో 5 – 6 బస్సులు తిరుగుతున్నాయి. ప్రైవేటు ఆపరేటర్లు పన్నులు కట్టకుండా తిరుగుతున్నారు. దీనిని కర్బ్ చేయండి.

టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషను ఆర్టీసీకి పోటీగా సర్వీసులు పెడుతున్నారు. వారికి టాక్సు ఎగ్జెంప్షను ఉంది. వారికి 12 శాతం పన్నులు. దయచేసి టూరిజం బస్సులు పెట్టుకుంటే, ఆర్టీసీకి కూడా ఆ రాయితీ ఇవ్వండి. ప్రైవేటు ఆపరేటర్లను కర్బ్ చేయండి. రాయితీలకు రీయింబర్సు చేయండి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, రవాణా శాఖ పద్దులపై చర్చ ఉండదని ఖాయంగా అర్థం అయిపోయింది. శాసనసభలో మన శాసన సభ్యుల యొక్క తీరుతెన్నులు, కాలహరణం చూసేక, ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం తీరు చూసేక, ఎట్లాగూ ఇది గిలెటిన్ అవుతుందని, అసలు దీని మీద చర్చ ఉండదని నేను బాధ పడ్డాను. కాని ఈనాడు నోముల నరసింహయ్య గారు, గఫూరు గారు మిగతా గౌరవ సభ్యులు ఆర్టీసీ పరిరక్షణ పట్ల తపనతో ప్రశ్న వేసి, చక్కని సూచనలు చేశారు. నేను కూడా నిన్నటి వరకూ సందేహం, అనుమానంతో ఉన్నాను. ఆర్టీసీని ఒక పథకం ప్రకారం దివాళా తీయించి, ప్రైవేటు పరం చేయడానికి కుట్ర పన్నారనే మాట ఈ రోజు యదార్థంగా కనిపిస్తోంది . కాని ఏ పరిస్థితులలో కూడా మా ప్రభుత్వం ఆర్టీసీని రక్షించుకుంటుంది. ఆర్టీసీకి నష్టం కలగకుండా జాగ్రత్త పడుతుంది. మీరన్నట్లు ఈ రోజు వేరే రాష్ట్రాలలో పోలిస్తే నిజంగానే మన రాష్ట్రంలో టాక్సు కొంత ఎక్కువ ఉన్న మాట వాస్తవం. కాని మహారాష్ట్రతో పోలిస్తే మనం తక్కువగా ఉన్నాం. కాని ప్రైవేటు వారికి మనం వివక్షత చూపుతున్నామన్నది కరెక్టు కాదు. ఎందుకంటే, 320 కిలోమీటర్ల కంటే పైబడి నడుస్తున్న బస్సులు...

( అంతరాయం)

ఈనాడు గౌరవ సభ్యులు అంటున్నారు, శ్రద్ధ తీసుకుని, ఆర్టీసీ పరిరక్షణ గురించి. నేను మనవి చేసేది, ఈ రాష్ట్ర ప్రభుత్వం రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ రోజు అందరికీ సుపరిపాలన ఇస్తూ శాంతిభద్రతలను కాపాడటానికి చేస్తూ ఉంటే, మీరు పని కట్టుకుని ఒక పథకం ప్రకారం శాసనసభ కాలాన్ని హరిస్తున్నారు.

బస్సుల విషయం మాట్లాడతాను. దానికీ దీనికీ లింకు ఉంది.

ఉ. 9 . 50

మీకు ఎక్కడ ఏ ట్రాఫిక్‌కు కూడా నష్టం జరగదని మనవిచేస్తున్నాను . బస్ ట్యాక్స్ పెంచడం గానీ, తగ్గించడం గానీ జరగదు . ఈ రోజు ప్రభుత్వం ఆర్‌టిసి ద్వారా మెరుగైన సేవలను అందించడమే కాకుండా ఎక్స్‌ప్యాన్షన్ కూడా ఏ రాష్ట్రంలో లేని విధంగా చేపట్టి గరుడ, వోల్వో వంటి బస్సులను రు . 55 లక్షల వ్యయంతో నిర్మాణం చేసి నడుపుతున్నాము .

శ్రీ కొమిరెడ్డి రాములు : స్పీకర్ సార్, తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . మీరు వోల్వో ఏసి బస్సులు ఎక్కడ నడుపుతున్నారు ? మా మెట్‌పల్లికి నడుపుతారా ?

శ్రీ ఎస్ సంతోష్ రెడ్డి ః  కొమిరెడ్డి రాములుగారూ,  తమరికి బస్ వేయిస్తాము, కూర్చోండి .  హైటెక్ బస్సులు నడుపుతున్నాము .  ఆంధ్రరాష్ట్రంలో ఎపిఎస్ ఆర్‌టిసి దేశంలోనే కాదు, ప్రపంచం మొత్తం మీద గిన్నిస్‌బుక్‌లో ఎక్కిన విషయం గుర్తుచేస్తున్నాను .  నష్టాలబాట నుండి పూర్వవైభవం తెచ్చేదానికి ప్రయత్నం చేస్తున్నాము .  గత ప్రభుత్వ హయాములో వారు తీసుకున్న చర్యల వలన రు 1000 కోట్లకు పైబడి నష్టాలలో ఉంది .  వీటిని అధిగమించి లాభాలబాటలో పయనింపజేసి, మెరుగైన సేవలు అందిస్తాము . దీనిపై సందేహం అవసరం లేదు .  ఈ రోజు పర్ సీటు రు 912 , వారు 15 శాతం అన్నారు కేవలం 12 . 50 శాతం ఆదాయంలో ట్యాక్స్ తీసుకుంటున్నాము . ప్రైవేటు వాళ్లు రు 965 లు తీసుకుంటున్నారు .  ఇది చాలా తక్కువగా ఉంది .  దీనిని పెంచడం కానీ, తగ్గించడం కానీ చేయము . సభ్యులందరూ సహకరించాలని మనవిచేస్తున్నాను .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరుగారూ , ఇంకా ఏమన్నా చెబుతారా ?

శ్రీ ఎస్ సంతోష్ రెడ్డి ః ఇంకేముంది సార్ ?

( అంతరాయం )

శ్రీ ఎస్ సంతోష్ రెడ్డి ః అధ్యక్షా, నేను ఛైర్‌ను అడ్రస్ చేసి మాట్లాడుతున్నాను .  కొందరి విధానం ఇక్కడ చూస్తున్నపుడు, నాకు మనస్కరించుదు . వారికి సభా సంప్రదాయాలు పాటించడం చేతకాదు .  మర్యాద తెలియదు .  వాళ్లు అక్కడ ఉచ్చరించే మాటలు చూస్తే మాకు సంస్కారం అడ్డు వస్తుంది .  ఈ సందర్భంగా మనవి చేసేది ఒకటే .  ఈ శాసనసభలో ఉన్నతమైన ప్రమాణాలు పాటించాలని, ప్రత్యేకంగా మార్క్సిస్ట్ సోదరులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .  నోముల నర్సింహయ్యగారు ఆర్‌టిసి పరిరక్షణకు జైలుకు వెళ్లారు . మాకు సంపూర్ణమైన సహకారం అందించేవిధంగా ప్రశ్నలు వేశారు .  వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .  వారితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను .

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య ః  అధ్యక్షా, నేను సమయం ఎక్కువ తీసుకోను .  తమరిద్వారా మనవిచేసేది ఏమిటంటే, జైలుకు వెళ్లినందున ఫ్రీడం ఫైటర్స్ లాగా అడగడంలేదు .  ఆర్‌టిసి పరిరక్షణకు నేను , మా పార్టీ కార్యదర్శి, గఫూర్, రంగారెడ్డి గారు అందరం జైలుకు వెళ్లాము .  వారంరోజులు జైలులో వున్నాము .  దీనిని పరిరక్షిస్తారా అంటే, ఉన్నది ఉన్నట్లుగా ఉంచి పరిరక్షణ జరుగుతుంది అంటే, అంటక ముట్టక మొత్తం దుడ్డు కావాలన్నట్లు అవుతుంది .  వేసినపన్ను 12 శాతం పైచిలుకు ఆర్‌టిసికి ఉంది .  8, 9 శాతం ప్రైవేటుకు ఉంది .  ప్రైవేటువాడికి సామాజిక బాధ్యత లేదు .  ఆర్‌టిసి మనది . మనలను మోస్తున్నది , మనకు రీ ఇంబర్స్‌మెంట్ లేదు .  ఇది ఎట్లా అవుతుంది అనుకుంటున్నారు ?  దయచేసి ఒకసారి గమనించితే ఈపెద్దలు చేసిన తీరు, ఆర్‌టిసి వర్కర్లు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు .  తమరు కూడా ఏక్కడనుండయినా గమనించితే, ఆర్‌టిసి కండక్టరు ప్రైవేటువాడి కంటే బస్సు ఆపి మొత్తం పాసింజర్స్‌ను జమ చేసుకుంటున్నారు .

( అంతరాయం )

నేను ఇంతకు ముందే చెప్పాను, తల్లినిదండ్రిని చంపినవాడికి ప్రేమ ఎక్కువ వుంటుంది, చనిపోయిన తరువాత గోరీ కడదామని, ఆర్‌టిసిని చంపిన పెద్దలు దీనిని గురించి మాట్లాడే హక్కు లేదు గానీ కొంచెం ఆగండి .  ఇప్పుడున్న పరిస్థితులలో 1995కు పూర్వం 15 వేల పైచిలుకు బస్సులపై రు 848 కోట్లు సంవత్సరానికి రాబడి గవర్నమెంట్‌కు పన్ను రూపంలో వచ్చింది .

ఇప్పుడు 18 వేల పైచిలుకు బస్సులకు రు 1,707 కోట్లు అంటే రు 1000 కోట్లు ఎక్కువ . రెట్టింపు పెరిగింది . మీరు 12 శాతాన్ని, 8 శాతం చేయండి . మీరు ఇవ్వాల్సిన రీ ఇంబర్స్‌మెంట్ అప్పుడు రాజశేఖర రెడ్డిగారు ఒప్పుకున్నారు, దయచేసి ఆర్‌టిసికి రావలసిన రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో రాకపోవడం వలన కునారిల్లుతున్నది . అనేక రకాలైన ఇబ్బందులలో ఉంది . ఎన్నిసార్లు డిజిల్ ధరలు పెంచినా ప్రజా అవసరాల కోసం నడుపుతున్నారు . అది గమనించండి . పెద్దలు రాజశేఖర రెడ్డిగారు ఉన్నారు కాబట్టి నిఘా ఉంటుంది, అందరూ చూస్తున్నారు . ఇక్కడ అక్రమ రవాణాతో పర్మిట్ తీసుకునేది ఒక బస్సు, నడిపేది రెండు బస్సులు, వైజాగ్‌లో తిరుగుతున్న బస్సులు, ఇవన్నీ ఉన్నాయి . నెంబర్లవారీగా ఇచ్చారు . ఇట్లా ప్రతిచోట అనంతపూర్‌లో తిరుగుతున్నాయి, హైదరాబాద్‌లో తిరుగుతున్నాయి దయచేసి ముఖ్యమంత్రిగారు డైరెక్షన్ ఇవ్వండి . ముఖమంత్రిగారు చొరవ తీసుకోండి, ఒక్క ఆపరేటరు రు 2 లక్షల పై చిలుకు కడతారు, 4 బస్సులు నడుపుతున్నారు . ఆర్‌టిసికి ఆ పరిస్థితి లేదు . మన కోసం ఉంది . దయచేసి ఈ విషయంలో వెంటనే తగినచర్య తీసుకోవాలి . ఈ సమాచారం అంతా చూడండి అధ్యక్షా .

మిస్టర్ స్పీకర్ : నాకు పంపండి .

శ్రీ నోముల నర్సింహయ్య : ఆర్‌టిసి కార్మికులు వేలాదిమంది బయట ఎదురుచూస్తున్నారు . లక్షలాదిమంది ప్రయాణీకులు ఎదురుచూస్తున్నారు . రాయితీ ఇచ్చి ఈ సంస్థను రక్షించాలి . దేశ చరిత్రలో గిన్నిస్ బుక్‌లోకి ఎక్కిన ఆర్‌టిసి సంస్థ . దయచేసి తక్షణం చర్య తీసుకుని, ఖచ్చితంగా పన్ను తగ్గించాలని తమరిద్వారా కోరుతున్నాను .

( శాసనసభా పతికి సంబంధిత డాక్యుమెంట్లు అందజేశారు )

శ్రీ ఎస్ సంతోష్ రెడ్డి : తప్పకుండా ప్రైవేటు బస్సులను నియంత్రించడం జరుగుతుంది . తప్పనిసరిగా చర్య వారిపై తీసుకోవడం జరుగుతుంది . వారు సూచించిన విధంగా ప్రైవేటు ఆపరేటర్స్ ఎక్కడయినా ఒకే పర్మిట్ తీసుకుని రెండు మూడు బస్సులు నడిపేవిధంగా ఉంటే తప్పనిసరిగా వారిపై చర్య తీసుకోవడమే కాకుండా, నిర్దాక్షిణ్యంగా శిక్షించడం జరుగుతుంది, దీని విషయంలో సందేహం ఉండవలసిన అవసరం లేదని మనవిచేస్తూ, రీ ఇంబర్స్‌మెంట్ విషయం చెప్పారు . రు 330 కన్సెషన్ ఇవ్వడం జరిగింది . దీంట్లో వాస్తవంగా ప్రభుత్వం ఒప్పుకున్న మాట నిజం . 50 శాతం రీ ఇంబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పాము . దీనికిగాను బడ్జెట్‌లో రు 100 కోట్లు పొందుపరచడం జరిగింది . కాబట్టి తప్పనిసరిగా రీఇంబర్స్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను .

## నెల్లూరు జిల్లాలోని నరుకూరు గ్రామంలో సి.జె.ఎస్.ఎఫ్. భూములు

ప్రశ్న నెం . 252(141)

Sri Anam Ramanarayana Reddy(Nellore), Anam Vivekananda Reddy(Rapur), Adala Prabhakara Reddy(Servepalli), Polam Reddy Sreenivasulu Reddy(Kovur), M.Venkataramana(Thirupathi) - Will the Minister for Revenue be pleased to state:

a) Whether it has been bought to the notice of the Government that CJFS lands belonging to Jarijana and Girijans in Narukuru village, Podalakur Mandal of Nellore had been encroached; and

b) If so, the action taken against the persons responsible therefor?

**SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE):**

a) Yes Sir. The actual village name is Marupuru Not Narukuru village as mentioned in LAQ.
b) Action has been initiated by issuing show cause notices as per law.
ఉ.10.00

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. మా జిల్లాలో సి.జె.ఎఫ్.ఎస్. భూములు ఎక్కువగా అన్యాక్రాంతం అయ్యాయనే మాట వాస్తవం. ఆ విషయం మీద ఎన్ని కంప్లయింట్స్ చేసినా కేవలం సర్వేలతోనే సరిపుచ్చుతున్నారు కాని పేదలకు న్యాయం జరగడం లేదు. నెల్లూరు జిల్లాలో దాదాపు 90000 ఎకరాల సి.జె.ఎఫ్.ఎస్. భూములు వున్నాయి. ఇందులో కేవలం 29000 ఎకరాలు మాత్రమే లబ్దిదారులకు చెందింది. మిగతావి అన్నీ అన్యాక్రాంతమయ్యాయి. ఈ క్రమంలోనే పొదలకూరు మండలంలో మర్పూరు గ్రామంలో ఎస్.సి., ఎస్.టి. లకు పంచిన 85 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. దానిని దాదాపు నలుగురు తీసుకున్నారు. అది సర్వే నెం.548లో వుంది.

29 మంది ఎస్.టి. లకు ఇచ్చిన భూములలో 69.80 ఎకరాల మేరకు ఈ విధంగా జరిగింది. దీని ప్రక్కనే ప్రభుత్వ మైనింగ్ భూములు లీజు క్రింద తీసుకున్నవి వుంటే, అందులో మైనింగ్ ఆపివేయడం జరిగితే, ఆ భూములను కూడా ఆక్రమించుకున్నారు. దానికి సమీపంలో ఒక కొండ వుంటే, దానిని సైతం ఆక్రమించుకున్నారు. 7, 8 సంవత్సరాల నుంచి ఈ విధంగా జరుగుతోంది. ప్రొక్లెయినర్లను పట్టుకున్నారు, పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. వీరికి వుండే పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్ వల్ల, సరియైన కేసులు కూడా నమోదు చేయలేదు. ఆ భూములను మద్రాసులో వుండే ఒక పెద్ద పారిశ్రామిక వేత్త కొన్నారు.

సి.జె.ఎఫ్.ఎస్. భూములు ఎక్కడో అడవిలో లేవు. పొదలకూరు, నెల్లూరు పోయే దారిలో, రోడ్డు మార్జిన్ నుంచే మొదలవుతాయి. అక్కడ ఫార్మ్స్ అనే పేరుతో బోర్డ్స్ కూడా వున్నాయి. ప్రతిరోజూ దానిని ఎం.ఆర్.ఓ. చూడగలరు. ప్రతి 10 రోజులకూ దానిని ఆర్.డి.ఓ. చూడగలరు. ప్రతి నెల రోజులకూ జిల్లా కలెక్టర్ చూడగలరు. అయినా సరే, హరిజనులకలూ, గిరిజనులకూ న్యాయం జరగడం లేదు. గిరిజనులు చాలా అమాయకులు. వేప చెట్టు చూసి, చెంచు దేవత అని, రాగి చెట్టును చూసి శ్రీ మహావిష్ణువు అని నమస్కారం పెట్టుకుంటారు. వారికి లోన్స్ ఇస్తామని తెల్ల కాగితాల మీద, స్టాంప్ పేపర్ల మీద సంతకాలు తీసుకుని వాటిని విక్రయించుకున్నారు. వీటిని రిజిస్ట్రేషన్ ఆఫీసులో కూడా రిటర్న్ చేసే పరిస్థితి వుంది. కొంత మంది ఆర్.డి.ఓ.లు, రెవిన్యూ అధికారులు కలసి, వారితో కుమ్మక్కై రిజిస్ట్రేషన్స్ చేసారు. అదే విధంగా గిరిజనులకు ఎంత తొందరగా వారి ల్యాండ్స్‌ను వెనుకకు ఇప్పించగలరని నేను మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇది అమాయకులైన ప్రజలకు సంబంధించిన విషయం. దాని గురించి నేను క్షుణ్ణంగా చెప్పకపోతే మంత్రిగారు కూడా సరియైన సమాధానం ఇవ్వలేరనే బాధతో చెబుతున్నాను. అంతకు మించి ఏమీ లేదు. ఇదే బ్యాచ్ వారు నెల్లూరులోని జలగం వెంగళరావు నగర్‌లోని 2 ఎకరాల స్మశానాన్ని ఆక్రమించి, ఎప్పుడో 20, 25 సంవత్సరాల క్రిందట పాతిపెట్టిన శవాలను కూడా ప్రొక్లెయినర్లతో పెరికించేసారు. వీటినన్నిటినీ ఎంక్వైరీ చేసి ఎప్పటిలోగా యాక్షన్ తీసుకోగలరు ? వీరి మీద 77 యాక్ట్‌ను అమలు చేసే అవకాశం వుందా లేదా ? లేకపోయినట్లయితే మొత్తం 90,000 ఎకరాలు కూడా మనకు పోతాయి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆందోళన నాకు అర్థమైంది. కోపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీస్ క్రింద నెల్లూరు జిల్లాలో పంపిణీ చేసిన భూమి అన్యాక్రాంతం అవుతోందని చెప్పారు. ఈ పర్టిక్యులర్ కేసులో దాదాపు 59 ఎకరాల

ల్యాండ్ ఆల్‌రెడీ లబ్దిదారులకు వెళ్లిపోయింది. దీనిని ప్రొహిబిట్ చేసే ఒక పవర్‌ఫుల్ యాక్ట్ వుంది. 1977లో అసైన్ చేసిన ల్యాండ్‌ను ట్రాన్స్‌ఫర్ చేయకుండా వుండడానికి ఒక యాక్ట్ పగడ్బందీగా వుంది. చాలా ఇర్రెగ్యులారిటీస్ ఆ జిల్లాలో జరిగాయని అంటున్నారు. ఈ రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా పంపిణీ చేసిన భూమి రక్షించబడడానికి కారణం కేవలం ఈ ఒక్క యాక్టే. ఈ యాక్ట్‌ను ఎక్సర్‌సైజ్ చేస్తే సరిపోతుంది.

90,000 ఎకరాలలో సుమారుగా 60000 ఎకరాల భూమి అనర్హులకు వెళ్లిందని చెబుతున్నారు. ఈ యాక్ట్‌లో వుండే ప్రొవిజన్ ప్రకారం ఎస్.సి./ఎస్.టి./బి.సి.లకు ఒకసారి భూమిని ఇచ్చినట్లయితే, ఆ తరువాత ఆ భూమిని ఎవరైనా కొనుక్కుంటే, ఆ కొనుక్కున్న భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనపరుచుకోడానికి అవకాశం వుంది. ఆ విధంగా చేయమని అధికారులకు ఆదేశాలను ఇవ్వడం జరుగుతుంది. ఇంకా చాలా సంఘటనలు జరిగినట్లుగా సభ్యులు చెబుతున్నారు. దీనిపైన థరోగా ఇతర అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించడం జరుగుతుంది. ఆ భూములను వెనుకకు తీసుకోమని చెబుతాము.

గతంలో ఈ ల్యాండ్‌ను ఎవరికైతే అసైన్ చేసామో, వారికే ఇవ్వమని చెబుతాము. రెండవసారి కూడా ఇట్లాగే జరిగితే, ఆ భూములను వెనుకకు తీసుకొని, ఇతర అర్హులైన వారికి ఇవ్వడం జరుగుతుంది. ఒకటవ సారి తప్పు చేసిన వారు ఎంతమంది వున్నారు, రెండవసారి తప్పు చేసిన వారు ఎంతమంది వున్నారో చూసుకుని, చర్యలు తీసుకోవలసిందిగా జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించడం జరుగుతుంది.

ఈ పర్టిక్యులర్ ఎక్స్‌టెంట్ చుట్టూ వున్న స్మశాన భూములను, మైనింగ్ భూములను కూడా ఆక్రమించుకున్నారని అన్నారు. వాటి మీద సమగ్రమైన దర్యాప్తును చేసి, యాక్షన్‌ను తీసుకోమని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించడం జరుగుతుంది. మీరు స్పెసిఫిక్ టైమ్ గురించి అడిగారు. 3 నెలల్లో పూర్తిగా దీనికి సంబంధించిన పొరపాట్లన్నిటినీ సరిదిద్దుతామని, అర్హులైన వారికి ఆ భూములను యాజ్ పర్ యాక్ట్ ఇవ్వాలని చెబుతాము.

## ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన పరికరాలు

ప్రశ్న నెం.253(369)

శ్రీ సిహెచ్.వెంకట రెడ్డి, శ్రీ పి.వెంకట రెడ్డి(మునగోడు), శ్రీ జి.దేముడు(చింతపల్లి), శ్రీ ఆర్.రవీంద్ర కుమార్(దేవరకొండ)-గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(ఎ) జిల్లా ప్రధాన కార్యస్థానాలలో వున్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సి.టి.స్కాన్, యాంజియోగ్రామ్ సౌకర్యాలు వంటి అల్ట్రా మాడర్న్ వైద్య పరికరాలను సమకూర్చే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏదైనా వున్నదా ?
(బి) అయితే వాటిని ఎప్పుడు సమకూరుస్తారు ?

**వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి (గౌ. ముఖ్యమంత్రి గారి తరపున ) ( శ్రీ కె.రోశయ్య ):**

(ఎ) లేదండీ
(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.వెంకట రెడ్డి ః అధ్యక్షా, జిల్లాలో చాలా మంచి ఆసుపత్రిని కట్టారు. కాని ప్రతి పేషెంట్‌నూ హైదరాబాదుకు రిఫర్ చేయవలసిన పరిస్థితి వస్తోంది. పాత ప్రభుత్వం హాస్పిటల్ కట్టి అన్ని అధునాతన పరికరాలనూ సమకూర్చకపోయినా, నూతన ప్రభుత్వమైనా జిల్లా ఆసుపత్రిలో అన్ని వైద్య సౌకర్యాలు వుంటేటట్లుగా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో వుండేలా ఆలోచన చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, జిల్లాలో వుండే హాస్పిటల్స్ అన్నీ వైద్య విధాన పరిషత్తు క్రింద వున్నాయి. వైద్య విధాన పరిషత్తు ఆధీనంలోవుండే ఆసుపత్రులలో ఈ సౌకర్యం లేదని చెప్పాను. కాని టీచింగ్ హాస్పిటల్స్ ఏవైతే వున్నాయో – ఉదాహరణకు విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి చోట్ల ఈ సౌకర్యాలు వున్నాయి. సి.టి.స్కాన్‌కు రు.2.5 కోట్ల నుంచి రు.3 కోట్ల వరకూ అవుతుంది. ఇది ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాదు, ఎం.జి.ఎం.హాస్పిటల్, వరంగల్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, అనంతపూర్, కింగ్ జార్జ్ హాస్పిటల్, విశాఖపట్నం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గుంటూరు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కాకినాడ, ఎస్.వి.ఆర్.ఆర్. హాస్పిటల్, తిరుపతి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, తిరుపతి లలో అడ్వాన్స్డ్ స్టేజ్ ఆఫ్ ఇన్‌స్టాలేషన్‌లో వుంది. CT Scan facility at Gandhi Hospital will be provided soon after the building construction is over. మిగిలిన చోట్ల ఈ సౌకర్యాన్ని కల్పించడానికి, ఇది ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం కాబట్టి వెంటనే అటువంటి అవకాశం లేదని తెలియజేస్తున్నాను.

## రవాణాశాఖ కంప్యూటరీకరణ

ప్రశ్న నెం.254(347)

సర్వశ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్), డా. జి.కుతూహలమ్మ(వేపంజేరి), వి.వసంత్‌కుమార్(ఉంగుటూరు), ఎస్.ఉదయభాను(జగ్గయ్యపేట), జి.బాబ్జి (పరవాడ)– గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(ఎ) రాష్ట్రమంతటా వాహనాలు రిజిస్ట్రేషను, లైసెన్స్‌ల జారీ చేసే ప్రక్రియను కంప్యూటరైజ్ చేసేందుకు రవాణా శాఖ 2003లో కోట్లాది రూపాయల విలువ గల కంప్యూటర్లు, ఫర్నిచర్ మొదలైన వాటిని కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా ?

(బి) ప్రాసెస్‌ను ఇంకా ప్రారంభించని విషయం కూడా వాస్తవమేనా ?

(సి) అయితే అందుకు గల కారణాలు ఏమిటి ?

**గౌరవ రవాణాశాఖా మంత్రి ( శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి )ః**

(ఎ) రు.2.5 కోట్ల విలువ గల హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయడమైంది.

(బి) లేదండీ

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.10

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిః ట్రాన్స్‌పోర్ట్‌కి సంబంధించిన రవాణా శాఖలో సంవత్సరానికి దాదాపు రు.1000 కోట్లు ఆదాయం వస్తుంది. ఈ డిపార్ట్‌మెంట్‌లో గత రెండు సంవత్సరాల క్రితం కంప్యూటరైజేషన్ పేరిట రెండున్నర కోట్లతో ఆఫ్రో ఏషియన్ గేమ్స్ సందర్భంగా, పాత కంప్యూటర్లు గత ప్రభుత్వంలో ఒక కోటి రూపాయల క్రింద, మిగతా కోటి రూపాయలు ఫర్నీచర్, టేబుల్స్

ఇతరత్రా పరికరాలు కొన్నవి, దాదాపు రెండు సంవత్సరాలు వృథాగా ఉన్నాయి. 38 డిటిసి కేంద్రాలలో, 37 మాత్రం వెహికల్ ఇన్స్‌పెక్టర్, లెర్నింగ్ లైసెన్స్ కోసం కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. అయితే వీటిని ఉపయోగించుకోకుండా, గతంలో ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ గిరిధర్‌గారి సమయంలో కొనడం జరిగింది. అయితే వీటిని ఉపయోగించలేదు. సెకండ్‌హ్యాండ్ పరికరాలు కొన్నారు. గౌరవ మంత్రిగారు హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. చెప్పిన దానికి ఇక్కడ విరుద్ధంగా ఉంది. ఏది ఏమయినా, రు.1,000 కోట్లు సంవత్సరానికి ఆదాయం వచ్చే ఈ డిపార్ట్‌మెంట్ ప్రజలకు సేవ చేసే అవసరం ఎంతయినా ఉంది. కంప్యూటర్లను ఎప్పటివరకూ ప్రారంభించబోతున్నారు. ప్రజలకు ఎప్పటి నుండి ఈ సేవలు అందించబోతున్నారు. మేము ప్రశ్న వేసిన తరువాత, నిర్మల్‌లో కంప్యూటరైజేషన్ చేస్తున్నామని వారు నన్ను ఇనాగ్యురేషన్ చేయవలసిందిగా కోరారు. ప్రశ్న వేశానని వారు నన్ను పిలిచి చేయించారు. లెర్నింగ్ లైసెన్స్ నిమిత్తం ఈ కంపూటర్ల ద్వారా లైసెన్స్‌లు ఇస్తున్నారు. ఇతర దేశాలలో ఈ పద్ధతి ఉంది. మన దేశంలో కూడా చాలా మంది ఈవిధంగా కావాలని కోరుతున్నారు. ఎప్పటి నుండి దీనిని ఉపయోగంలోకి తీసుకువస్తారనేది ఖచ్చితంగా హామీ ఇవ్వవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డిః గౌరవ సభ్యులు ఇంద్రకరణ్‌రెడ్డిగారు రెండున్నర కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన పరికరాలు నాసి రకమనీ, అవి పాతవిఅని వారు ఆరోపించారు. ఒకవేళ అవి నాసి రకమయితే, పాతవి కొని ఉంటే, తప్పకుండా దాని మీద ఎంక్వయిరీ జరిపించి చర్య తీసుకోవడం జరుగుతుంది. నిర్మల్‌లో నేనే ప్రారంభించానని వారు చెప్పారు. నిజంగా ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో కంప్యూటరైజేషన్ చేయడం అనే విషయం ముదావహమే. ఏ డిపార్ట్‌మెంట్‌లోనూ ఇంకా ఇటువంటి చర్యలు చేపట్టలేదు. కానీ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో చేపట్టి దాదాపు పూర్తి చేసే దిశలో ఉంది. ఈనాడు 33 యూనిట్ ఆఫీసుల్లో , ముఖ్యంగా ఈ 7 యూనిట్లలో నిర్మల్, మేడ్చల్, గాజువాక, నర్సీపట్నం, అమలాపురం, నందిగామ, తాడేపల్లిగూడెంలలో, 16 యూనిట్ ఆఫీసుల్లో అంటే కామారెడ్డి,పిడుగురాళ్ల, ప్రొద్దుటూరు, ఆదోని, మార్కాపూర్, జంగారెడ్డిగూడెం, సత్తుపల్లి, తణుకు, చేర్యాల, జన్‌గాం మొ.న చోట్ల జూలై చివర వరకల్లా ప్రారంభమవుతాయి. 10 యూనిట్లు సెప్టెంబరులోగా పూర్తి చేయడం జరుగుతుంది. దీనివల్ల పనితనం పెరుగుతుంది. మానిటోరింగ్ సరిగ్గా జరుగుతుంది. ఈ లైసెన్స్ విధానంలో లైసెన్స్‌లను చురుకుగా ఇవ్వడానికి ఆస్కారం ఉంటుంది. ఈ మంచి కార్యక్రమాలలో ఏమయినా లోపాలుంటే, తప్పకుండా చర్యలు తీసుకుంటాము. మేలైన సేవలు అందించడానికి ప్రయత్నం జరుగుతుంది.

## ఎతిపోతల పారుదల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వ క్లియరెన్సు

ప్రశ్న నెంః 428(255)

సర్వశ్రీ యనమల రామకృష్ణుడు, టి. దేవేందర్ గౌడ్, చెన్నంనేని రాజేశ్వరరావు(సిరిసిల్ల), నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూల్)– గౌ.న భారీ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) అమలులో ఉన్న పుష్కర్ ఎత్తిపోతల సాగునీటి పథకం, తాడిపూడి ఎత్తిపోతల సాగునీటి పథకం, పోలవరం ప్రాజెక్టు మొదలైనటువంటి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టులను చేపట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరిన విషయం వాస్తవమేనా?

బి) అయితే, త్వరగా అనుమతిని పొందడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**భారీ సాగు నీటి శాఖా మాత్యులు( శ్రీ పొన్నాల లక్ష్మయ్య )ః**

ఎ) అవునండి
బి) పుష్కర ఎత్తిపోతల సాగునీటి పథకం, తాడిపూడి ఎత్తిపోతల సాగునీటి పథకం, పోలవరం ప్రాజెక్టుల ప్రాజెక్టు నివేదక వివరాలను, న్యూఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ కేంద్ర జల సంఘానికి సమర్పించడమయింది. అనుమతులు అందవలసి ఉంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను క్లియరెన్స్ కోసం పంపించడం జరిగింది. పంపితే ఎప్పుడు పంపించారు. క్లియరెన్సులు రాకుండా ఉన్న ప్రాజెక్టులు ఎన్ని? ఆల్‌రెడీ ఎన్ని వచ్చాయి. ఇంకా రావలసినవి ఎన్ని ఉన్నాయి?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ గురించి అడుగుతున్నారు. ఇప్పటివరకూ తాడిపూడి , పుష్కర, అలీసాగర్, గుఫ్తా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, హంద్రీనీవా , ఏ.ఎం.ఆర్ ఈ ప్రాజెక్టుల అనుమతుల కోసం పంపించడం జరిగింది. ఒక్కో ప్రాజెక్ట్‌కి సంబంధించిన వివరాలు ఉన్నాయి. కావాలంటే సెపరేట్‌గా ఏ ఏ ప్రాజెక్టులు ఏ తేదీన పంపించింది అన్న వివరాలు ఉన్నాయి. తాడిపూడి జనవరిలో టోటల్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ పంపించారు. పుష్కర ఎత్తిపోతల పథకానికి జనవరిలోఅనుమతి కోసం పంపించడం జరిగింది. ఆలీసాగర్ లిఫ్ట్స్ 17.9.02లో పంపించడం జరిగింది. గుఫ్తా లిఫ్ట్ ఇరిగేషన్ నవంబరు, 8వ తేది, 2002లో పంపించడం జరిగింది. మిగతా ప్రాజెక్టులు ఉన్నాయి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఇందులో గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ గురించి వారు ఏమీ చెప్పలేదు. దేవాదుల దగ్గర గోదావరి పైన ఎంతవరకూ ప్రపోజల్స్ పంపించారు. ఏ స్టేజ్‌లో ఉంది. పంపించిన దానిలో లిస్ట్‌లో లేదు. వీటికి సంబంధించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః గుఫ్తా ఎప్పటి నుండి ప్రారంభం అవుతుంది. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అన్ని ప్రాజెక్టులకి నా సూచన ఏమిటంటే, వీరు అక్కడ స్పెషల్ ఆఫీసర్‌ని పెట్టి పూర్తిగా అబ్జర్వేషన్ చేయించకపోతే, క్లియరెన్స్ ఆలస్యం అవుతుంది. ఫండింగ్ ఎక్కడ నుండి తెస్తారు. ఆ విషయం అర్థం కావడం లేదు. క్లియెరెన్సుల మీద ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలి. ఇక్కడ చదివినవి కాకుండా కొన్ని ప్రాజెక్ట్స్ ఉన్నాయి వాటిపై ఎంత వరకూ చర్య తీసుకున్నారు. వాటి పరిస్థితి తెలియచేయాలి. పంపిస్తే, అది అందరికి యూజ్‌ఫుల్ అవుతుంది. రేపటికి అడగడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః చక్కటి సలహా వారు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం రెండు సంవత్సరాలనీ, 5 సంవత్సరాలనీ కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచన చేస్తున్న సంధర్భంలో ఈ రెండు నెలల్లో ప్రాజెక్టుల క్లియరెన్సులు వేగవంతం చేయడానికి గతంలో చాలా క్రింది స్థాయి అధికారులను ఢిల్లీకి పంపించడం జరిగింది. దాని వల్ల క్లియరెన్స్‌లు పొందలేకపోవడం జరిగింది. వారి సలహా మేరకు, మేము ఇంతకు ముందు కూడా నిర్ణయించాము. ఉన్నతాధికారులను ప్రత్యేకంగా నియమించి క్లియరెన్స్‌లు పంపించడానికి, తెచ్చుకోవడానికి వీలుంటుంది. ఈ రెండు నెలల్లో మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ అధికారులు, సి.డ బ్ల్యు.సి అధికారులు ముఖాముఖి కూర్చొని సమస్య పరిష్కారం చేసి అనుమతి పొందడానికి నీటిపారుదల శాఖామంత్రిగారు, కేంద్ర జల వనరుల శాఖాధికారులతో మాట్లాడి ఒప్పించడం జరిగింది.
ఉ.10.20

ఆ తరువాత, ఒక ధఫాగా మన ఇంజనర్లు కేంద్ర జల వనరుల సంఘాన్ని కలిశారు. ఇవి వేగవంతముగా చేస్తాము. తప్పనిసరిగా చేయదలచామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Question No.166 is postponed at the request of the Member.

## ఎమ్ సెట్‌లో క్రీడాకారులకు రిజర్వేషన్లు

ప్రశ్న నెం.257(646)

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట)– గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) ఎం సెట్ లో క్రీడాకారులకు 2 శాతం సీట్లు రిజర్వు చేసిన విషయం వాస్తవమేనా ?

బి) అయితే, ఈ కోటాను భర్తీ చేయడానికి పాటించే విధానాలు ఏమిటి?

సి) క్రీడలలో వారి ప్రత్యేకతతోపాటు గత మూడు సంవత్సరాలలో ఆ సీట్లను ఎవరికి కేటాయించారు? ఆ వ్యక్తుల వివరాలేమిటి?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి ( శ్రీ నాయని నర్సింహారెడ్డి ) :**

ఎ) బి) లేదండి. ఎం సెట్ ఇంజనీరింగ్‌లో ½ శాతం సీట్లను క్రీడాకారులకు రిజర్వు చేశారు. ఆయా సమయాల్లో, ప్రభుత్వం గుర్తించిన క్రీడలలో 31 ఆటలకు 39 క్రీడాంశాలను పరిశీలించడం జరుగుతున్నది.

సి) కన్వీనరు భర్తీ చేయవలసిన మొత్తం ½ శాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

2002–2003 సంవత్సరంలో 257 సీట్లకు గాను 127 సీట్లను భర్తీ చేయడమయింది.
2003–2004 సంవత్సరంలో 250 సీట్లకు గాను 106 సీట్లను భర్తీ చేయడమయింది.
2004–2005 సంవత్సరంలో 301 సీట్లకు గాను 133 సీట్లను భర్తీ చేయడమయింది.

★★★★

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ :- అధ్యక్షా, క్రీడాకారుల భర్తీ పర్సంటేజీ విషయంలో తిరకాసులు జరుగుతున్నాయి. ఈ కేటాయించిన సీట్లలో 50శాతం కూడా ఫిలప్ కావడం లేదు. కొంత మంది విద్యార్థులు మా దగ్గరకు వచ్చి ఫలానా క్రీడల్లో మేము స్పెషలైజేషన్ చేశామని, అయినప్పటికి సీటు లభ్యం కాలేదని చెపుతున్నారు. 31 ఆటల్లో 39 క్రీడాంశాలకు సంబంధించి వచ్చిన ధరఖాస్తులు ఎన్ని? మీరు ఫిలప్ చేసిన సీట్లు, అల కేట్ చేసిన సీట్లు చెప్పారు. వచ్చిన దరఖాస్తులు ఎన్ని? వచ్చిన ధరఖాస్తులన్నింటికి మీరు సీట్లు ఇవ్వడం జరిగిందా? ఇచ్చిన సీట్లు మిగిలిపోయాయా? వాటిలో మెరిట్ చూసే మీరు తొలగించడం జరిగిందా? ½ శాతం ఏదైతే కేటాయిస్తున్నామో, దాన్ని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పొందుపరుస్తున్నామా? లేదా ? అంతేకాకుండా ఈ పరిధిలోకి రాని ఆటలు ఏమైనా ఉన్నాయా? ఈ మధ్య ప్రభుత్వం 'నెట్‌బాల్' ఆటని ఈ పరిధిలోకి చేరుస్తూ ప్రత్యేకంగా జి.ఓ. జారీ చేశారు. ఈ నెట్ బాల్ ఆటలో ప్రత్యేకత ఉన్న దాని గురించి అప్లయి చేసుకొంటే, మా ప్రాసెస్ స్టార్ట్ కాక ముందే ఈ జీ.ఓ. వచ్చినా, ఈ సంవత్సరం ఇవి వర్తింపజేయమని రిజక్ట్ చేస్తున్నారు. ఒక ప్రక్క అందులో క్రీడాకారులు ఉన్నారు. క్రీడల సీట్లు ఉన్నాయి ఆ మిగిలిన సీట్లను ఏమి చేస్తున్నారు? అవి ఏ విధంగానైనా మిగిలిన సీట్లు, మార్పు చెందుతున్నాయా? క్రీడాకారులకు కేటాయించే సీట్ల్స్ వారికే చెందాలన్న ఉద్దేశ్యంతో, అవసరమైతే, దీనివిషయమై విచారణ జరిపించాలని కోరుతున్నాను. వీటికి సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :- అధ్యక్షా, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులో, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ ప్రవేశాలకు జి.ఓ. నెం. 32,33,34 విద్యా (ఇ.సి.) శాఖ11.6.2003 మరియు జీ.ఓ. నెం. 46,47,48 తేదీ 12.7.2004 ద్వారా రూల్స్‌ని నిర్ణయంచడం జరిగింది. పై జీ.ఓ.ల ఆధారంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రియారిటీలను నిర్ణయించడం జరిగింది. ప్రస్తుత్తం 39 ప్రియారిటీలకు 31 ఆటల జి.ఓ. నెం.131 తేదీ 6.9.2000 సంవత్సరంలో మరియు జీ.ఓ.నెం. 149, తేదీ 28.10.2000 సంవత్సరంలో, జి.ఓ. నెం.725 తేదీ 3.10.2001 సంవత్సరంలో నిర్ణయించడం జరిగింది. ప్రియారిటీలొ 31, ఆటలు 31. ఇంకా కొన్ని ఆటలు స్పెషల్ కోటాలో చేర్చడానికి ప్రతిపాదనలు వస్తున్నాయి. 'శాప్' రికమండేషన్స్‌ని ఆధారంగా చేసుకొని ప్రియారిటిలు నిర్ణయించడం జరుగుతోంది. ఇంకా ఏమైనా ప్రతిపాదనలు ఉంటే, ప్రభుత్వం 'శాప్' తో చర్చించి నర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

గౌరవనీయ సభ్యులు మిగిలిన సీట్స్‌ని ఏమి చేస్తునారని అడిగారు. ½ percentage Quota fix చేస్తేనే ఈ కోటా ఫిలప్ కావడం లేదు. ఒకవేళ ఇంకా ఎవరైనా ప్రథమ శ్రేణితో వచ్చినా, వారితో తప్పకుండా, అవి పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఆటువంటి స్పోర్ట్స్ కోటాలో అప్లయి చేసిన వారి ధరఖాస్తులను 'శాప్' తగిన తనిఖీ చేసి అర్హులైన వారికి ఈ సీట్స్ ఇవ్వడం జరుగుతుంది. నెట్ బాల్‌తో సహా మరికొన్ని ఆటలను చేర్చడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జీ.ఎస్.ఎస్. శివాజీ :- అధ్యక్షా, నెట్ బాల్ ఆటని చేరుస్తూ ఇది వరకే జి.ఓ. జారీ చేశారు. కానీ అమలు చేయడం లేదు. అప్లికేషన్స్ పరిశీలించి దానిపై ఎంపిక చేస్తామని మీరుచెపుతున్నారు. ఎన్ని అప్లికేషన్స్‌వచ్చాయి. ఎంత మందిని ఎంపిక చేశారు. అప్లికేషన్స్ ఎన్ని వచ్చాయి. ఏ స్థాయి క్రీడాకారులను ఇందులో సెలక్ట్ చేస్తున్నారు. ప్రథమ స్థాయిలోఅన్నారు. అంటే, జిల్లా స్థాయా? రాష్ట్ర స్థాయా? లేక జాతీయ స్థాయా? ఏ స్థాయి క్రీడాకారులైనా ఈ పరిధిలో మనం తీసుకొంటున్నాము.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :- అధ్యక్షా, ఇంటర్నేషనల్, నేషనల్ స్థాయిలో వారినే ఇందులో ఎంపిక చేయడం జరుగుతోంది. ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, కబడ్డీ వంటి దాదాపు 31 ఆటలు జి.ఓ.లో ఇచ్చినవి ఉన్నాయి. ఈ ఆటలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఉత్తమ శ్రేణిలో ఉన్న వారినే సెలక్ట చేయడం జరుగుతోంది.

## నీటి సరఫరాకు సి.ఐ పైపుల కొనుగోలు

ప్రశ్న నెం.258(259)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచెసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) హైదరాబాదులోని వివిధ ప్రాంతాలలో మంచినీటి సరఫరా కోసం హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగు పారుదల మండలి (HMW&SB) అత్యధిక ధరలతో సి.ఐ. పైపులను కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా?

బి) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?
సి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు ) :**

ఎ) లేదండి.
బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నారు. అంటే, ఏమీ కొనలేదనే కదా. అధ్యక్షా, హైదరాబాద్, హైదరాబాద్ చుట్టు ప్రక్కల ఉన్న కాలనీల్లో, పైపు లైన్స్ వేయు నిమిత్తం గత ప్రభుత్వం నేరుగా డబ్బు ఇవ్వకుండా, ప్రజల దగ్గర నుండి 50 శాతం కాంట్రిబ్యూషన్‌ని వసూలు చేసి పైపులను కొంటున్నది. నాలుగున్నర కోట్ల రూపాయలకు, కోటిన్నర రూపాయల కంటే అధికంగా టెండర్ల ద్వారా కొంటున్నట్లు చాలా క్లియర్‌గా ఇక్కడ ఉంది. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారు కలుషిత నీరు కలిసిపోతోందని, దీనివల్ల అత్యవసరంగా పాత పైపుల స్థానే కొత్త పైపులను మార్చాల్సిన అవసరం ఉందని జూన్ 2003 సంవత్సరంలో చెప్పారు. అలాగే కొత్తగా వస్తున్న కాలనీలకు కూడా పైప్ లైన్స్ వేయాల్సి ఉందని చెప్పారు. ప్రజల నుండి డబ్బు వస్తోందన్న ఉద్దేశ్యంతో, ఎన్నికల ముందు ఈ కొనుగోలు వ్యవహారం జరిగింది.
ఉ. 10.30

అక్కడ నలుగురు కంట్రాక్టర్లు కూడా నాలుగు స్థంభాల ఆట ఆడారు. ఈ నాలుగు స్థంభాల ఆటలో 10 శాతం ఎక్కువతో కంట్రాక్టర్సుకు టెండర్సును ఇచ్చారు. తర్వాత రెండవ సారి నాలుగున్నర కోట్ల రూపాయలకు మరో ఒకటిన్నర కోటిని ఎక్కువ చేసి ఇవ్వడం జరిగింది. అయితే ఇక్కడ ఉన్న పరిస్థితి, ఒకే ఒక కంపెనీకి ( ఇక్కడ నాలుగు కంపెనీలు లేవు ఒకే కంపెనీ ఉంది.) అంటే ఈ నాలుగు పేర్లతో ఒకే వ్యక్తి కాంట్రాక్టుల కోసం టెండర్స్ వేయడం జరిగింది. అందువల్ల , ఇంక వేరే ఎవరూ లేనట్లుగా అధిక ధరను పెచ్చించి వారికే కాంట్రాక్టు ఇవ్వడం చేశారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉంది.

ఇంకో విషయం పైపులు లేకుండానే, ప్రజల నుండి పైపుల ఇస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ రోజు నా నియోజక వర్గంలో ఈ పైప్స్ కోసం , దాదాపు రూ. 4 కోట్లు ను ప్రజల నుంచి వసూలు చేశారు. ఇంతవరకూ వారికి పైపులు ఇవ్వలేదు. ఎందుకంటే ఆ కంపెనీ పైప్స్‌ను సప్లయ్ చేయడం లేదన్నారు. కారణం ఇంతకు ముందు ఇచ్చిన ధరకు పైపులను ఇవ్వలేకపోతున్నారన్న సమాచారం ఉంది. మంత్రి గారు ఒకసారి ఆ విషయాన్ని పరిశీలించాలి. ఇది చాలా క్లియర్‌గా, కళ్లకు కట్టినట్లుగా ఉన్న నగ్నసత్యం . ఇందులో ఎటువంటి దాపరికం లేదు. కాబట్టి ఒకసారి మంత్రి గారు ఈ విషయమై పునః పరిశీలన చేస్తే తప్ప అక్కడ జరుగుతున్న అవకతవకలు బయటకు రావు. అవసరం అయితే మమ్మల్ని మీరు పిలిచినట్లయితే తప్పకుండా మేము వస్తాం . దీనిన ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అలా ప్రూవ్ చేసిన తర్వాత అయినా కనీసం మనం ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయవచ్చు. ప్రజల నుండి డబ్బు వసూలు చేసి పైప్స్‌ను కొనుగోలు చేయడంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి.

గతంలో ఢిల్లీలో ఈ పైప్సును కొనుగోలు చేసే సంస్థ ఉంది. అక్కడే డిజిఎస్ కు టెండర్స్ పిలచి, అక్కడే కొని వారికి కంట్రాక్టు ఇవ్వడం జరిగింది. ఈ కాంట్రాక్టర్లు తాము కొన్న ధరకంటే మన వద్ద ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారు. ఒకే నెలలో 17 శాతం ధర ఎక్కువ చేయడం ద్వారా , ఒక్క నెలలో కంట్రాక్టర్స్ 28 శాతం రేటును పెంచడం జరిగింది.

ఢిల్లీలో 5 శాతం, 10 శాతం ఉన్న దానికంటే తక్కువ వేశారు. అంటే దాదాపు 40 శాతం ఎక్కువకు ఈ పైపుల కొనుగోలు జరుగుతున్నదని ఈ సందర్భంగా మంత్రి గారికి తెలియజేస్తూ, కాబట్టి దీనిని మంత్రి గారు పూర్తిగా పునః పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, ఈ సి.ఐ పైపులకు డి.జి.ఎస్.టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే రేట్ కంట్రాక్టర్సుగా రికగ్నైజ్ చేయబడిన వారే , ఈ పైప్స్‌ను సరఫరా చేస్తారు. కొంత కాలం అయిన తర్వాత , ' రా మెటీరియల్ రేటు పెరిగింది, కాబట్టి మేము సప్లయి చేయలేము ' అని చెప్పి వారు మనకు ఒక పిటిషను ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత వారి వద్ద పైపులు నిల్వ ఉన్నాయని, వాటిని రెండవ దఫా మనకు సప్లయ్ చేశారు. పైపుల ధర . రూ 371.31 రూపాయల చొప్పున మార్చి, 2003 వరకు వారు సరఫరా చేయడం జరిగింది. ఆ విధంగానే మనం కొన్నాం. ఆ తర్వాత డిజిఎస్‌డి రేటు పెరిగిందని, మళ్లీ సప్లయ్ చేయడానికి నిరాకరించారు. ఆ తర్వాత మనం తిరిగి కొత్త టెండర్సు పిలవడం జరిగింది. మనకు మరొక కంపెనీ డి.ఐ పైపులు సప్లయ్ చేయడం జరిగింది. వారు కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాచే రికగ్నైజ్ చేయబడ్డ , అప్రూవడ్ రేటు కలిగిన కంట్రాక్టర్సే . మొట్టమొదట సరఫరా చేసన కంపెనీ కంటే తక్కువ రేటుకు వారు పైపులను సరఫరా చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఒక మీటర్ పొడవు, 100 మిల్లీమీటర్స్ డయా గల డి.ఐ. పైప్ రేటు 405.90 రూపాయలు. మొట్టమొదట మనకు సప్లయ్ చేసిన కంపెనీ సి.టి పైపుల రేటు ఒక మీటర్, 100 మిల్లీ మీటర్స్ డయా రూ. 471.68 ఉంది . తర్వాత తీసుకున్నటువంటి కంపెనీ వారు దాదాపు 65 రూపాయలు తక్కువకు, అంటే 16.20 శాతం తేడాతో ఈ డి.ఐ. పైపులను కొనడం జరిగింది. మొదట సరఫరా చేసిన వారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అప్రూవ్ చేసిన వారి నుంచి తీసుకోవడం జరిగింది. అయితే, పైపులు కొనే విషయంలో ఏ విధమైన అవకతవకలు జరగలేదని తమ ద్వారా నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అయితే వర్కర్స్ ఎగ్జిక్యూట్ చేయడంలో ఇంకా ఇతర విషయాలలో ఏవైనా పొరపాట్లు జరుగుతున్నాయని వారు తెలియజేస్తే తప్పకుండా మేము విచారించి , తగు చర్యలు తీసుకుంటామని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే, ఈ పైపుల సరఫరా చేసేది ఒకేఒక్క కాంట్రాక్టర్. నలుగురు కాంట్రాక్టర్స్‌గా చూపుతున్నారు. కానీ సప్లయ్ చేసే అతను ఒకడే. నలుగురు కాంట్రాక్టర్స్ లేరు. ఒకే ఒక్క కంపెనీ నాలుగు టెండర్స్ వేస్తున్నది. నాలుగు టెండర్స్ వేసేదీ ఒకే కంపెనీకి చెందిన ఒకే వ్యక్తి . అయితే దీని వల్ల ప్రజలు కడుతున్న డబ్బు పూర్తిగా పోతోంది. దీనికి ప్రత్యామ్న్యాయంగా అతనిపై ఈ విషయమై మనం చర్యలు తీసుకోవాలి. ఈ రోజు సి.ఐ. కి బదులు డి.ఐ పైపులు వచ్చాయి. అయితే ఇంకే కంపెనీ లేనట్లు ఒకే ఒక కంపెనీని నమ్ముకోవడం వల్ల , వారు పైపుల కోసం డబ్బులు తీసుకుంటున్నారు, పైపులకు డబ్బు కావాలని ప్రజల నుండి తీసుకున్నారు. కానీ వారికి పైపులు మాత్రం ఇవ్వడం లేదు. అందువల్ల ప్రజల డబ్బు వృధా అవుతున్నది. కాబట్టి మీరు కొత్త పైపులు కొనడానికి ఆలోచన చేస్తున్నారా, లేదా? లేదంటే అదే కంట్రాక్టరుకు ఇస్తారా?

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ రెండు కంపెనీలూ మనకు పైప్స్‌ను సరఫరా చేశాయి. ఒక కంపెనీ తమకు గిట్టదని నిరాకరించిన తర్వాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా అప్రూవ్ చేయబడిన రెండవ కంపెనీ ద్వారా మనం సప్లయ్ తీసుకున్నాము. ఈ నలుగురు, ఐదుగురు ఎందరు ఉన్నారో నాకు తెలియదు. రెండు కంపెనీలు మాత్రమే మనకు పైపులను సరఫరా చేశాయి. రెండవ కంపెనీ వారు మొదటి కంపెనీ వారి

కంటే చాలా తక్కువ ధరకు సప్లయ్ చేశారు. అంతేకాదు, నాణ్యతలో తేడా, పొడవు, డయాలలో తేడా ఏమాత్రం లేదు . కానీ ఎగ్జిక్యూషన్‌లో ఏమైనా జరిగిందేమో నాకు తెలియదు. దాని విషయంలో స్పెసిఫిక్‌గా వారు చెప్పలేదు.

స్టాండర్డ్ రేటుకు, కంట్రాక్టర్ గవర్నమెంట్ ఆఫ్ ,ఇండియాచే అప్రూవల్ అయిన ఇంత కంటే తక్కువ ధరకు ఇచ్చే కాంట్రాక్టర్సు ఎవరైనా ఉంటే , వారు చెప్పినట్లయితే , అలాంటి వారి నుండి కాంట్రాక్టు తీసుకునేందుకుగాను , తిరిగి టెండర్సు పిలవడానికిగానీ మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇప్పుడు మంచిగానే జరుగుతోంది. కాంట్రాక్టర్సు సరిగానే సప్లయ్ చేస్తున్నారు. కాంట్రాక్టర్సులో లోపాలు లేవు. దయచేసి దీనిలో ఏ విధమైన అవకతవకలు జరగలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చెరువుల పూడికను తీయుట

ప్రశ్న నెం.259(721)

సర్వశ్రీ సోలిపేట రామలింగారెడ్డి, కొమిరెడ్డి రాములు, ఇ. రాజేందర్(కమలాపూర్) – గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) ఘనాపూర్ నియోజక వర్గంలోని వెలైర్, ముప్పారం, ధర్మసాగర్ ట్యాంకులలో పూడిక చేరిన కారణంగా సాగునీటి సామర్థ్యం క్షీణించిన విషయం వాస్తవమేనా?

బి) పూడిక తొలగించడానికి , నిల్వ సామర్థ్యం పెంచేందుకు ప్రభుత్వం ఏదేని కార్యాచరణ ప్రణాళికను తయారు చేసిందా?

సి) అయితే, వాటి వివరాలేమిటి?

**చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి ( డా.ఎ . చంద్రశేఖర్):**

ఎ) అవునండీ.

బి ) లేదండీ.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సోలేటి రామలింగా రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానం కొంచెం బాధాకరంగా ఉంది. చెరువులన్నీ పూడికలతో నిండిన విషయాన్ని ఒప్పుకుంటూనే, ఆ పూడికను తొలగించి, సామర్థ్యాన్ని పెంచే ఆలోచన ఉందా అంటే లేదంటున్నారు. మరి మనది రైతు ప్రభుత్వం ఎలా అవుతుందని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఘనాపూర్ నియోజక వర్గంలో దుర్గపుకొండ చెరువు , వెలైర్ చెరువు, ముప్పారం, ధర్మసాగర్ చెరువులు అన్నీ గొలుసు కట్టు చెరువులు. ఇవన్నీ పూడికతో నిండిపోయాయి. అయితే గత ప్రభుత్వం ' నీరు – మీరు ' ఇంకా రకరకాల పథకాలు పెట్టారు. 'ఇంకుడు – గుంటలు ' పథకాలు అక్కడ నీటి సామర్థ్యాన్ని పెంచుతాయని చెప్పడం జరిగింది. ' నీరూ – మీరూ ' వల్ల అక్కడ జరిగింది ఏమీ లేదు. కేవలం తెలుగు దేశం పార్టీ వాళ్లు, వారి కార్యకర్తలు పంచుకు తిన్నారు. ఇక ' ఇంకుడు గుంతలు ' సరేసరి, అందులో సొమ్ము అంతా ఇంకి పోయి, తెలుగు దేశం నాయకుల జేబులలోకి పోయి చేరింది.

కాకతీయుల కాలంలో నాడు ధర్మసాగర్ చెరువు త్రవ్వారు. అక్కడ ఉంటున్న ప్రజల సాగు నీటి , త్రాగు నీటి సౌకర్యాల కోసం దానిని కట్టారు. అయితే 1953 వ సంవత్సరం నుండీ కాకతీయ కెనాల్ ద్వారా ప్రభుత్వం వరంగల్ పట్టణానికి మంచి నీటిని సప్లయ్ చేసింది.
ఉ.10.40

అధ్యక్షా, ఎప్పటి నుంచో అది సర్కారిలో వున్నది. కాకతీయ కెనాల్ నుంచి నీరు వరంగల్ పట్టణానికి వస్తున్నాయి. ఆ చెరువు నీటిని ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు సాగుకు, త్రాగు నీటి కోసం కేటాయించాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా.ఎ . చంద్రశేఖర్: అధ్యక్షా, వేలేరు, ముప్పారం, ధర్మసాగర్ చెరువులు కాకతీయ కాలం నాటివి. దీంట్లో 25 శాతం వరకు మట్టి పేరుకు పోయిన మాట వాస్తవం . వేలేరు, ముప్పారం, చెరువులు ఒక వెయ్యి ఎకరాలవరకు ఆయకట్టు వుంది. ధర్మసాగర్ మాత్రం త్రాగునీటి కొరకు పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు వాళ్లు హ్యాండ్ఓవర్ చేయడం జరిగింది. ధర్మసాగర్ పైన ముంపు వస్తున్న ప్రాంతాలలో చెక్ డ్యామ్‌లు ఆనకట్ట తీసుకోడానికి అవకాశం వున్నది. ఫర్దర్‌గా మట్టి పెరగడానికి అవకాశం వుంటుంది. త్రాగునీటితోబాటు ఇంకా కుడా దీని ఆయకట్టు పెంచుకోడానికి అవకశాం ఉంటుంది. నేను సర్వే చేయించాను, తప్పకుండా దీని సామర్ధ్యం పెంచడానికి నేను ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: అధ్యక్షా, ఎల్ఎండి నీరు రాకముందు ధర్మసాగర్ చెరువుని వరంగల్ పట్టణానికి నీరు వస్తున్నాయి. కాకతీయ కెనాల్ ఆ ప్రాంత ప్రజలకు నీరు ఇస్తారా? ఇవ్వరా స్పష్టంగా సమాధానం చెప్పాలి.

డా.ఎ.చంద్రశేఖర్: అధ్యక్షా, పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు వాళ్ల హ్యాండ్ఓవర్లో వున్నది. దానికి వేరే డ్రికింగ్ వాటర్ సోర్సు వరంగల్ పట్టణానికి వచ్చి వుంటే దీనిని డిఫనెట్‌గా వాపస్ తీసుకొని కొరకు ఉపయోగించే వరకు నేను ప్రయత్నం చేస్తాను.

## ఆత్మకూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు

ప్రశ్న నెం .260 (311 )

శ్రీ ఎరాసు ప్రతాప్‌రెడ్డి (ఆత్మకూరు)- గౌరవనీయులైన ఎత్తిపోతల సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) కర్నూలు జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలో సిద్దాపురం, చెలిమెళ్ల , ఇసకల, లింగాల ఎత్తిపోతల సాగునీటి పథకాల కోసం సర్వేను నిర్వహించిన విషయం వస్తవమేనా?
బి) అయితే, వాటిని ఎప్పుడు మంజూరు చేస్తారు?

**ఎత్తిపోతల సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ ఎం .మారెప్ప)ః**

ఎ) కర్నూలు జిల్లాలోని సిద్దాపురం, చెలిమెళ్ల, లింగాల ఎత్తిపోతల సాగునీటి పథకాల కోసం సర్వేను నిర్వవించడం జరిగింది.
బి) అటవి అనుమతి, హైడ్రోలాజికల్ అనుమతికి సంబంధించిన సమస్యలను పరిష్కరించిన తరువాత సదరు ఎత్తిపోతల సాగునీటి పథకాలను మంజూరు చేయడానికి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి: అధ్యక్షా, సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్ 11 గ్రామాలలో సాగు నీరు, త్రాగు నీరు సమస్య పరిష్కారం అవుతుంది. ఒకటి కాదు రెండు కాదు సుమారు 20 వేల ఎకరాలలో నీరు పారించుకోవడానికి అవకాశం వున్నది. సిద్దాపురం చెరువు బ్రిటిష్ కాలంలో కట్టింది. అది స్టోరేజి కెపాసిటి 6.8 కెపాసిటి వున్నది. మామూలుగా చెరువు నిండి సుమారు 5 వేల ఎకరాలకు నీరు పారుతుంది. వెంకటాపురం, కృష్ణాపురం , 11 గ్రామాలకు నీరు అందచేస్తుంది. ఎన్నికల ముందు ప్రతిసారి సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్ తీసుకొనివస్తామని చెప్పడం తరువాత మర్చిపోవడం, అక్కడ ప్రజలను మోసం చేయడం జరుగుతోంది. తక్కువ వ్యయంతోటి రికరింగ్ ఎక్స్‌పెండించర్ ఎక్కువ వుంటుంది. వెలుగోడు రిజర్వాయర్ నుంచి మనకు అవసరమైన నీటిని తీసుకుపోవడానికి సుమారుగా 20వేల ఎకరాలకి పారించడానికి అవకాశం వున్నదా? లేదా? మంత్రిగారు సమాధానం చెబుతూ ఒక జిల్లాకు అటవి అనుమతి , హైడ్రోలాజికల్ సంబంధించిన సమస్య పరిష్కరించిన తరువాత అన్నారు. అటవి శాఖ , హైడ్రోలాజికల్ క్లియరెన్సు చెలిమెళ్ల, లింగాల అవసరం లేదు. ఎందుకంటే అవి ఫారెస్టులో లేవు. మామూలుగా ఎస్ఆర్ఎంటి నుంచి లిఫ్టు ఇరిగేషన్ చేయించవచ్చు. మీరు సర్వే చేశారు అన్నారు. సర్వేచేసినందువల్ల ఎన్ని ఎకరాలకు పారుదల , ఎంత వ్యయంతో పారుతుంది, సర్వే రిపోర్టు మీ దగ్గర ఉందా? వుంటే ఎప్పటి లోపల టేకప్ చేస్తారు? సిద్దాపురానికి వెలుగోడు రిజర్వాయర్ నుంచి రావాలి ఇది వయా ఫారెస్టులో రావాలి. ఫారెస్టు డిపార్టుమెంటులో అనుమతులు తీసుకోడానికి ఎవరైనా ఒక అధికారిని మీరు నియమిస్తున్నారా? కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు పర్స్యూ చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. ఏమి చేయకుండా ఊరకే సమస్య సమస్య అంటే అసలు సమస్యకు అప్లై చేశారా? ప్రతిపాదన ఏమైనా పంపించారా? పంపించి వుంటే ఏ స్టేజీలో ఉన్నది. ఆ సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ ఎం . మారెప్ప: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. ఎత్తిపోతల పథకానికి వ్యవహారినికి వస్తే రాష్ట్ర ప్రభుత్వం, గవర్నమెంటు ఆఫ్ ఇండియా పర్మిషన్ ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పరంగా గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్ డిపార్టుమెంటు క్లియరెన్సు ఇవ్వవలసి వుంటుంది. ఫారెస్టు డిపార్టుమెంటు పరంగా అయితే కన్జర్వేషన్ యాక్టు 1980 ప్రకారంగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా పర్మిషన్ ఇవ్వవలసి వుంటుంది. పర్స్యూ చేస్తున్నాము, ఖచ్చితంగా తొందర్లో వచ్చే విధంగా ప్లాన్ చేస్తాము.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు న్యాయం చేస్తామంటున్నారు. సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్‌కు సంబంధించి ఫారెస్టు క్లియరెన్సు కోసం అప్లై చేశారా? లేదా? ఏమైన ప్రతిపాదనలు పంపించారా? లేదా? ఒక అధికారిని నియమిస్తారా? కంటిన్యూస్ దీనిని పర్స్యూ చేస్తే తప్ప పరిష్కారం కాదు. ఈ సమస్య 20 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో వున్నది. ఇక్కడ ఉన్న 11 గ్రామాల వారికి ఎటువంటి అవకాశం లేదు. సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్ వస్తేతప్పా లేక చెరువు నిండితే తప్ప బ్రతుకు గడవదు, వాళ్లు లేకపోతే ప్రక్కన ఫారెస్టు వున్నది ఫారెస్టు మీద బ్రతుకుతున్నారు. కనుక సమస్య పరిష్కారం కావాలంటే సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్ ఇవ్వాలి. మామూలుగా చెరువు నిండితే 10 వేల ఎకరాలకు నీరు వస్తుంది. కరెంటు చార్జీ ఏమి ఉండదు. ఎప్పుడు అయితే చెరువు డ్రై అవుతుందో అప్పుడు మాత్రమే నీరు లిఫ్టు చేయాల్సి వస్తుంది. చెలిమెళ్ల , లింగాల మీకు ఎటువంటి ప్రాబ్లమ్ లేదు. లింగాల, చెలిమెళ్ల ఫారెస్టు క్లియరెన్సు , హైడ్రోలాజికల్ క్లియరెన్సు అవసరం లేదు. ఎస్ఆర్ఎంటి తీసుకొనే వచ్చే దానికోసం సర్వేలో ఏమి తేలింది. ఎన్ని వేల ఎకరాలు పారుతుంది? సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్ మీద ప్రతిపాదనలు పంపించారు. ఎక్కడ ఉన్నాయి? ఎప్పటిలోపల క్లియర్ చేయగల్గుతారు? ప్రజలు నమ్ముకొని ఉన్నారు. ముఖ్యమంత్రిగారు లిఫ్టు ఇరిగేషన్ కోసం మంత్రిగారిని కేటాయించారు, ఇవి అన్ని సాధిస్తారని ఆశతో ప్రజలు ఎదురు చూస్తున్నారు. వారి నమ్మకాన్ని ఒమ్ము కాకుండా వుండాలంటే వెంటనే చర్యలు తీసుకొని ప్రత్యేక అధికారిని నియమిస్తారా?

శ్రీ ఎం . మారెప్ప : అధ్యక్షా, ఈ పథకాలు అన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల సాగు నీరు, త్రాగు నీరు నిల్చిపోయాయి. ఈ ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఐడిసి పరంగా సాధ్యమైనంత తొందర్లో మేము ఒక ప్రత్యేకమైన నిపుణులను ఆ యాక్టుకు సంబంధించిన వ్యవహారాన్ని తొందర్లో పర్మిషన్ తీసుకురావడానికి మేము చర్య తీసుకుంటాము.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, ఈ ఫారెస్టు క్లియరెన్సు కోసం ఒక మంచి అధికారిని నియమిస్తారా? లేదా? కంటిన్యూస్‌గా పర్స్యూ చేసి క్లియరెన్సు తీసుకోడానికి మేము ప్రయత్నం చేస్తాము అంటే , గత ప్రభుత్వం ఇలా చేసింది. We want one officer to be appointed to get the clearance, Sir. ఎంత వ్యయం అవుతుంది? ఎన్ని వేల ఎకరాలు పారించగల్గుతారు చెప్పకపోతే ఎట్లా?
ఉ.10.50

శ్రీ ఎమ్. మారెప్ప: అధ్యక్షా, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నటువంటి ఇటువంటి వాటి క్లియరెన్స్ కోసం ఎ.పి.ఎస్.ఐ.డి.సి.లోని ఒక ఆఫీసర్‌ను తొందరలోనే పంపటం జరుగుతుంది.

MR. SPEAKER: Short Notice Question No.89 (C) is postponed at the request of the member. Now, Short Notice Question No.86 (S), Minister for Technical Education.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## బాసరలో ఐ.ఐ.టి. మంజూరు

స్వల్పవ్యవధి ప్రశ్న సంఖ్య.260-బి (86-ఎస్)

సర్వశ్రీ వి. వెంకయ్య(సూర్యాపేట్), కె. వెంకటరెడ్డి(నల్గొండ), నోముల నరసింహయ్య, జె. రంగారెడ్డి(మిర్యాలగుడ), ఎం.అబ్దుల్ గఫూర్, ఎస్. రాజయ్య, టి. వీరభద్రం, పి.రామయ్య(గిద్దలూరు), ఎమ్. నరసింహ, కె. లక్ష్మణమూర్తి, కె. వెంకట నరసయ్య( మధిర)-గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఐ.ఐ.టి.లో చేరడానికి మన రాష్ట్రంనుండి అధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, మన రాష్ట్రంలో ఐ.ఐ.టి.లను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి సంబంధించి ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?
ఇ) ఆదిలాబాదు జిల్లా బాసరలో ఐ.ఐ.టి. నెలకొల్పడానికి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**సాంకేతిక విద్యాశాఖామంత్రి (శ్రీ నాయిని నరసింహారెడ్డి):**

అ) అవునండీ. ఐ.ఐ.టి.లలో చేరడానికి రాష్ట్రంనుండి అధికసంఖ్యలో విద్యార్థులు ఎంపికవుతున్నారు.
ఆ) అవునండీ.
ఇ) అవునండీ. ఈ ప్రతిపాదన కేంద్రప్రభుత్వంవద్ద పెండింగ్‌లో ఉన్నది.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో కనీసం 'అవును' అన్నందుకు ధన్యవాదాలు. పోయినసారి జీరో అవర్‌లో ఈ పరిస్థితి వచ్చినప్పుడు సభ మొత్తం ఒక కాన్‌సన్‌ట్రేషన్‌కు వచ్చి యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్‌చేయటం జరిగింది. అధికారులు సైక్లోస్టైలిక్‌గా సమాధానం పంపి మంత్రిగారిచేత చదివించటం అత్యంత బాధాకరంగా ఉంది.

ఇది కేంద్రప్రభుత్వంవద్ద పెండింగ్‌లో ఉందనే ఒక మాట చెప్పారు. అది ఏ స్టేజ్‌లో ఉంది? కేంద్రప్రభుత్వం అంటే అది ఎంత దూరంలో ఉంది? ఐ.ఐ.టి. ఎందుకు రాలేకపోయింది? ఇప్పుడు దానికి వచ్చిన హర్డిల్స్ ఏమిటి? ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో వెనుకబాటుతనానికి కారణం త్రాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం లేకపోవటం. ఇది వెనుకబడిన జిల్లాలకు సంబంధించిన విషయం. అక్కడ సుమారు 1092 ఎకరాల భూమిని ఇస్తామని చెప్పారు. రోడ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఏర్పాటుచేస్తున్నారు. వెనుకబడిన ప్రాంతంలో ఇంత భూమిని విద్యా రంగం కోసం కేటాయిస్తున్నప్పుడు దీనిని ఏర్పాటుచేయటంలో ప్రభుత్వానికి ఏ ఇబ్బంది వచ్చింది?

గతంలో అహోరాత్రులు పనిచేసిన పెద్దలు ఇప్పుడు లేరు. గతంలో వారందరూ రంకేసి కాలుదువ్వినంత పనిచేశారు. అది ఇప్పుడు ఎక్కడ ఉందో వారు చెప్పటంలేదు. అది ఇప్పుడు ఏ స్టేజ్‌లో ఉన్నది? దాని పరిస్థితి ఏమిటి? వస్తుందా, రాదా? ఈ విషయాలను క్లారిఫై చేయాలి. మన వద్దనుండి ఏటా 2000 మందికి పైచిలుకు ఐ.ఐ.టి.లకు వెళుతున్నారు. వెళ్లేవారిలో చాలామంది వ్యవసాయ కుటుంబంనుండి వచ్చిన వారు. అతి ధనవంతులే కాదు, మధ్యతరగతికి చెందిన మరియు క్రింది తరగతులకు చెందినవారి పిల్లలు కూడా ఉన్నారు. వీరు బయట రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవటంవల్ల ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురౌతున్నాయి. గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఇప్పుడైనా చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారా? కేంద్రప్రభుత్వం ఎంతో దూరంలో లేదు. గతంలో అన్ని పార్టీలు కలిసి ప్రత్యేకంగా ఒక రిజల్యూషన్ పాస్ చేశాయి. ఐ.ఐ.టి. కావాలని కోరటం జరిగింది. గతంలో ఒకసారి దేశం మొత్తంలో 5 ఐ.ఐ.టి.లు ఏర్పాటుచేయబోతున్నామని, బాసరలో కూడా ఒక ఐ.ఐ.టి. వస్తుందని ప్రధానమంత్రి ఎనౌన్స్ చేశారనే విషయం పత్రికల్లో చదవటం జరిగింది. జిల్లా కలెక్టర్‌గారు 1000 ఎకరాల ల్యాండ్ ఎక్వైర్ చేయటం కోసం సర్వేలు చేయించి రేటు ఫిక్స్ చేయటం జరిగింది. మంత్రిగారు దయచేసి దానిపై శ్రద్ధ వహించి ఒకసారి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ఐ.ఐ.టి.గురించి ప్రధానమంత్రిగారికి విన్నవించి ఈ సమస్య తీరుస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి: అధ్యక్షా, పెద్దలు నరసింహయ్యగారు చెప్పినట్లు దీనిపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను పురస్కరించుకుని కేంద్ర మానవ వనరులశాఖ ముఖ్యమంత్రిగారికి ఒక లేఖ వ్రాస్తూ ఐ.ఐ.టి.లు ప్రారంభించాలంటే అధిక పెట్టుబడులు అవసరం అవుతున్నాయి కాబట్టి ప్రస్తుతానికి దేశంలో క్రొత్త ఐ.ఐ.టి.లు నెలకొల్పటం లేదని తెలియచేయటం జరిగింది. క్రొత్త ఐ.ఐ.టి.లు ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిన పక్షంలో బాసరవద్ద ఐ.ఐ.టి. నెలకొల్పటానికి రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనమేరకు తగువిధంగా పరిశీలిస్తామని తెలియచేయటం జరిగింది. దాదాపు 1092 ఎకరాల భూమిని ఐ.ఐ.టి. కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్వైర్ చేయటానికి ప్రయత్నించింది. దాదాపు రూ.4.89 కోట్లు దీని కొరకు ఖర్చవుతుంది. అయితే కేంద్రప్రభుత్వంనుండి మనకు అనుమతి వచ్చిన తరువాత ఈ ల్యాండ్ ఎక్వైర్ చేస్తామని చెప్పటం జరిగింది. అది ఇప్పుడు పెండింగ్‌లో ఉన్నది. ఐ.ఐ.టి. స్థాపించటానికి దాదాపు రూ.100 కోట్లు కావాలి. ఇది చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం కాబట్టి కేంద్రప్రభుత్వం ప్రస్తుతానికి అనుమతి ఇవ్వటంలేదు. మరల ఎప్పుడైనా ఐ.ఐ.టి.లు స్థాపించాలనే ప్రపోజల్ వస్తే మనకు ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇస్తామని కేంద్రప్రభుత్వం చెప్పటం జరిగింది.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: సర్, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన సమాధానం 'ఆకుకు అందకుండా, పోకుకు పొందకుండా' ఉంది. ఆంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం ఇది. ఖరగ్‌పూర్ ఐ.ఐ.టి.కి వెళితే మెజారిటీ ఫ్యాకల్టీ మెంబర్స్ ఆంధ్రులే. చెన్నై ఐ.ఐ.టి.లో 60% నుండి 70% మంది స్టూడెంట్స్ మన వారే. విజ్ఞానవంతులైన మన పిల్లలకు ఇక్కడ అవకాశం లేకుండా అక్కడెక్కడకో పోవలసిన పరిస్థితి వస్తోంది. పోయిన సెంట్రల్ గవర్నమెంట్ ఇట్లా చెప్పింది. అట్లా చెప్పారు కాబట్టే ప్రజలు తరిమేశారు. ఇప్పుడు గవర్నమెంట్ మారింది. మంత్రిగారు అపోహల్లో ఉన్నారు. క్రొత్త ప్రభుత్వంవద్దకు ఒక టీమ్‌ను తీసుకుని వెళ్లండి. మేమూ వస్తాము. మా పార్లమెంట్ సభ్యులందరూ చెబుతాము. ఆంధ్ర రాష్ట్రానికి ఖచ్చితంగా ఐ.ఐ.టి. సాధించాలి. దానికి కార్యాచరణ ప్రణాళిక చెప్పండి.

శ్రీ జి. సాయన్న(సికింద్రాబాదు – కంటోన్మెంట్): అధ్యక్షా, ఐ.ఐ.టి. అనేది మన రాష్ట్రానికి సంబంధించిన ఒక గొప్ప విషయం. గతంలో ముఖ్యమంత్రిగారు దానిగురించి చాలా గట్టిగా ప్రయత్నించారు. ప్రయత్నించిన 5 నిమిషాల్లో ఏదైనా రాదు. దానిని చివరివరకు తీసుకెళ్లి చాలా కష్టపడ్డారు. రాష్ట్రప్రభుత్వం తరపున కావలసినంత చేశారు. ఐ.ఐ.టి. తీసుకురావటానికి అవసరమైన చర్యలు తీసుకోమని అసెంబ్లీలో అందరూ అన్నారు. ల్యాండ్ ఎక్వైర్ చేసే ప్రయత్నం జరిగింది. ఇప్పటి ఈ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని దానిని టేకప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నారాయణరావు(ముథోల్): అధ్యక్షా, ఐ.ఐ.టి.ల స్థాపన ఎక్కువ ఖర్చుతో కూడుకున్నదనే మాట వాస్తవం. సుమారు రూ.100 కోట్లు అవుతుంది. అయితే రిలయన్స్, ఇన్ఫోసిస్‌వంటి సంస్థలు అక్కడికి వచ్చి కొన్ని రీడింగ్ రూమ్స్ నిర్మించుకోవటం జరిగింది. వారిని కూడా ఇన్‌వాల్వ్ చేసి వారిచేత కూడా అక్కడి ఐ.ఐ.టి.లో పెట్టుబడులు పెట్టించే ప్రతిపాదనలు ఉన్నాయి. వారికి డబ్బు సమస్య లేదు. మంత్రిగారు దానిని మరలా పరిశీలించి వారిని ఇన్‌వాల్వ్ చేసేవిధంగా ప్రయత్నించాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరెడ్డి: సర్, ఆంధ్రప్రదేశ్‌లోనే సరస్వతీ నిలయంగా ఉన్న బాసరలో ఐ.ఐ.టి. నిర్మాణం కొరకు గతంలోనే తీర్మానం చేశాము. మన రాష్ట్రం నుండి ఎక్కువమంది విద్యార్థులు ఐ.ఐ.టి.లకు వెళుతున్నారు. ముఖ్యమంత్రిగారిద్వారా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఐ.ఐ.టి.ని మన రాష్ట్రంలో స్థాపించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రకరణ్‌రెడ్డి: అధ్యక్షా, సరస్వతీదేవి నిలయమైన బాసరలో గత ప్రభుత్వం ఐ.ఐ.టి. స్థాపనకొరకు అసెంబ్లీలో ఒక రిజల్యూషన్ పాస్‌చేయించి ఆఘమేఘాలపై ఐ.ఐ.టి. వస్తోందని చెప్పటం జరిగింది. కనీసం ఎకరం రూ.10,000 కూడా విలువ చేయని భూమిని రూ.5 లక్షలకు కొనుగోలు చేయటం జరిగింది. ప్రభుత్వం ల్యాండ్ ఎక్వైర్ చేసింది. ప్రజల్లో ఆశలు కల్పించినప్పటికీ ఐ.ఐ.టి.ని శాంక్షన్ చేయించలేకపోయారు. వెనుకబడిన జిల్లా మరియు ట్రైబల్ జిల్లా అయిన ఆదిలాబాద్ జిల్లాలో బాసర ఉన్నది. కనుక ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ప్రధానమంత్రితో మాట్లాడి దీనిని ఇక్కడకు తీసుకురావటానికి ప్రయత్నించాలి. పిల్లలు, తల్లిదండ్రులు ఎంతోమంది ఆశలు పెట్టుకుని ఉన్నారు. తప్పకుండా ప్రయత్నం చేసి ఈ సంవత్సరమైనా దీనిని నెలకొల్పటానికి కృషిచేయాలని కోరుతున్నాను.

ఉ.11.00

శ్రీ నాయిని నరసింహా రెడ్డిః అధ్యక్షా, గత ప్రభుత్వంలో కేంద్రానికి అభ్యర్థన పంపినప్పుడు దానికి ఎక్కువ ఖర్చవుతుంది కాబట్టి ప్రస్తుతం ఆ ప్రతిపాదన చేపట్టలేమని వీలైతే భవిష్యత్‌లో పరిశీలించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రస్తుతం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారిపోయాయి కాబట్టి దానిని పునః పరిశీలించవలసిందిగాప్రస్తుత ముఖ్యమంత్రి గారితో కేంద్రానికి ఒక లేఖ రాయించి మన రాష్ట్రంలో IIT ని తెప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్.నర్సింహయ్యః అధ్యక్షా, తెలంగాణాను భుజాన వేసుకుని మోసే పార్టీకి చెందిన మంత్రి గారికి తెలంగాణ ప్రాంతం విద్యాపరంగా వెనుకబడివున్న సంగతి తెలియదా? దాని కోసం వారు ఎటువంటి పరిస్థితుల్లోనైనా కృషి చేసి తీసుకురావలసిన అవసరముంది. గత ప్రభుత్వంలో రాలేదంటే అంతటితో వూరుకుంటారా? ఇప్పుడు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారిపోయాయి కాబట్టి ఇప్పుడు గట్టిగా కృషి చేస్తే వస్తుంది. అదేమైనా ఆకాశాన్ని కిందికి దించే ప్రయత్నమా? IITలో మన రాష్ట్రం నుండి ఏటా రెండు వేల మంది విద్యార్థులు సెలెక్ట్ అయి చదువుకునే పరిస్థితి వుంది. పాపం IIT రామయ్య గారు

దీని కోసమే కృషి చేస్తున్నారు. మన రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని అయినా IITని తప్పకుండా మన రాష్ట్రంలో తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. దీని కోసం తీవ్రంగా కృషి చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, కావాలంటే అసెంబ్లీ ద్వారా ఒక తీర్మానం చేద్దాము.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఇక్కడ గట్టిగా కేకలు వేస్తే రాదది. కావలసిన ప్రయత్నం చేస్తేనే IIT వస్తుంది. అందుకే ఇటీవల పార్లమెంటు సభ్యుల సమావేశంలో కూడా ఈ విషయాన్ని చర్చించడం జరిగింది. ప్రభుత్వం తప్పనిసరిగా IITని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ఎన్.నర్సింహయ్యః అధ్యక్షా, తెలంగాణా రాష్ట్ర సమితి అధ్యక్షులు అక్కడ ఢిల్లీలో పోర్ట్‌ఫోలియో లేని మంత్రిగా వున్నారు. ఆయనకు తెలంగాణా వెనుకబాటు తనం గురించి తెలియనిది కాదు. మరి ఆయన అక్కడ కూర్చొని ఏమి చేస్తున్నారు? ఈ విషయంలో ఆయన కేంద్ర ప్రభుత్వంతో ఒత్తిడి చేసి మన రాష్ట్రానికి IIT ని తీసుకురావలసిందిగా ఆ పార్టీకి చెందిన మంత్రి గారికి నేను మనవి చేస్తున్నాను.

MR.SPE4AKER: Short Notice Question No. 87-S is postponed at the request of the Member.

## నిజాం షుగర్ యూనిట్ల ప్రయివేటు యాజమాన్యం నియమాలను ఉల్లంఘించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.260-డి ( 81-T)

Sri C.Narsi Reddy (Maktal), S.Gangaram (Jukkal), S.Sudarshan Reddy (Bodhan), G,Chinna Reddy (Wanaparthi), T.Jeevan Reddy (Jagityala), J.Ratnakar Rao (Buggaram), A.Indrakaran Reddy, B.Govardhan (Banswada), P.Janardhan Reddy (Khairthabad), P.Shashidhar Reddy (Medak), Smt.Padma Devender Reddy (Ramayampet) - Will the MINISTER for Tourism and Sugar be pleased to state:

a) Whether the Government have received any complaints against the private management of Nizam Sugar Units allegingviolation of Joint Venture Agreement;
b) Whether it is a fact that the Government has approved the sale of assets of Bodhan Sugar Factory;
c) Whether it is also a fact that the NDSL has fradulently secured crop loans from commercial banks pledging the lands and crops of the frmers; and
d) If so, the details thereof and the action taken by the Government in this regard?

**MINISTER FOR TOURISM AND SUGAR( DR.J.GEETHA REDDY):**

a) Yes, Sir.
b) Yes, Sir.
c) No, Sir,
d) Does not arise.

శ్రీ సి.నర్సి రెడ్డిః   అధ్యక్షా, గౌరవనీయ మంత్రి గారు  ఉమ్మడి రంగం ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆరోపిస్తూనిజాం షుగర్ ఫ్యాక్టరీ యూనిట్ల ప్రైవేట్ యాజమాన్యంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయా, ఆ వివరాలేమిటని అడిగితే  దానికి ఎస్ అని జవాబు చెప్పారు కాని ఆవివరాలు తెలుపలేదు.  ఆ వివరాలు చెబుతారా? లేకపోతే కనీసం సభ టేబుల్పై అయినా వాటిని పెడతారా అని మంత్రి గారిని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ దాదాపు 70 సంవత్సరాల క్రితం  స్థాపించబడి ఎంతో పేరు మోసిన ఫ్యాక్టరీ . నిజామాబాదు జిల్లాలోని చెరకు రైతులకు ఎంతో సహాయపడుతున్న ఈ  ఫ్యాక్టరీని గతంలోనిజాం సర్కార్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫ్యాక్టరీ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకారిగా వుంటున్నది. ఇది లాభాలలో నడుస్తున్నప్పటికీ రెండు సంవత్సరాల క్రితం డెల్టా  షుగర్ మిల్స్ వారికి ప్రభుత్వం అప్పచెప్పడం  జరిగింది. దీనికి వారు నయాపైస కూడా ఇన్వెస్ట్మెంట్ చేయలేదు. ఎలాంటి బ్యాంకు  గ్యారంటీ ఇవ్వలేదు. ఎలాంటి పూచీ కూడా ఇవ్వనప్పటికీ అప్పటి ప్రభుత్వం ఉచితంగా ఈ ఫ్యాక్టరీని డెల్టా షుగర్ మిల్స్ వారికి అప్పజెప్పడం జరిగింది.పైగా 51 శాతం వాటా కూడా ఇవ్వడం జరిగింది. ఈ 51 శాతం వాటా ఎందుకు ఇచ్చారని నేను అడుగుతున్నాను. ఏలాంటి పూచీ కాని, బ్యాంకు గ్యారంటీ కాని, నయా పైస ఇన్వెస్ట్మెంట్ కానీ లేకుండాఉచితంగా 51 శాతం వాటా ఇవ్వడానికి కారణాలేమిటని నేను అడుగుతున్నాను. అలా ఎందుకు ఇచ్చారో చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

దానికి తోడుగా ఒక డిస్టిలరీ కూడా వుంది.ఆ డిస్టిలరీకి ప్రతి సంవత్సరం రెండు మూడు కోట్ల రూపాయల సంపాదన వస్తుంది. అంతే కాకుండా దానిలో ప్రతి రోజూ 32 వేల లీటర్ల ఆల్కహాల్ను ఉత్పత్తి చేసే సామర్థ్యం కూడా ఆ డిస్టిలరీకి వుంది. దాని వల్ల ఎప్పుడూ లాభాలు వస్తున్నాయి. లాభాలలో నడుస్తున్న ఆ సంస్థను ఉచితంగా డెల్టా షుగర్ మిల్స్కు ఇవ్వలసిన అవసరం ఏమి వచ్చింది? దానికి తోడు అక్కడ పని చేస్తున్న దాదాపు 835 వర్కర్లలో 500 మంది పర్మనెంట్ కార్మికులు. మిగతా 335 మంది కార్మికులు సీజనల్ కార్మికులు. ఆ ఫ్యాక్టరీని ఈ ప్రైవేట్ మేనేజ్మెంట్కు అప్పజెప్పిన తరువాత అందులో కేవలం 410 మంది కార్మికులను మాత్రమే తీసుకున్నారు. మిగతా 425 మంది కార్మికులను  తీసుకోలేదు. వారిని పక్కన పెట్టారు. వారు తీసుకోకుండా పక్కన పెట్టిన 425 మంది కార్మికులకు ప్రభుత్వం VRS కింద రు.110 కోట్ల రూపాయలు చెల్లించవలసివచ్చింది. ఆ కంపెనీ వారు ఈ కార్మికులను తీసుకోనందువల్ల వారికి చెల్లించడానికి రు.110 కోట్ల భారం ప్రభుత్వంపై పడింది. ఆ ఫ్యాక్టరీని ప్రైవేట్ మేనేజ్మెంట్కు  అప్పజెప్పడం వల్ల వారిపైన ఒక్క నయాపైస భారం  పడకుండా ఆ భారాన్ని ప్రభుత్వమే మోసిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇలా ఎందుకు చేయవలసివచ్చిందో దయచేసి చెప్పాలని కోరుతున్నాను. అక్కడి రైతులు ఈ ఫ్యాక్టరీ కొరకు చెరకు పంటను పండిస్తున్నారు. వారు అక్కడి లోకల్ బ్యాంకుల్లో అప్పు తీసుకుంటే ఆ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు హైదరాబాదులోని ICICI బ్యాంకులో ఆయా  రైతుల పేరిట బినామీ అప్పులు తీసుకొని వారి మీద భారం మోపిన విషయం వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. అది వాస్తవం కాదని చెప్పడానికి వీలు లేదు. ఎందుకంటే దానికి సంబంధించిన అధారం నా దగ్గరుంది. నేను దీని గురించి ఆబ్యాంకు వారికి లెటర్ రాయగా దానిపై ఎంక్వయిరీ కొనసాగిస్తున్నామనే మాట  బ్యాంకు వారు తెలియజేశారు. ఇకపోతే దాదాపు 200 ఎకరాలు ఫ్యాక్టరీ కింద వున్న భూమిని అమ్మివేసి ప్రభుత్వానికి దాదాపు రు.22 కోట్ల రూపాయల నష్టం కలిగించారు. మేనేజ్మెంట్ మారిన తరువాత ఇలా చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఎలా కూర్చుందో నాకు అర్థం కావడం లేదు. అలాగె ఆ ఫ్యాక్టరీలో scrap  ఎక్కువగా వుంటే దానిని తక్కువ ధరకే అమ్మి ఆ మేనేజ్మెంట్ వారు సొమ్ము చేసుకోవడం జరిగింది.

ఉ.11.10

అక్కడ వున్న  మూడు మెగావాట్ల జనరేటర్ను హనుమాన్ జంక్షన్లో వుండే ఫ్యాక్టరీకి తరలించారు.  వీళ్లకు మేనేజ్మెంట్ చేయమని అప్పజెపితే, జాయింట్ మేనేజ్మెంట్ అంటూనే ఇక్కడ వుండే రూ. 3కోట్ల విలువైన జనరేటర్ను  వాళ్ల ఫ్యాక్టరీకి తరలించినపుడు మన ప్రభుత్వం చూస్తూ కూర్చుంది.  ఎందుకలా చూస్తూ కూర్చుంది, కారణాలేమిటి?   అదే విధంగా అక్కడ 30 టన్నుల బాయిలర్ ఉండేది.  దాన్ని అక్కడ నుంచి ఊడదీసి వాళ్లు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంటే, ఆ విషయం  గురించి

నేను జీరో అవర్‌లో లేవనెత్తాను, మీకు కూడా ఆ విషయం గుర్తుండే ఉంటుంది. అప్పుడు మినిష్టర్‌గారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి వారు తీసుకపోకుండా ఆపారు. ఈ విధంగా జరుగుతుంటే ఎందుకు ప్రభుత్వం చూస్తూ కూర్చుంది? ఈ ఫ్యాక్టరీని ప్రైవేట్ మేనేజ్‌మెంటుకు అప్పజెప్పిన సమయంలో అప్పుడున్న ప్రతిపక్షనాయకులు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ఒక ఉత్తరం వ్రాశారు. ఇందులో చాలా అవకతవకలు జరుగుతున్నాయి, ఈ ఫ్యాక్టరీని ప్రైవేటు మేనేజ్‌మెంటుకు అప్పజెప్పడం న్యాయం కాదు, మీరు తప్పు చేస్తున్నారు, పొరపాటు చేస్తున్నారు అని ఇప్పుడు ముఖ్యమంత్రిగా వున్న వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ఆనాడే ప్రభుత్వానికి తెలిపారు. ప్రైవేటు మేనేజ్‌మెంటుతో ప్రభుత్వం చేసుకున్న ఈ తప్పుడు ఒప్పందాన్ని ఇప్పటికైనా రద్దు చేసి ఎవరెవరైతే పొరపాట్లు చేశారో, ఎవరి వల్లయితే ఇంత అన్యాయం జరిగిందో, వారి మీద తగిన చర్యలు తీసుకోవడానికి ఎంక్వైరీ చేయిస్తారా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సుదర్శన్ రెడ్డిః అధ్యక్షా, గత ప్రభుత్వంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీలో జరిగిన అవకతవకలను మీద్వారా ఈనాడున్న ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. గత ప్రభుత్వంలో లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ షుగర్ ఫ్యాక్టరీ లలో ఒకదాన్ని రూ. 20 కోట్లకు, ఇంకొక దాన్ని రూ. 18 కోట్లకు అమ్మిన తర్వాత అందులో పని చేసే మూడు వందల మంది వర్కర్స్ కు సంబంధించిన విఆర్ఎస్ విషయం ఆ మేనేజ్‌మెంటుకే ఇవ్వడం జరిగింది. ఎందుకంటే విఆర్ఎస్ క్రింద ఒక్కొక్కరికి రూ. 4 లక్షల చొప్పున మూడు వంల మందికి రూ. 12కోట్లు ఇవ్వవలసి వుంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆ రెండు ఫ్యాక్టరీల విషయంలో బాగా నిర్ణయించి వాటిని ప్రైవేటైజ్ చేయడం జరిగింది. మా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, మెట్‌పల్లి షుగర్ ఫ్యాక్టరీ, మెదక్ షుగర్ ఫ్యాక్టరీ ఈ మూడింటి విషయంలో ఆవిధంగా చేయకుండా స్విస్ ఛాలెంజ్ రూట్ టెండర్స్ అనే ఒక మంచి పేరు పెట్టారు. స్విస్ అనగానే నాకు స్విట్జర్లాండ్ బ్యాంక్ గుర్తుకు వస్తోంది. అది దృష్టిలో పెట్టుకునే ఆవిధంగా పేరు పెట్టారని అనుకుంటున్నాను. అధ్యక్షా, దీంట్లో జరిగిన అవకతవకలు అంతా ఇంతా కాదు. సుమారు రూ. 130 కోట్ల విలువ చేసే ఈ మూడు ఫ్యాక్టరీలను కేవలం రూ. 62 కోట్లకే ఇచ్చి, మేనేజ్‌మెంటు కోసం కేవలం రూ. 12కోట్ల వర్కింగ్ కేపిటల్‌ను తీసుకుని వాటిని అప్పజెప్పడం జరిగింది. ఆరోజు ఆ ఫ్యాక్టరీలలో పని చేసే 14 వందల మంది వర్కర్స్‌కు సంబంధించిన విఆర్ఎస్ విషయంలో వాళ్లను 360 కి తగ్గించి ఎవరైతే ఆ ఫ్యాక్టరీలను తీసుకున్నారో వాళ్లకు అవిషయం అప్పజెపితే, దానికి కూడా ఆ మేనేజ్‌మెంటు వాళ్లు ఒప్పుకోకుండా అందులో కేవలం 150 మందికే ఇవ్వడానికి అంగీకరించారు. మిగతా 200 మందికి గవర్నమెంటే డబ్బులు చెల్లించింది. ఆ రెండు వందల మంది విఆర్ఎస్ కు కనీసం రూ. 8కోట్లు అవుతుంది. ప్రభుత్వం మీద అంత భారం మోపిన వాళ్లకు ఫ్యాక్టరీలను ఇవ్వవలసిన అవసరం ఏముంది? అదే విధంగా ఈరోజు మేనేజ్‌మెంటు చేస్తున్న ఎన్‌డిఎస్ఎల్ వాళ్లు ఎంతకు దిగజారిపోతున్నారంటే, గవర్నమెంటును ఛీటింగ్ చేసిందే కాకుండా ఇంతకు ముందు నర్సిరెడ్డిగారు చెప్పినట్లు రైతులను కూడా మోసం చేస్తున్నారు. రైతుకు ఎనిమిది ఎకరాల ల్యాండు వుంటే, చాలీచాలని నీటితో కేవలం రెండు ఎకరాలలో షుగర్‌కేన్ పంట వేసుకుంటున్నాడు. అటువంటి ఎనిమిది మంది రైతుల దగ్గర మేనేజ్‌మెంటు వాళ్లు తమ ఫీల్డ్ ఆఫీసర్స్‌ను పంపించి, ఆ రైతుల సిగ్నేచర్స్ తీసుకుని వారి పేర హైదరాబాదులోని ఐసిఐసిఐ బ్యాంకులో లోన్లు తీశారు. రైతులు అక్కడ వున్న బ్రాంచులలో డబ్బులు తీసుకున్న తర్వాత మళ్లీ వారి పేరు మీద లోన్లు తీసుకోవడం అన్యాయం . దీనిపై విచారణ చేయాలి. ఫ్యాక్టరి భూముల సర్వే నెంబర్లతో సహా సమాచారం వుంది. ఈ భూములకు ఒకసారి కలెక్టర్ రేటు కట్టిన తర్వాత మళ్లీ జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో మరొక కమిటి వేసి దాన్ని రూ. 22 కోట్లకు తగ్గించారు. ఇటువంటి అవకతవకలు చాలా వున్నాయి.

మిస్టర్ స్పీకర్ ః ఆ ఇన్ఫర్మేషన్ మీరు పాస్ ఆన్ చేయండి.

శ్రీ సుదర్శన్ రెడ్డి ః అంత పెద్ద బాయిలర్‌ను ఏవిధంగా ఇచ్చారు వాళ్లకు . జాయింట్ ప్రాపర్టీని ఏవిధంగా ఇచ్చారు? గతంలో ముఖ్యమంత్రిగా వున్నపుడు చంద్రబాబు నాయుడు గారు మెదక్‌లో ఒకసారి పబ్లిక్ మీటింగులో ఏమి చెప్పారంటే, ఏదైతే ప్రైవేటైజ్ చేస్తున్నామో దాని విషయంలో యాభై శాతం గవర్నమెంటు షేర్, మిగతా యాభై శాతం ప్రైవేటు వాళ్లది ఉంటుందని

చెప్పారు. ఆవిధంగా 50 ః 50 వుంటే ప్రైవేటు వాళ్లది ఏమీ నడవదని ప్రభుత్వ షేర్ 49శాతం, ప్రైవేటు వాళ్ల షేర్ 51 శాతం చేశారు. ఆవిధంగా ఎందుకు పెట్టారంటే, మన ఇన్వాల్వ్‌మెంటు లేకుండా వాళ్లు ఏమి చేసినా చెల్లడానికి, ఫ్రాడ్ చేసినా చెల్లడానికి ఆవిధంగా చేశారు. ఇందులో చాలా అవకతవకలు జరిగాయి, అంత పెద్ద ప్రాపర్టీని కేవలం రూ. 12కోట్లకే ఇచ్చారు. కావున ఈ విషయంపై ఎంక్వైరీ చేయడానికి ఒక హౌస్ కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్‌గారి రిప్లైలో అన్నింటికీ కలిపి ఆన్సర్ చేస్తారు, దయచేసి సభ్యులు రిపీట్ చేయవద్దు .

శ్రీమతి జె. గీతారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు నర్సిరెడ్డిగారి నుంచి, చిన్నారెడ్డి, సుదర్శన్ రెడ్డి అలాగే ఎక్స్ ఎంపి నారాయణ రెడ్డి ల నుంచి కాంప్లెయింట్స్ వచ్చాయి. కాంప్లెయింట్స్ డీటెయిల్స్ ఏమంటే , డెల్టా పేపర్ మిల్స్ వాళ్లు without bank guarantee, without payment చేశారన్నారు. అది నిజమే సార్. Government went in for equity shares. అందులో 49% for NSL, 51% for DPM , ఈ రెండు కలిసి NDSL అనే ఒక జాయింట్ వెంచర్‌ను ఫార్మ్ చేయడం జరిగింది. ఈ షేర్స్ ఎందుకిలా ఇచ్చారని అడిగారు . They went in for Swiss Challenge అని చెప్పారు.

ఉ.11.20

ఇన్ఫర్మేషన్ అంతా.. The information that I have is that in February, 2001 advertisement was issued for sale of assets of seven sugar mills, i.e., Shakkarnagar Sugar Mills and distillery, Metpally Sugar Mill and distillelry, Pambodi Sugar Mill, Madhunagar Sugar Mill and HID Sugar Mill. మూడింటికి మంచి రెస్పాన్స్ రాలేదు. In regard to distillery in Shakkarnagar, there were two bids. రెండు బిడ్స్ వచ్చినా they were not accepted as the offers were not up to the expected price. అందుకని దీనిలో నాలుగింటికి జాయింట్ వెంచర్ తీసుకున్నారు. మూడింటిని అమ్మివేయడం జరిగింది. Unsolicited bidder ఒకరు జిఎల్. వారు వచ్చి ఒక జాయింట్ వెంచర్ ఫార్మ్ చేద్దామని బిడ్ ఇవ్వడం జరిగింది. This bid was submitted to the Implementation Secretariat. But again because he did not come through the regular advertisement process they could not entertain his bid. But taking his bid as a bench-mark they have gone ahead and re-advertised and re-tendered again. ఆ రీ టెండర్‌లో జెల్ అండ్ డెల్టా పేపర్ మిల్స్ వేయడం జరిగింది. ఆఫర్ డెల్టా పేపర్ మిల్ బాగుంటుందని, ఆ బేసిస్ మీద క్యాబినెట్ సబ్ కమిటీకి బిడ్స్ పంపించడం జరిగింది. క్యాబినెట్ సబ్‌కమిటీ అప్రూవ్ చేశారు. The Cabinet Sub-Committee met on 1st April, 2002. రెకమండేషన్స్ ఎవాల్యుయేట్ చేసి డెల్టా పేపర్ మీద బెస్ట్ ప్రపోజల్ అని చేయడం జరిగింది. It has been given to the Nizam Deccan Sugar Limited. It has been given on 49%:51% basis. వారు ఏమి అన్నారు అంటే డిస్టిలరీ 21 లీజ్ ఉందంటే అప్పుడు ఆ ప్రభుత్వంలో అమ్మడం జరిగిపోయింది. అన్యాయం జరిగిందంటే we will definitely take a review. 835 మంది వర్కర్స్ ఉన్నారు. 500 మంది పర్మినెంట్ ఉన్నారు. 335 మంది సీజనల్‌గా ఉన్నారు. యాన్యువల్లీ 4 02 మంది వర్కర్స్‌ను తీసుకోవడం జరిగింది. According to the right of the management, they have a right to choose employees acceptable to it out of the total employees available. That was a part of the agreement. ఇలాంటివి అన్నీ చూస్తే , వారు ఏమి చేశారంటే, 402 employees could be suitable for absorption out of 605 employees who have opted out were given V.R.S. అన్‌స్కిల్డ్ క్యాటగిరీ, సబ్‌స్టాన్షియల్‌గా హైగా ఉందని తక్కిన వారిని తీసుకోలేదు. V.R.S. was processed strictly as per the procedure in vogue. There was no complaint at all from the employees. This being the position there appears to be no violation or deviation by the purchaser. When it comes to V.R.S., the then Government decided that they have to pay all the liabilities including V.R.S. So as per the agreement Rs.110 crores were given by the then Government. Now coming to other aspect--ఫార్మర్స్ పేరు మీద బినామీ లోన్సు అని ఒక కంప్లైంట్ వచ్చింది.

/అంతరాయం/

నేను జవాబు చెప్పే వరకు కొంచెం ఓపిక పడితే బాగుంటుంది. N.D.S.L. was committed for securing benami loans to a tune of several crores కంప్లైంట్ వచ్చింది. This was enquired by Vigilance and Enforcement Department. They said that the allegations are not substantiated. వాళ్ల రిపోర్ట్ ఏమిటంటే..They said that the allegations are not substantiated. They are untrue అని వచ్చింది. Actual facts here according to the information that I have are that NDSL applied on behalf of the cane-growers to the ICICI. లోకల్ ఫార్మర్స్‌కు ఆల్‌రెడీ డ్యూస్ ఉన్నాయి. కాబట్టి లోకల్ బ్యాంక్స్ ముందుకు రాకపోతే తెలంగాణా ఏరియాలో బ్రాంచ్ లేదు. The company arranged payment through the NDSL to the farmers. So farmers were paid. The only thing I would like to bring to the notice of the House is that 1000 names of the farmers వాళ్లు పెడతారు. పాస్‌బుక్స్ ప్లెడ్జ్ చేయలేదు. All the names were listed and sent. Instead of giving to 1000 farmers they went ahead and distributed to 4000 farmers. So even though the Vigilance Department has said- బినామీ పేర్ల మీద లేదు. ప్లెడ్జ్ చేయలేదని వచ్చింది మాకు. జనరేటర్ గురించి చెప్పారు. దానిలో ఇక్కడ ఇన్ఫర్మేషన్ ప్రకారం it was ascertained from the NDSL that the purpose of optimising the machinery of 3 mw generator at Shakkarnagar was shifted to Hanuman Junction on lease basis duly following the company procedure on the information to Board. There is a Board. The officials of NSL and BE Department are members. వారి నుండి ఒకె తీసుకున్న తరువాత ఆ లీజుకు జనరేటర్‌ను షిఫ్ట్ చేయడం జరిగింది. The lease rentals are supposed to be paid by Delta Sugars to NSL from time to time. As far as boiler is concerned, the information given to me was that we have acted upon it and we have stopped that from happening, Sir. These are all the allegations from Narsi Reddy Garu. He said "Will you take action against the management?" I am putting all the information on the floor of the House. Depending on the discussions, we will see what has to be done.

శ్రీ బి.గోవర్ధన్ః అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీకి నేను కూడా గతంలో మజ్దూర్ యూనియన్ ప్రెసిడెంట్‌గా ఉన్నాను. కాని ఆ రోజు ఫ్యాక్టరీ పరిస్థితి, ఈ రోజు పరిస్థితి చూస్తే చాలా బాధగా ఉంది. కళ్ల ముందు తీసుకుపోతున్నారు. ఇప్పుడున్న యాజమాన్యం 51 శాతం వాళ్లకు ఉన్న హక్కును బట్టి, వాళ్లు ఏమి చేశారంటే, ఈ రోజు గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. టర్బైన్ తరలించి హనుమాన్ జంక్షన్‌కి ప్రయివేటు పార్టీకి తరలించారు. బోర్డు మీటింగ్‌లో పాస్ చేసిన తరువాత అనుమతించారు. ఆ ఫ్యాక్టరీ ఎవరిది? గవర్నమెంట్ ఫ్యాక్టరీని తరలించే అధికారం ఎవరికి ఉంది. వారి మీద ఎందుకు చర్య తీసుకోలేదు. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ఒకసారి ఏప్రిల్ 13, 2002లో ఈ ఫ్యాక్టరీలో జరుగుతున్న అవకతవకల గురించి చంద్రబాబు నాయుడుగారికి నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని దోచుకున్న దాని గురించి ఐదు పేజీల ఉత్తరం వ్రాశారు. ఆ పేజీలు ఎక్కడికి వెళ్లాయి? అప్పటి ముఖ్యమంత్రిగారికి ఇచ్చిన పిర్యాదు ఏమైంది? చెత్త బుట్టలో పారవేసినట్టున్నారు. మరల మే 23, 2002లో రాజశేఖర్ రెడ్డిగారు ఒక లెటర్ వ్రాయడం జరిగింది. అది కూడా పారవేశారు. నా అభ్యర్థన ఏమిటంటే గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి ఆరోపణలు మనం చేసినా ఆ ప్రభుత్వం కదల లేదు. ఇప్పుడు మనం అధికారంలోకి వచ్చాము. దాని మీద సభా సంఘం ద్వారా దర్యాప్తు చేస్తే టోటల్‌గా బయట పడుతుంది. దీనిలో కోట్ల రూపాయల కుంబకోణం జరిగింది.

ఉ.11.30

ఉదాహరణకు నిజాం షుగర్ ఫ్యాక్టరీ వాళ్లు ఒక రైతుకు ఒక ఎకరం భూమిని ఎనిమిది లక్షల రూపాయల చొప్పున వేలంలో అమ్మారు. గత ప్రభుత్వం అదే భూమిని ఇంప్లిమెంటేషన్ కమిటీ అని పేరు పెట్టి ఎన్నికలు అయ్యి, ఫలితాలు రాక ముందు ఈ మధ్య కాలంలో దాదాపు 172 ఎకరాల భూమిని అప్పనంగా ఇచ్చారు. వేలంలో ఎకరా 8 లక్షల రూపాయల చొప్పున రైతుకి అమ్మిన గత ప్రభుత్వం యాజమాన్యానికి ఎకరా భూమిని 57 వేల రూపాయల చొప్పున అమ్మింది. 57 వేల రూపాయలకు అమ్మడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా ప్రభుత్వమే భరించింది. ఎంత అన్యాయమంటే 178 ఎకరాల భూమి ఆక్షన్ పెడితే

గవర్నమెంట్‌కు కొన్ని కోట్ల రూపాయలు వస్తాయి. దానిలో ఎన్ని మతలబులు వున్నాయో అందరికీ తెలుసు. ఈ విధంగా దోచుకుతినే అధికారం వాళ్లకు ఎవరు ఇచ్చారు? తప్పనిసరిగా సభా సంఘం వెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీమతి యం. పద్మా దేవేందర్ రెడ్డి : అధ్యక్షా, మంబోజీపల్లి షుగర్ ఫ్యాక్టరీ పక్కనే బిస్లరీ వుంది. జాయింట్ వెంచర్ లేకుండా ఒక షుగర్ ఫ్యాక్టరీ అప్పుడే అమ్మివేయబడింది. అక్కడ బిస్లరీ మిగిలి పోయింది. దీనిని 11 కోట్ల రూపాయలకు మెక్‌డోవెల్ వారికి కోట్ చేయడం జరిగింది. టెండర్స్ పిలిచారు కాని పొసెషన్ తీసుకోలేదు. అదే విధంగా రెండవసారి కూడా 11 కోట్ల 20 లక్షలకు మరలా టెండర్లను పిలిచారు. వారు కూడా టెండర్లను ఫైనలైజ్ చేశారు కాని పొసెషన్ తీసుకోలేదు. గత ప్రభుత్వం చేసిన భారాన్ని మోసే విధంగా, వాళ్ల చేసిన మోసం, తప్పుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ఇప్పుడు నాలుగు కోట్ల రూపాయలకు కోట్ చేసి మరలా టెండర్లను కాల్‌ఫర్ చేస్తున్నారు. అక్కడ వి.ఆర్.యస్. తీసుకున్న వర్కర్స్‌ను వెనక్కు పిలిచి మరలా ఆ ఫ్యాక్టరీకి మొలాసిస్ వుందని చెప్పి ఆ బిస్లరీ ఫ్యాక్టరీని నడిపించడం జరిగింది. అక్కడ వున్న వర్కర్స్ 6 నెలల లోపల మొలాసిస్ ద్వారా రెండు కోట్లు ప్రత్యక్షంగా, రెండు కోట్లు పరోక్షంగా మొత్తం నాలుగు కోట్ల లాభాలు తెచ్చిపెట్టారు. మొన్న ముఖ్యమంత్రి గారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. కేవలం ఇ.టి.పి., లేదు అనే చిన్న కారణంతో అక్కడి ఫ్యాక్టరీకి మరలా టెండర్లను కాల్‌ఫర్ చేసే విషయం జరుగుతుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు వారు కూడా ఈ ఫ్యాక్టరీని ఇలాగే కంటిన్యూ చేద్దామని హామీ ఇచ్చారు. దీనిపై ఏ నిర్ణయం తీసుకున్నారో ఇంకా ప్రభుత్వం చెప్పలేదు. ఒకవేళ ప్రభుత్వం టెండర్లను కాల్‌ఫర్ చేసి ఇవ్వదలచుకుంటే లీజుకు ఇవ్వండి. మేము లాభాలు చూపెడతాం అంతే తప్ప దానిని ప్రైవేటీకరణ చేయవద్దు అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్థన రెడ్డి : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెలంగాణాలో చాలా ముఖ్యమైన ఫ్యాక్టరీ. ఇది ఆసియాలోనే చాలా పెద్ద ఫ్యాక్టరీ. మనం ఇండస్ట్రీస్‌ను పెట్టలేదు గాని అమ్మివేస్తూ పోయారు. మంత్రిగారు చెబుతూ ఫిబ్రవరి 2001లో పేపర్ యాడ్ ఇచ్చాము కాని అప్పుడు ఎవరూ రాలేదని చెప్పారు. గోల్డ్ స్పాట్ వాళ్ల మాత్రం ఒక ప్రపోజల్ ఇచ్చారు. ఈ గోల్డ్‌స్పాట్ వాళ్ల మధ్యలో ఎట్లా వచ్చారు? వాళ్ల బెంచ్ మారితే వాళ్లు ప్రపోజల్ ఎట్లా ఇస్తారు? వాళ్ల ప్రపోజల్ ఒక్కటే బెంచ్ మార్క్ చేసుకొని మిగతా వాళ్లకు పేపర్ యాడ్ ఇచ్చారు. దానిలో డెల్టా పేపరు వాళ్లని ఇంకొకరు వచ్చారని చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఇదంతా మొన్న జరిగిన ఐమ్యాక్స్ వలే వుందని చెబుతున్నాను. దీనిలో కోట్ల రూపాయల ముడుపులు తీసుకోవడం జరిగిందని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. భోధన్ ఫ్యాక్టరీలు నాలుగు వున్నాయి. బిస్లరీ ఫ్యాక్టరీ ఒకటి వుంది. కోట్ల రూపాయల విలువైనది. ఇప్పుడు ఏ విధంగానూ పేపర్ యాడ్ ఇవ్వలేదు. మేము ప్రపోజల్‌గా బెంచ్ మార్క్ తీసుకున్నాము. ఆ బెంచ్ మార్క్ కావాలంటే ఆయనకే ఇచ్చేస్తున్నారు. వాళ్ల అడిగినంత డబ్బు ఇస్తామన్నారా, ఇయ్యనన్నారా? మరలా వెళ్లి మార్క్ చేశారు. అదే బెంచ్ మార్క్ పెట్టి పేపర్లో యాడ్ ఇచ్చారు. డెల్టా వారికి ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఎంత పెట్టుబడి పెట్టారు? పైసా పెట్టుబడి పెట్టకుండా 51 శాతం షేర్ ఆయనకు ఇవ్వడం జరిగింది. 49 శాతం షేర్ గవర్నమెంట్ దగ్గర పెట్టుకొని ఎవరినైనా ఒక్క డైరెక్టర్‌ను పెట్టారా? హనుమాన్ జంక్షన్‌కు జనరేటర్ పోతుంది, లీజుకు ఇస్తామని చెప్పి అక్రమార్కులకు లీజుకు ఇచ్చారా? ఏ విధంగా ఇచ్చారు? గవర్నమెంట్‌కు వున్న 49 శాతం షేర్ సరిగా యుటిలైజ్ అవుతుందా, లేదా? అని ఒక్కరైనా గవర్నమెంట్ తరపు నుండి చూచారా? లేదని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో అధికారులకు కోట్లాది రూపాయల ముడుపులు ముట్టాయి. రాజకీయ నాయకులకు ముడుపులు ముట్టాయి. అప్పుడు వున్న ముఖ్యమంత్రికి కూడా ముడుపులు ముట్టాయి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : జనార్థన రెడ్డి గారూ, మినిష్టరు గారు జవాబు చెబుతారు. మీరు ప్రశ్నను అడిగి, పూర్తి చెయ్యండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వారిపై మేము రోజుకొక ఛార్జ్ పెడుతున్నామని వారు అనడం జరుగుతుంది. మేము పెట్టిన వాటిలో వాస్తవాలు వున్నాయి. ఈ సంవత్సరంలో రోజుకొకటి తీసుకున్నా వాళ్ల మీద అన్ని ఛార్జెస్ వున్నాయి. నేను ప్రూవ్ చెయ్యకపోతే రాజీనామా చేస్తాను. ఐమాక్స్ దానిలో గాని, దీనిలో గాని ప్రత్యక్షంగా వారికి ముడుపులు ముట్టాయి. దీని మీద హౌస్ కమిటీ వెయ్యండి. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు డబ్బులు ఇవ్వడం లేదు. ఇంత అన్యాయం జరుగుతుంది. షుగర్ ఫ్యాక్టరీలోని కార్మికులకు, రైతులకు అన్యాయం జరిగింది. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు. దీని మీద దయచేసి మీరు హౌస్ కమిటీ వెయ్యండి. ఈ ఛార్జెస్ అన్నిటినీ ప్రూవ్ చెయ్యాలి.

డా.జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో జరిగినటువంటి అనేక ఫ్రాడ్స్‌లో ఇదొక గొప్పదని మనవి చేస్తున్నాను. ఇది మదర్ ఆఫ్ ఫ్రాడ్ అని కూడా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. నాకంటె ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెలంగాణా ప్రాంతానికే ఒక తలమానికం. ఇటువంటి ఫ్యాక్టరీ ఆసియాలోనే అతి పెద్ద ఫ్యాక్టరీ. ఒకసారి గతాన్ని కూడా చూస్తే 1994 సంవత్సరం వరకు ఈ ఫ్యాక్టరీ లాభాలలో నడిచింది. 1995వ సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు ఈ ఫ్యాక్టరీ నష్టాలలో వుంది. ఈ ఫ్యాక్టరీ నష్టాలలో నడుస్తుందనే ఉద్దేశంతో ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వం నడపలేదు. దీనిని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచన, ప్రతిపాదనతో గత ప్రభుత్వం చేయడం జరిగింది. ఈ ఫ్యాక్టరీ నష్టాలలోకి వెళ్లడానికి కారణం ఎవరు? అని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం నియమించిన అధికారులు, ఉన్నతాధికారులు, ఐ.ఏ.యస్ అధికారులు వాళ్ల ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకోవడం వలన ఈ ఫ్యాక్టరీ పూర్తిగా నష్టాలలోకి పోయింది. ముఖ్యంగా బొబ్బిలిలో వున్న చక్కెర కర్మాగారం, సీతానగరంలో వున్న చక్కెర కర్మాగారం ఇవన్నీ నష్టాలలోకి వెళ్లాయి. వాటిని తీసుకువచ్చి నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అనుబంధం చేయడం జరుగుతుందనే మాట కూడా మీకు మనవి చేస్తున్నాను. అదే విధంగా గతంలో నాగార్జున సాగర్ డ్యాం దగ్గర వర్క్ షాపు వుంది. అందులో పనిచేసే వర్కర్స్‌కు పని అయిన తరువాత ఇక్కడ వున్న యాజమాన్యం దగ్గరకు తీసుకువచ్చారు. ఆ వర్కర్స్‌ని అందరినీ కూడా నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అనుబంధం చేయడం జరిగిందనే మాట కూడా మీకు మనవి చేస్తున్నాను.

ఉ.11.40

ఇలాంటి అనేక నిర్ణయాల వల్ల ఈ ఫ్యాక్టరీ నష్టాలపాలైంది. అలాంటి సంధర్భాలలో ఫ్యాక్టరీ యాజమాన్యం కేవలం ముప్పై కోట్ల రూపాయలు మాకు ఇవ్వండి, ఈ ఫ్యాక్టరీని రివైవ్ చేస్తామంటే, వాళ్ల మాట పెడ చెవిన పెట్టి నయా పైసా కూడా ఇవ్వకుండా ఫ్యాక్టరీకి మూడు వందల కోట్ల రూపాయల నష్టం వచ్చే మాదిరిగా చేశారు. ఈనాడు డెల్టా పేపర్ మిల్స్ ఆస్తిని జాయింట్ మేనేజ్‌మెంట్, జాయింట్ వెంచర్ పేరుతో 51శాతం షేర్స్ వాళ్లకు ఇచ్చి అప్పజెప్పడం జరిగింది. 2002 - 2003లో మీరు చేసింది తప్పు అన్ని ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు అప్పటి ముఖ్యమంత్రి గారికి అనేక ఉత్తరాలు రాసారు. ఈనాడు స్విస్ ఛాలెంజ్ అనే పేరుతో చెబుతున్నారు, అది శుద్ధ అబద్ధం. రాజశేఖర రెడ్డి గారు రాసిన ఉత్తరంలోనే ఉంది. స్విస్ ఛాలెంజ్ అనే పేరుతో మీరు దానిని అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు కదా, ఈ స్విస్ ఛాలెంజ్ ఎప్పుడు వర్తిస్తుందంటే " it will apply in exceptional cases where promoters approach the Government after spending substantive funds of their own and in innovative projects." ఒక్క నయా పైసా ఖర్చు పెట్టకుండా ఈనాడు స్విస్ ఛాలెంజ్ తరహాలో వారు ఇచ్చారనే మాట చెబితే ఎవరు నమ్మాలి? ఆనాడు అప్పటి ఫైనాన్స్ మినిస్టర్‌తో, ఇండస్ట్రీస్ మినిస్టర్‌తో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి వాళ్ల రికమండేషన్ ప్రకారం ఈ ఫాక్టరీని అప్పజెప్పడం జరిగింది. చాలా తప్పులు జరుగుతున్నాయి. కేవలం ల్యాండ్ డీలింగ్స్ వల్ల పొలం అమ్ముకోడం జరుగుతుంది. నిజం సుగర్ ఫ్యాక్టరీకి ఆనాడు నిజాం ప్రభువు సుగర్ ఫ్యాక్టరీ ఎల్లకాలం నడవాలని, సుగర్ కేన్ ఎప్పుడూ అందుబాటులో ఉండాలని 25 వేల ఎకరాలు ఈ ఫ్యాక్టరీకి కొని నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద అప్పజెప్పడం జరిగింది. అలాంటి పొలాలు, ఫ్యాక్టరీల స్థలాలు ఈనాడు అమ్మడం వల్ల మనకు ఎగ్జిస్టింగ్ రేట్స్ కన్నా దాదాపు వందా ఇరవై కోట్లు అండర్ వాల్యుయేషన్‌తో అమ్ముకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. అక్కడ పనిచేస్తున్నటువంటి 2400 ఉద్యోగస్తులలో 14 వందల మందికి వి.ఆర్.ఎస్ ఇస్తే ఆ వి.ఆర్.ఎస్‌కి కావలసిన 110 కోట్ల రూపాయలు ప్రభుత్వం భరించిందని

మనవి చేస్తున్నాను. అదే విధంగా పర్చేస్ టాక్స్‌కి సంబంధించి ఫ్యాక్టరీ దాదాపుగా ఏడు సంవత్సరాల నుండి 48 కోట్లు కట్టవలసి ఉంది. వాటిని ఈనాడు వేవ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇంకొక విచిత్రం ఏమిటంటే, ఈ యాజమాన్యం వారు టేకోవర్ చేసిన తరువాత 7 సంవత్సరాల వరకు సేల్స్ టాక్స్ లేదని ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఈనాడు ఆల్కహాల్ అమ్ముకుంటే నాలుగైదు కోట్లు వచ్చేటువంటి ఫ్యాక్టరీ అది అని మనవి చేస్తున్నాను. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది, చాలా పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారాయి. అందుకని ఈ ఒప్పందం రద్దు చేయమని కోరుతున్నాను. గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదే పదే తప్పు పట్టాము.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, గతంలో నిజాం ప్రభుత్వంలో ఉన్నప్పుడు రైతులందరికీ ముఖ్యంగా చెరుకు పండించే రైతులకు ఈ ఫ్యాకర్టీని పెట్టారు. మేము డైరెక్ట్‌గా మీ ద్వారా అడుగుతున్నాము. మెదక్‌లో మా దగ్గర నిజాం సుగర్ ఫ్యాక్టరీ ఎన్.డి.ఎస్.ఎల్ పేరు మీద నడుస్తుంది. ప్రతి పదిహేను రోజులకొకసారి చెరుకు బిల్లులు ఇస్తామన్నారు, ఇస్తున్నారా? చెరుకు రైతులకు సంబంధించి క్రాప్ లోన్స్ ఇస్తామన్నారు, ఇస్తున్నారా? ఏవి ఇవ్వకుండా యం.ఒ.యుకి సంబంధించి పూర్తిగా వయొలేషన్ చేసి ప్రధానంగా ఉన్నటువంటి అతి ఖరీదైన నిజాం సుగర్ ఫ్యాక్టరీని గత తెలుగుదేశం ప్రభుత్వం కొంతమందికి ముడుపులు ద్వారా అమ్మివేసిన వైనాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వం ప్రజలకు పారదర్శకత చూపిస్తామన్నారు. రైతులకు సంబంధించిన ఫ్యాక్టరీని ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు అమ్మేయడం పారదర్శకతా? మా దగ్గర డిస్టిలరీ ఫ్యాక్టరీ ఉంది. ఇ.టి.పి లేదని దానిని మూసి వెయ్యాలని ప్రతిపాదన ఉంది. కార్మికులకు కాకుండా ప్రభుత్వానికి శాలీనా డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా నాలుగు కోట్ల రూపాయలు లాభం వచ్చే దానిని తిరిగి ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన ఉంది. ఇందులో జరిగిన అవినీతి, అక్రమాల పై ఒక సభా సంఘం వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి : అధ్యక్షా, ఫ్యాక్టరీలో కరెంట్ సప్లై లేనప్పుడు 3 మె.వా స్టాండ్ బై జెనరేటర్ ద్వారా కరెంటు ఉత్పత్తి చేసి, ఫ్యాక్టరీ ఆగకుండా నడిపించాలనే ఉద్దేశ్యంతో ఈ జెనరేటర్‌ని లీజు పై ఇచ్చామని చెప్పడంలో ఇంప్లిమెంటేషన్, సెక్రటేరియేట్ వారితో కుమ్మక్కైనట్లు కనిపిస్తుంది. దానిని వెంటనే తెప్పించాలి. ముడుపులు ముట్టడం వల్ల ఈ అగ్రిమెంట్ జరిగింది. లేకపోతే జరగడానికి వీలు లేదు. అప్పుడు రాజశేఖర రెడ్డి గారు లీడర్ అఫ్ ది అపోజిషన్‌గా ఉన్నప్పుడు, అన్యాయం జరుగుతుంది, దీనిని ఆపండి అని లెటర్ రాసినా దానిని లెక్క చేయకుండా ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కి కోట్లాది రూపాయల ఆస్తిని వాళ్లకు అప్పజెప్పారంటే ఎంతవరకు న్యాయం? కాబట్టి వెంటనే ఆ అగ్రిమెంట్‌ని రద్దు చేసి జనరేటర్‌ని తిరిగి తెప్పించి అన్యాయాల మీద విచారణ చేయించడానికి హౌస్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను.

డా.ఎన్.జనార్థన రెడ్డి : అధ్యక్షా, గత ప్రభుత్వం ముడుపులు తీసుకుందని, గత ప్రభుత్వం అవనీతి చేసిందని మాట్లాడడం వాళ్లకు సహజమైపోయింది. గతంలో ముఖ్యమంత్రి గారు .......

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

సభను ఆర్డర్‌లో పెట్టండి. గౌరవ సభ్యులు నర్సిరెడ్డి గారు, పి. జనార్థన రెడ్డి గారు మంచి ప్రతిపాదని చేశారు. గతంలో ఉన్న ప్రతిపక్ష నాయకులు ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అగ్రిమెంట్ రద్దు చేస్తామంటే మేము కూడా సంతోషిస్తాం, అందుకు మాకు ఏ అభ్యంతరం లేదు. రద్దు చేయమనే మేము కూడా కోరుతున్నాం. గంగరాజు గారు మొన్న కోటి రూపాయలు ఉచిత విద్యుత్‌కి ఇచ్చామని చెబుతున్నారు. వారు ఎవరో మనకి తెలియని విషయం కాదు.

ఉ.11.50

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్యగారూ .....

(ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహయ్యః జనార్ధన రెడ్డిగారికి ఎప్పుడూ అల్లరి చెయ్యడమే. జనార్ధన రెడ్డిగారూ రెండు నిమిషాలు ఆగండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ః జనార్ధన రెడ్డిగారూ మీరు ప్రశ్నలు అడగాలి. డీవియేట్ కాకండి. చెప్పండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఆ నాడు 600 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని ఉంది. 600 మందికి ఉద్యోగ భద్రత ఉందా, లేదా చెప్పండి. 300 మందే పని చేస్తున్నారా? వయొలేషన్ చేస్తున్నప్పుడు రద్దు చెయ్యమనండి. రద్దు చేసి తిరిగి తీసుకోండి. రు. 300 కోట్లు డైరీ కోసం తెచ్చారు. సిక్ యూనిట్స్‌ను తీసుకోమని చెప్పండి. వాటిని పునరుద్ధరించమనండి. మాకేం అభ్యంతరం లేదు. దీనిని కూడా రద్దు చేస్తారా? సూటిగా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా ఇది చాలా సీరియెస్ విషయం. జనార్ధన రెడ్డిగారు ఇది రద్దు చేస్తారా, అది రద్దు చేస్తారా అంటున్నారు. '' మేము తినేది తిన్నాము, త్రాగేది త్రాగాము'' అంటారు. ...

(ఇంటరప్షన్స్)

''ఎస్. అదే మాట్లాడుతున్నాము మీ చక్కదనం గురించి''. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అపోజిషన్‌లో ఉండగా ఇచ్చారు. తమరూ ఉన్నారు. సుదర్శన రెడ్డిగారు ఉన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీకి పోయాము. ఆ ప్రాంతం సందర్శించాము. ఆందోళన చేశాము. ఎవరి వల్ల నష్టం వచ్చింది? ఎందుకు వచ్చింది? ఈ భూమికి సంబంధించి, వీరికి సంబంధించి, 9 ఎకరాల, 16 కుంటలు ఉంటే, గజానికి రు. 2 వేల నుండి రు. 3 వేల వరకూ అమ్ముతుంటే, ఎకరానికి రు. 1000కి అమ్మారు. వారి బాబుగారి ఎస్టేటా? ఇది ప్రజల సొమ్ము. ఎవరి కోసం అమ్మారు? ఏమనాలి? నా సబ్మిషన్ ఏమంటే నర్సిరెడ్డిగారు చెప్పినది, మన ముందు గల షుగర్ ఫ్యాక్టరీ, బోధన్ కానీ చాలా ఫ్యాక్టరీలున్నాయి. పాలేరు రైతులు వచ్చారు. రు. 1 కోటి చెల్లింపులు ఉన్నాయన్నారు. వారికి తెలియకుండా అమ్మారు. బాండ్స్ ఉన్నాయి. షేర్స్ ఉన్నాయి. వీరెవరండీ అమ్మడానికి? వారిని ఎన్నుకున్నది ఏది పడితే అది అమ్మడానికా? ఆ విధంగా అసెంబ్లీలో రెజల్యూషన్ చేశారా? నా రిక్వెస్ట్ ఏమంటే అప్రాప్రియేట్ అంశం. మన ప్రజల ఆస్థి పోతుంది. ప్రత్యేకంగా తెలంగాణా జిల్లాలకు సంబంధించినది. కంపెనీ పోయింది. ఆస్థులు పోతున్నాయి. దయచేసి హౌస్ కమిటీ వెయ్యండి. మా మిర్యాలగుడా ఉంది. ఉద్యోగులు అల్లాడుతున్నారు. వారిని బజారుపాలు చేశారు. నెల నెలా వారికి జీతాలు దొరుకుతున్నాయి. సంవత్సరానికి ఒకసారి తీసేస్తున్నారు. రైతులకు సంబంధించి కానీ, వీటి మీద హౌస్ కమీటి వెయ్యాలి. వివరాలు బయటకు తేవలసిన అవసరం ఉంది.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir,

تلگو دیشم کے دور میں تلنگانہ کے عوام کے ساتھ ناانصافی ہوئی ساتھ ہی تلنگانہ کے جتنے بھی انڈسٹریز تھے ' فیکٹریز تھے جو نظام سرکار کے دور میں بنائے گئے تھے اُن تمام کو بیچ دیا گیا اور یہ کہ صرف نظام فیکٹری ہی کے Four Units تھے ۔ انمیں کئی misappropriations ہوئے۔

Thirty tonnes of coal has been transferred, the market value of which is Rs.8-00 crores.

اور کئی چیزیں انہیں گئیں ہیں

The Managing Director, Nizam Sugar Factory Limited has not agreed for low valuation of the land cost. Inspite of that the then cabinet sub committee has over ruled him and agreed to bear Rs.13-00 crores loss in that deal. In another deal there is a loss of Rs.10-00 crores. When the house sites value is more than Rs.2000 per square yard, the then government sold out the precious land at Rs.425/- per square yard. The amazing thing is that the cabinet sub committee recommended for exemption of registration fee and the government incurred a loss of Rs.21-00 crores. Like this the factory incurred loss of more than Rs.33-00 crores. In addition to this, the then government has given away more than four thousand acres of precious land of telangana region. Through you, my request to the government is that a House Committee may be constituted so that we can look into all these irregularities.

శ్రీమతి జె. గీతారెడ్డిః అధ్యక్షా, ఈ విషయంలో గౌరవ సభ్యులంతా కూడా ప్రతి పార్టీ నుంచీ స్పందించారు. ముఖ్యంగా తెలంగాణాకు అన్యాయం జరిగిందని చెప్పడం జరిగింది. ఆంధ్ర ప్రాంతం వారు కూడా చెప్పారు. ఈ రకంగా అవకతవకలు జరిగాయని ప్రతి ఒక్కరూ స్పందించారు. వారి ఆవేదన అర్థం చేసుకున్నాను. నా వద్ద గల సమాచారం మేరకు జవాబు చెబుతాను. సంతృప్తిగా ఉన్నా, లేకపోయినా తరువాత చర్చించవచ్చు. గోవర్ధన్ గారు అడిగారు. How did they shift turbine? అన్నారు. ఇంతకు ముందే చెప్పాను. ఒక కమిటీ వేసి , బోర్డులో చర్చించిన తరువాత లీజ్ అని షిఫ్ట్ చేశారని చెప్పారు. తరువాత అప్పటి గవర్నమెంట్ ల్యాండ్ ఎకరానికి రు. 8 లక్షలు ఉంటే రు. 50 వేలకు అమ్మారని చెప్పారు. ఓవరాల్‌గా ల్యాండ్ విషయానికి వస్తే, ఆ రోజున జాయింట్ కలెక్టర్ ఒక కమిటీ వేశారు. ఆ కమిటీలో డిసైడ్ అయింది. రోడ్ సైడ్ ల్యాండ్స్‌కు ఎక్కువ రేటు ఉందని, ఇంటీరియర్‌గా ఉన్న వాటికి తక్కువగా ధర ఉందని కనుక ల్యాండ్ వేల్యూ వేరీ అవుతోందని, రు. 2.4 లక్షల నుంచి రు. 24.62 లక్షల వరకూ ఉందని, ఏవరేజ్‌గా తీసుకుని రు. 425 గజానికి అని వర్కవుట్ చేశారు జాయింట్ కలెక్టర్ కమిటీ. వారు ఇచ్చిన ధర మీదనే కొనుగోలు చెయ్యడం జరిగింది. ఆ సమాధానం నా వద్ద ఉంది. డిస్టిలరీస్ గురించి పద్మ గారు అడిగారు. దాని గురించి పూర్తిగా నిర్ణయం తీసుకోలేదు. రెవ్యూ జరుగుతోందని తెలియచేస్తున్నాను. ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ లేదు కనుక నిర్ణయం తీసుకోలేదు. పి. జనార్ధన రెడ్డిగారు చెప్పారు. ప్రాపర్‌గా అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇవ్వలేదన్నారు. మొదట్లోనే చెప్పాను. అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చారు. ఫిబ్రవరి, 2001లో ఇచ్చారు. ఇచ్చిన తరువాతనే గోల్డ్‌స్టోన్ ఎవరు, ఏ రకంగా ఎంటర్ అయ్యాడనేది వచ్చింది. అడ్వర్టయిజ్‌మెంట్ ద్వారా రాలేదు. He was an unsolicited bidder. ఓన్‌గా వచ్చారు. కాబట్టి అప్పుడు ఎంటర్‌టెయిన్ చెయ్యలేదు. ఆయన ఇచ్చిన ఆఫర్ హయ్యస్ట్ ఆఫర్. కనుక అది బెంచ్ మార్క్‌గా తీసుకుని, సెకెండ్ టైం టెండర్స్ కాల్‌ఫర్ చేసి తీసుకున్నారు. బిడ్స్ ప్రకారం చూస్తే, డెల్టా పేపర్ మిల్స్‌కు హయ్యస్ట్ బిడ్ వచ్చింది. అది కూడా క్యాబినెట్ సబ్ కమిటీకి రెఫర్ చేస్తే, డెసిషన్ తీసుకోవడం జరిగింది. డబ్బులు ఇవ్వలేదన్నారు. కరక్టే. డిబెంచర్స్, ఈక్విటీ షేర్స్, ప్రిఫరెన్షియల్ షేర్స్ ఇవే వర్కవుట్ అయ్యాయి. గవర్నమెంట్ ఈక్విటీ షేర్స్ 49 శాతం, ఎన్.డి.ఎస్.ఎల్‌కి 50 శాతం షేర్స్ ఉన్నాయి. చిన్నారెడ్డిగారు చెప్పారు. ఐ.ఎ.ఎస్ ఆఫీసర్ తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. దీని మీద ఇప్పుడు నేను చెప్పలేను. ఇప్పటి ముఖ్యమంత్రిగారు అప్పటి ముఖ్యమంత్రిగారికి లెటర్స్ వ్రాశారన్నారు. అది కరక్టే. ల్యాండ్ డీలింగ్స్‌లో అండర్ వేల్యూ చేశారన్నారు. జాయింట్ కలెక్టర్ కమిటీ వేసి చేశారని ఇప్పుడే చెప్పాను. సేల్స్‌ట్యాక్స్, పర్చేజ్ ట్యాక్స్ గురించి చిన్నారెడ్డిగారు చెప్పారు. 7 సంవత్సరాలు ట్యాక్స్ హాలిడే ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఇన్వెస్టిమెంట్స్ చేసేందుకు గాను ఇన్‌సెంటివ్స్ ఇచ్చారు. ఇది వాస్తవమే. ట్యాక్స్ హాలిడే ఇవ్వడం జరిగింది. శశిధర రెడ్డిగారు కూడా అదే అడిగారు. ట్రాన్స్‌పరెన్సీ కావాలని అందరూ అన్నారు. మంబూజిపల్లి డిస్టిలరీ గురించి మాట్లాడారు. నేను ఇందాక చెప్పాను. నర్సిరెడ్డి 3 మెగావాట్ల జనరేటర్ తీసుకువస్తారా అన్నారు. I am sure that it can be got back because it has been given on lease basis with the approval of the Board. As and when the requirement in the Hanuman Junction is over, I am sure we can get back it.

మ 12.00

నర్సింహయ్య గారు అన్నారు.  He has repeated the same thing. 9 ఎకరాల భూమి చౌకగా అమ్మేశారని, వర్కర్స్ అనెంప్లాయ్డ్ అవుతున్నారని, రోడ్డున పడుతున్నారని, ఎంప్లాయ్‌మెంట్ కావాలని అన్నారు.  ఒవైసీ గారు అలాగే చెప్పారు. తెలుగు దేశం గవర్నమెంటు వారు తెలంగాణాకు అన్యాయం చేశారని వారు కూడా అదే రిపీట్ చేశారు.  భూమి ఇంత చౌకగా అమ్మేశారని చెప్పి అందరూ హౌస్ కమిటీ కావాలని అన్నారు.  I would like to submit that we are repeatedly going in for House Committees. I have full information on hand and I can disclose the same. Alternatively, I can submit the same at your chambers, you may please call the Members, they can come and review. కాబట్టి మీ వద్ద అవన్నీ నేను పెడతాను.  First, we will review it in your chambers and can go through the details. After that you can take a decision. I leave it to your decision.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు చాలా క్లియర్‌గా చెప్పారు.  వారి దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్‌ని హౌస్‌కు ఫర్నిష్ చేశారు.  హౌస్ కమిటీ కావాలి అని మీరు డిమాండ్ చేస్తున్నారు.  గవర్నమెంట్ తరఫున వారు ఏమన్నారంటే -ఫర్దర్‌గా ఇంకా ఇన్‌ఫర్మేషన్ సేకరించి రిలవెంట్ ఇన్‌ఫర్మేషన్ అంతా స్పీకర్ గారి ఛాంబర్స్‌లో సంబంధించిన సభ్యులను, ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి ఆ తరువాత we can come to a conclusion.

డా. ఎన్. జనార్థన రెడ్డి:- హౌస్ కమిటీ వేయండి.

(అంతరాయం)

MR. SPEAKER: It is not proper.

శ్రీ పి. జనార్థన రెడ్డి:- అధ్యక్షా, వీరు చేసిన పాపాల మీద రోజుకో హౌస్ కమిటీ వేసినా సరిపోదు.  మొన్న కూడా ఐ-మాక్స్ విషయంలో చెప్పాను.  నేను మీ ద్వారా మనవి చేసేది ఎవరికైతే నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ అప్పచెప్పడం జరిగిందో గంగరాజుగారికి తెనాలిలో  గెస్ట్‌హౌస్‌కు మల్టీప్లెక్స్ థియేటర్ ఏదైనా ఇచ్చారా?

MR. SPEAKER: Please speak some thing relevent to this subject.

శ్రీ పి. జనార్థన రెడ్డి:- కోట్ల రూపాయలది ఫ్రీ కరెంటు ఇచ్చినది చెప్పడం జరిగింది.  క్యాబినెట్ సబ్ కమిటీలో మంత్రిగా ఉన్నవారు కాబట్టి వారికి తెలుసు కదా?  మల్టిప్లెక్స్ థియేటర్ ఇవ్వడం జరిగిందా?

MR. SPEAKER: I will find a decision.

శ్రీ పి. జనార్థన రెడ్డి:- ఇట్లా థియేటర్స్ ఎంతమందికి ఇచ్చారు?  వారు చేసిన పాపాలకు రోజుకో హౌస్ కమిటీ వేయాలి. వారు చెప్పడం జరిగింది. 51 శాతం షేర్ ఏ డబ్బు లేకుండా ఇవ్వడం జరిగింది అన్నారు.  అధ్యక్షా, మీరంటే నాకు గౌరవం ఉంది. మీ వద్ద వద్దు అని కాదు, మీ దగ్గర పెడితే మంచిదే.  కానీ ఇక్కడ ఈ సమస్య అది కాదు.  రైతులు, కార్మికులు బాధపడుతున్నారు.  కావున గవర్నమెంటు, ఫైనాన్షియల్ డిపార్టుమెంట్సు రాబడి కూడా పోతుంది.  కాబట్టి దీనికి హౌస్ కమిటీ వేయాలని మనవి చేస్తున్నాను.

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

MR. SPEAKER: It is not proper. The issue before the House is very clear.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, డిమాండ్ అందరి వైపు నుంచి వస్తే ఏదో వాసన వస్తున్నది. హౌస్ కమిటీ కావాలని అడుగుతున్నారు. అందరు అడిగింది అర్థం చేసుకున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి:– ఆ వాసన అంతా రోశయ్య గారికే వచ్చింది. ఎట్లా సర్? పెద్దలు ఇలా మాట్లాడుతుంటే?

(అంతరాయం)

MR. SPEAKER: The issue is very clear. What is your opinion?

డా. ఎన్. జనార్ధన రెడ్డి:– చాలా ఇదిగా మాట్లాడుతున్నారు. ఆ విధంగా బాగుండదు. మొత్తానికి వేసుకోమనండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి. Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వాసన అనే పదం అన్‌పార్లమెంటరీ కాదు. అయినా కూడా అది వారికి ఇష్టం లేకపోతే కంపు కొడుతోంది అందాము. నేను మీ ద్వారా ఒక్కటే అడుగుతున్నాను – మీరు ఇది రద్దు చేయండి, రద్దు చేయండి అని మూడు సార్లు అడిగారు. అంటే జరిగింది అంతా తప్పు, అక్రమం గా జరిగింది, దోపిడీ జరిగింది అని అంగీకరించి రద్దు చేయమని అంటున్నారు అంటే దానికి సమాధానం చెబితే గవర్నమెంటు ఏమి చేయాలో కూడా నేను సమాధానం చెబుతాను.

మిస్టర్ స్పీకర్:– జనార్ధన రెడ్డి గారూ, ఇప్పుడు మినిస్టర్ గారు -- the Minister is in the process of collecting some more information. I will call the Floor Leaders and the concerned Members.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డి:– సర్. మొట్టమొదట చాలా చతురతతో, వ్యంగ్యోక్తులతో మాట్లాడుతున్న రోశయ్య గారిని చూస్తూనే ఉన్నాము. ప్రతి దానికి సర్‌కాస్టిక్‌గా మాట్లాడి సభా సమయం అంతా వేస్ట్ చేస్తున్నది రోశయ్య గారు. సర్ ఇక్కడ మేము అడుగుతున్నది –

MR. SPEAKER: The issue is very clear.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:– దానిలో ఇక్కడ చిన్నారెడ్డి గారు రద్దు చేయమని అడిగారు. ఇది అంతా రద్దుల ప్రభుత్వం. ఎంక్వయిరీల ప్రభుత్వమే కదా సర్. ఇది తప్పించి ఇంకొకటి లేదు. 30 రోజులు చర్చించుకున్నాము. ఒక్కటైనా ప్రయోజనకరమైనవి మాట్లాడుకున్నామా?

(అంతరాయం)

సర్ ఒక్క నిముషం. ప్రతి దానికి అంటారు. మూడు వేల మంది బాల కార్మికుల గురించి హౌస్ కమిటీ వేయమంటే వేయరు. రోశయ్య గారికి అది కంపుగా అనిపించడం లేదు. వారి రక్తాన్ని పీల్చి పీడిస్తున్నారు. వారిపైన వేయరు. ఇది ఎట్లా సర్?

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా,

MR. SPEAKER: One minute. Let the government react.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, హౌస్ కమిటీ గురించి ఆలోచించి పెద్దలు రోశయ్య గారు మళ్లీ ఎందుకో వెనుకకు మళ్లారు. నేను అడిగేది ఆస్థులు గజానికి రెండు, మూడు వేలు ఉన్నదానిని ఎకరాకు రెండు, మూడు వేలకు అమ్మారు. అందుకని కోట్ల రూపాయల ఆస్థి అప్పనంగా పోయింది. ఇప్పుడు లేచి గొడవ చేస్తున్నారు. గతంలో ఒక సామెత ఉండేది – ఆంజనేయులు, ఆంజనేయులు అని పిలిస్తే వెంటనే లేచి వచ్చిన ఆంజనేయులు ఎందుకయ్యా? నా పేరు నీకు ఏమి ఎరుక అంటే – నీ చేష్టలను బట్టి తెలుస్తోంది నీవు ఆంజనేయులువి అని అన్న విధంగా ఉంది. ఇందులో ఎవరినీ నిందించవలసిన అవసరం లేదు. కోట్ల రూపాయల ఆస్థి. వట్టినే పోయింది. దీనికి తగు విధమైన విచారణ అవసరం. హౌస్ కమిటీ వేస్తే తప్పేమిటి?

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- ఈ ఆంజనేయులు గారు చాలా చక్కగా చెప్పారు. సామెతలు బాగా చెబుతారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారు ఫర్దర్‌గా ఇంకా ఇన్‌ఫర్మేషన్ తీసుకోవాలి అనే మాట అన్నారు. ఒక్క నిముషం మీరంతా కూర్చోండి. కాబట్టి మీ ఆందోళన దృష్టిలో ఉంచుకుని రిలవెంట్ పేపర్స్ అన్నీ కూడా స్పీకర్ గారి ముందు పెట్టి I will call the Floor Leaders and the concerned Members.

డా. జె. గీతా రెడ్డి:- సభ్యుల అందరి ఆవేదన, అన్ని కంప్లయింట్స్ పరిశీలిస్తాను. గవర్నమెంట్‌కి వదిలితే ఏమి న్యాయం చేయాలో, దాని లోతుపాతులకు వెళ్లి ఒక డెసిషన్ తీసుకుంటాను. We will go into the depth and inquire into all the irregularities and then we will take a decision.

MR. SPEAKER: Are you not going to place the records before the Speaker?

డా. జె. గీతా రెడ్డి:- దీని పైన ప్రభుత్వం ఇంకా ఫర్దర్‌గా పరిశీలించి -- they are not happy with the placing of information before the Speaker. You kindly leave it to the government. We are apprised of their problems and their feelings. We will go even further, we will inquire the matter ourselves and come back. మళ్లీ వారు వచ్చిన తరువాత అప్పుడు మనం నిర్ణయం తీసుకుందాము.

(అంతరాయం)

MR. SPEAKER: Please take your seats. It has to be concluded some where. The government has assured that they will cause further investigations and come back to the House in case of any need.

ఉ.12.10

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మేము కూడా హౌస్ కమిటీ డిమాండ్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి. నేను చెబుతాను. ఫర్దర్ యిన్ఫర్మేషన్ తెచ్చుకోవాలి. త్వరితంగా యిన్వెస్టిగేట్ చేయాలి. If there is any need, I will look into it. But, I have a suggestion that I will call for a meeting of the Floor Leaders. The Government has also made it clear that the relevant documents would be placed before the Chair.

(Interruptions)

The House is adjourned for ten minutes for Tea Break.

(The House then adjourned at 12.12 p.m. for ten minutes for Tea Break)

( టీ విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.40 గంటలకు ప్రారంభమైనది )

( శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు )

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి(తుంగతుర్తి) : అధ్యక్షా, హౌస్ కమిటీ వేయండి.

ఛైర్మన్: ఒక్క నిముషం, దయచేసి వినండి . **After consultation with the Floor Leaders, the Speaker has asked me to make an announcement for the constitution of the House Committee on "NDSL"**

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము – 1)

### ప్రకటన

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లెక్కల సమితి అధ్యక్షులు మరియు సభ్యుల జాబితా గురించి

CHAIRMAN: "I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the "Committee on Public Accounts" for the year 2004-05"

Sarva Sri Ch. Narsi Reddy, Chitturi Ravindra, Dronamraju Satyanarayana, Dr. G. Chinna reddy, Gudibandi Venkat Reddy , J. Rathnakar rao, Mandali Buddha Prasad, Mopidevi Venkata Ramana Rao, P. Ravindra Reddy, S. Gangaram, E. Rajender, D. Narendra Kumar, Yanamala ramakrishnudu, T. Veerabhadram and Chada Venkata Reddy

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri Y. Ramakrishnudu to be the Chairman of the Committee on Public Accounts.

### అంచనాల సమితి అధ్యక్షులు మరియు సభ్యుల జాబితా గురించి

"I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Estimates for the year 2004-05"

Sarva Sri B. Vedavyas, B. Srinivasa Reddy, Devineni Rajasekhar, K. Prabhakar Reddy, Maganti Venkateswara Rao, Podem Veeraiah, Sambani Chandrasekhar, Vanama Venkateswara rao, Yerneni Raja ramachander, D.Srinivasa Rao, Kommuri Pratap Reddy, Amarnath Reddy, Ch. Rajeswara Rao, Paturu Ramaiah and P. Shashidhar Reddy.

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri B. Vedavyas to be the Chairman of the Committee on Estimates.

### ప్రభుత్వ సంస్థల సమితి అధ్యక్షులు మరియు సభ్యుల జాబితా గురించి

"I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Public Undertakings for the year 2004-05"

Sarva Sri Anam Vivekananda Reddy, D. Sridhar Babu, Chanumolu Venkata Rao, C. Damodar rajanarasimha, Gali Muddu Krishnama Naidu, Katamreddy Vishnuvardhan Reddy, M. Maheedhar Reddy, N. Uttam Kumar Reddy, Thota Gopalakrishna, K. Lingaiah, G.S.S. Shivaji, K. Harishwar Reddy, P. Dora Babu, Puli Veeranna and Smt. Konda Surekhar

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri N. Uttam Kumar Reddy to be the Chairman of the Committee on Public Undertakings.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy in each of the Annual Statement of Accounts of Transmission Corporation of Andhra Pradesh Limited for the years 2000-2001; 2001-2002 and 2002-2003, in compliance witha Section 619-A (3) (b) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

### 2004, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్లు (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI J.C.DIWAKAR REDDY: Mr. Chairman, Sir, on behalf of the Minister for Rural Development, I beg to move:

"That the Andhara Pradesh Water, Land and Trees (Amendment) Bill, 2004 be introduced"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Water, Land and Trees (Amendment) Bill, 2004 be introduced"

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

## సంతాప తీర్మానము

చైర్మన్: '' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గంజి రామారావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ గంజి రామారావు గారు కృష్ణా జిల్లా గుడివాడ శాసనసభ నియోజకవర్గానికి 1952-55 మరియు 1962-67 సంవత్సరాలలలో శాసనసభ సభ్యునిగా ప్రాధాన్యత వహించారు. వీరు 1951 సంవత్సరంలో రెవిన్యూ యిన్స్పెక్టర్‌గా పనిచేశారు. వీరు వివిధ ఉద్యమాలు చేపట్టారు. ముఖ్యంగా రైతు కార్మికుల, బడుగు వర్గ మరియు అట్టడుగున వున్న వారి అభివృద్ధికి చాలా కృషి చేశారు. వీరు పలుమార్లు రాజకీయ ఖైదీగా జైలుపాలయ్యారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు అస్వస్థులుగా వుంటూ 2004 సంవత్సరం ఫిబ్రవరి 17వ తేదీన మరణించారు. వీరి వయస్సు 91 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలపాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిముషాలు మౌనం పాటించింది )

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మూడు రోజుల నుండి జీరో అవర్ లేదు. ఈ రోజన్నా జీరో అవర్ యివ్వండి.

చైర్మన్: స్పీకర్ గారి ఆదేశానుసారం జీరో అవర్ లేదు. స్పీకర్ గారు స్పెషల్ మెన్షన్‌కు మాత్రమే అవకాశం యివ్వమన్నారు.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను తమ ద్వారా ప్రస్థావించే అంశం వాసవి బ్యాంక్‌కు సంబంధించిన అంశం . వాసవి బ్యాంక్‌కు సంబంధించినంతవరకు ఇది గొప్ప నాటకం . ఉన్నవారికే అంతా వస్తుంది, లేనివారికి లేనేలేదు అన్నట్లుగా వుంది. వాసవి బ్యాంక్ పెద్దలు సర్వే నంబర్ 593/5, సర్వే నంబర్ 89/1 లో 7528 చదరపు గజాల భూమిని కొనుగోలు చేశారు. ఎవరు అంటే హైటెక్ బిల్డర్స్, సిల్వర్, డెక్కన్ టవర్స్, వీరంతా కలిసి కొన్నారు.
మ. 12.50

కాని కొన్నది రూ.4 కోట్లకి మాత్రమే. ఇదే భూమిని 1999లో ఇది వాళ్లు ఖరీదు చేసేనాటికి 2000 వ సం.లో రూ.22 కోట్ల వాల్యుయేషను చేసి, జాయింట్ రిజిస్ట్రేషనుతో ఉన్న డాక్యుమెంట్సు. దీనిని ఒక కొత్త డాక్యుమెంటుగా తయారు చేసుకుని మొత్తం 11 మంది బారోయర్సుగా తయారై ఈ బ్యాంకును కొల్లగొట్టారు. ఎంతో పెద్ద ఫ్రాడ్ ఇది. ఎలాగో బయటకు వచ్చింది. బైటకు వచ్చేక దాని మీద కేసు పెట్టాలని నిర్ణయించారు. నిర్ణయించేక అప్పుడున్న సిల్వర్‌ఓక్‌కు సంబంధించి మేనేజింగ్ డైరెక్టరును పెట్టుకుని, శశిధర రెడ్డిని పక్కన పెట్టి, మధుసూదన రెడ్డి పేరు మీద పెట్టారు. ఈ బ్యాంకును కొల్లగొట్టడానికి ఆడిన నాటకంలో ఇది ప్రధాన భాగం.

దీనిలో ఉన్న ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉంది. ఈ రోజు ఉన్న పరిస్థితులలో వాసవీ బ్యాంకుకి సంబంధించి అన్ని రకాలుగా ప్రజలను నాశనం చేయడమే కాకుండా అక్కడున్న అందరి ప్రజలనూ మోసం చేస్తోంది. ఇది ప్రజలను మోసం చేసి డబ్బు తీసుకుంది. దొంగలు బయట పడినా కేసులలో తప్పించుకుంటున్నారు. ఎం.డి. మాత్రం దొరకలేదు. ఎందుకు ప్రభుత్వం పక్కన పెట్టిందో అర్థం కావడం లేదు.

ఇంకో అంశం, వీళ్లకు సంబంధించి, మంది మెడలె అన్నట్లు, 3-9-02న ఈ సబ్ కమిటీ లోన్ ఫర్ రెవ్యూ అని రిజర్వేషను బయట పెట్టింది. దీనిలో 16 మందికి వన్ టైం సెటిల్మెంట్ కోసం ఇచ్చింది. దీనికి సంబంధించినంత వరకూ మొత్తం 16 మంది అని నిర్ధారించింది. దీనిలో పద్మావతీ డీలర్సు వన్ టైం సెటిల్మెంటులో ఉన్నారు. దీనికి సంబంధించి రూ.23 లక్షలు పే చేసినప్పటికీ, ఆయన తీసుకున్నది రూ.12 లక్షలైతే, అంతకు ముందు తీసుకున్న రూ.8 లక్షలు కలిపి రూ.23 లక్షలు పే చేశారు. మొత్తం రూ.31 లక్షలు పే చేశారు. అయినప్పటికీ అందరికీ ఇచ్చి, ఈయన ఒక్క డాక్యుమెంటూ ఆపేశారు. పైగా ఇప్పుడు దీనిని ఆక్షను పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. కోఆపరేటివ్ మంత్రి గారు స్పందించవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారి దృష్టికి ఇంతకుముందు తెచ్చాను. దీనిలో ఏ రకంగా అయినా ఈ వాసవీ బ్యాంకుకు సంబంధించి, ప్రజలను దోచుకోవడమే కాకుండా, డబ్బును రాబట్టడానికి బారోయర్సును అన్ని రకాలుగా కిరాతకమైన పద్ధతులలో ప్రజలను హింసిస్తోంది. దీని మీద ఎవరూ వినిపించుకోవడం లేదు. ఇది పబ్లిక్ మనీ అండీ. ఎవరి స్వంత మనీ కాదు. దీనిని నాశనం చేశారు. ఇప్పుడు డబ్బులు కట్టిన వారిని కూడా హెరాస్ చేస్తూ, ఆక్షను పెట్టడం ఎంతవరకూ న్యాయం? ఈ నెల 30 న ఆక్షను ఉంది. రూ.12 లక్షలు తీసుకుని రూ.30

లక్షలు కట్టేరు. వారు మాత్రం అన్ని కేసులలో తప్పించుకున్నారు. ఆ బ్యాంకును కైమా కొట్టి మేశారు. అక్రమంగా డబ్బు తీసుకున్న వారి మీద చర్యలు తీసుకోవాలి.

శ్రీమతి జె. గీతారెడ్డి : నోట్ చేసుకున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : దగాని అరికట్టాలి. క్రిమినల్ కేసులు తప్పుడు కేసులు పెట్టారు. పెన్ను కూడా తీయకుండా నోట్ చేసుకున్నా నంటున్నారు మంత్రి గారు.

Dr. (Smt.) J.GEETA REDDY: Rotation can also be done. వాసవీ బ్యాంకు గురించి వారు చెప్పారు. ప్రాపర్టీని ఆక్షను చేయవద్దని అన్నారు.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, వాసవీ బ్యాంకు ప్రాపర్టీని ఆక్షను పెట్టమనడం లేదు తల్లీ. పద్మావతీ ట్రేడర్సుకి సంబంధించి రూ.12 లక్షలు మాత్రమే తీసుకుని, రూ.31 లక్షలు కట్టారు. వన్ టైం సెటిల్మెంటులో 15 మంది ఉన్నారు. డాక్యుమెంట్సు రిలీజు చేశారు. రెవ్యూకి సంబంధించి వన్‌టైం సెటిల్మెంటు కమిటీ ఉంది. అయినప్పటికీ, వారికి లంచం ఇవ్వనందుకు మళ్లీ 30వ తేదీన ప్లీడరుకు సంబంధించి మళ్లీ హెరాస్ పెడుతున్నారు. దయచేసి, ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించకపోతే ప్రజలకు ఎవరు దిక్కు? మినిస్టరు గారు ఫాలో కాలేదు. కోఆపరేటివ్ మంత్రి గారు ఫాలో కావాలి. ఇది ఎక్కడో ఆగేట్టు లేదు. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారిని కోరేది, ఇప్పుడున్న పరిస్థితులలో అన్ని రకాలుగా నాశనం కావడానికి ఉన్న వాటిలో ప్రధానమైనది వాసవీ బ్యాంకు. ఇప్పుడే చెప్పాము. ఈ రకంగా ఆక్షను పెట్టడం ఆపి, ఆ డాక్యుమెంట్సు ఇవ్వాలి. వారి మీద యాక్షను తీసుకోవాలి. మాది అరణ్య రోదన అయితే ఎట్లా?

డా. (శ్రీమతి) జె. గీతారెడ్డి : సంబంధిత మంత్రి గారికి అందజేస్తాను. వాసవీ బ్యాంకు ఆక్షను ఆపమంటున్నారు.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం): అధ్యక్షా, ఇది మెడికల్ అండ్ హెల్తుకి సంబంధించింది. రాష్ట్రంలో విష జ్వరాలు ప్రజలను వణికిస్తున్నాయి. ఈరోజు వర్షాలు పడుతున్నాయి. పడటంతో ఆ ప్రాంతంలో దోమలు, పురుగులు వల్ల విష జ్వరాలు పెరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో కొత్తపట్నం మండలంలో కె. పాలెం అనే ఒక్క గ్రామంలో వెయ్యి మందికి విష జ్వరాలు వచ్చాయి. ఈ జ్వరాలకు మందులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. అలాగే డెంగూ అనే కొత్త వ్యాధి వచ్చింది. దాని వల్ల 24 గంటలలో జ్వరాలు, ఒళ్లు నొప్పులు వచ్చి 48 గంటలలో మనిషి మరణించే పరిస్థితి ఉంది. అదే విధంగా కొత్త జ్వరాలు కాబట్టి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఒక్క ప్రకాశం జిల్లాయే కాదు, ఖమ్మం, కరీంనగర్, విశాఖపట్నం, పాడేరు, అనంతగిరి, చింతపల్లి, సీతంపేట, పార్వతీపురం వంటి ప్రాంతాలలో ఈ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయి. మందులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వంలో మందుల కొరత ఉంది. ఎక్కువ మందులు ఎ.ఎన్.ఎం.లకు పంపించి, ఇమీడియెట్‌గా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.

శ్రీ ఎం. హనుమంతరావు (మంగళగిరి): అధ్యక్షా, ఇది చేనేత పరిశ్రమకు సంబంధించింది. ఈ రాష్ట్రంలో 3 లక్షల 50 వేల చేనేత మగ్గాలు నడుస్తున్నాయి. అయితే, డైరెక్టుగా కాని, ఇండైరెక్టు గా కాని దాదాపు 20 లక్షల మంది ఈ చేనేత పరిశ్రమ మీద జీవిస్తున్న వాళ్లున్నారు. అయితే గతంలో కేంద్ర ప్రభుత్వం 9.2 శాతం ఎక్సైజు డ్యూటీ వేసి, పరిశ్రమను పూర్తిగా ధ్వంసం

చేసిన పరిస్థితి ఉందని గతంలో చాలాసార్లు ఈ శాసనసభ దృష్టికి తేవడం జరిగింది. అయినప్పటికీ ఏ కార్మికుడికి గాని, చేనేత పరిశ్రమకు గాని ఏ రకమైన న్యాయం జరగలేదు గతంలో.

ము 1 .00

అయితే, వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా రైతులకు, చేనేత పారిశ్రామికులకు న్యాయం జరగాలనే ఆలోచనతో ఆయన మొట్టమొదట రైతులకు విద్యుత్ చార్జీలు తగ్గించడం, వారి బకాయిలను పూర్తిగా రద్దుచేయడం, చనిపోయిన వారికి ప్యాకేజ్ ప్రకటించి వారందరీ న్యాయం జరిగేవిధంగా చేశారు . చేనేత పారిశ్రామికులకు కేంద్రప్రభుత్వం వేసిన ఎక్సైజ్ డ్యూటీ రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో తగ్గించడం జరిగింది . రాష్ట్రంలో ఉండే చేనేత కార్మికులు, పరిశ్రమల వారు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు . ఈ పరిశ్రమ కార్మికుడికి చాలా న్యాయం జరగాల్సిన అవసరం ఉంది . పరిశ్రమ చాలా కష్టాలలో ఉంది . పారిశ్రామికుడికి చేయడానికి పని దొరకడంలేదు . వారి ఆదాయం చూసినా కూడా మార్కెట్లో చాలా ఇబ్బందులకు గురౌతున్నారు . ప్రైవేటురంగంలో నిల్వ వున్న బట్టను కూడా కొనుగోలుచేయాలి . మొట్టమొదటగా ఈ పరిశ్రమ నిలవాలి అంటే, 11 రకాల రిజర్వేషన్స్ అమలుచేయాల్సిన అవసరం ఉంది . చేనేతకు సంబంధించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సరిపోయే పరిస్థితి లేదు . కాబట్టి మన స్టేట్ గవర్నమెంట్ తరఫున విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఈ 11 రకాలు ఖచ్చితంగా అమలుజరిగేవిధంగా చూడాలనేది ఒకటి . తరువాత చేనేత పారిశ్రామికులకు న్యాయం జరగాలి అనుకున్నప్పుడు వారికి నూలుమీద తయారయే బట్ట మీద 10 శాతం కేంద్రప్రభుత్వం ఇచ్చే రిబేట్ కాకుండా నూలుమీద 10 శాతం రిబేట్ కలుగజేస్తే పరిశ్రమ మనుగడ చాలా చక్కగా జరిగే పరిస్థితి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . ఆప్కోను కంటిన్యూ చేయాలి . గతంలో చాలా షోరూంలను అమ్ముకోవడం జరిగింది . సర్వీసు సెంటర్లను కూడా గతంలో అమ్ముకున్నారు . ఈ పారిశ్రామికులకు ఏర్పాటుచేసిన ఆప్కో షోరూంలను అమ్మి వారికి మనుగడ లేకుండా చేసిన పరిస్థితిలో ఈనాడు చాలా ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితులను కలుగజేసిన విషయం ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను . తప్పనిసరిగా, సొసైటీలలోను, ప్రైవేటు రంగంలోనూ ఉన్న నిల్వను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందనే విషయం ఈ సందర్భంగా మనవిచేస్తూ, అలాగే పవర్‌లూమ్స్ మీద కరంటుకు ఏ విధంగా సబ్సిడీ ఇచ్చారో, చేనేత మగ్గాలకు కూడా అదేవిధంగా ఇవ్వాల్సి ఉంటుందని మనవిచేస్తున్నాను . చేనేత కార్మికుడు ఈ నాడు దుర్భరమైన పరిస్థితిలో ఉన్నాడు . సరైన వైద్య సదుపాయం లేదు, జీవించడానికి పని లేదు . వారికి న్యాయం చేయాలంటే రాజశేఖర రెడ్డిగారు రోశయ్యగారి అధ్యక్షతన కమిటీ ఏర్పాటుచేశారు . ఈ కమిటీ సరైన పద్ధతిలో కార్మికులందరినీ పరిచయం చేసుకుని, పరిశ్రమకు ఏ విధంగా న్యాయం చేయాలనేది ఆలోచించాలి . ఈ రెండింటిని సమన్వయం చేసి మంచి పద్ధతిలో కమిటీ మంచి నిర్ణయాలు తీసుకుని, భవిష్యత్తులో చేనేత పరిశ్రమకు, కార్మికులకు న్యాయం జరిగేవిధంగా ప్రభుత్వం చూడాలని నేను ఈ సభకు మనవిచేస్తున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము . తగినచర్య తీసుకుంటాము .

SRI AKBARUDDIN OWAISI: Sir,on Sunday, the 25th July, 2004, cricket match betting ring was busted by the City Police where lots of computers, telephone equipment alongwith cash and cell phones were seized. Sir, I appreciate the good work done by the city police. But the arrests that were made are only a tip of the ice berg. According to some police experts, more than Rs.10 crores illegal betting took place in a match against India and Sri Lanka yesterday. Previously, two days back, when we had a match of India and Pakistan, an illegal betting of more than Rs.15 crores took place in the city of Hyderabad. While I appreciate the arrests of such criminals, I was surprised to know as to why the police did not arrest the big fish and why he was allowed to go scotfree. Even for yesterday's match also, there was a betting of crores of rupees. I would like to point out that because of this gambling, the livelihood of thousands of innocent people is being destroyed. Because of the lacunae in the laws pertaining to gambling, these criminals are coming out very easily and are running their illegal gambling

centres in twin cities. These people should be arrested by the city police. My demand through you to the Government is to amend the existing law and see that people who are indulging in bettings during the cricket matches and who are running illegal gambling centres are punished. As a first step, the Police Commissioner should use his magisterial powers in sending all these culprits outside Hyderabad in a Tadi Par order. This has to be done. Sir, the gambling centres, like the one in Musheerabad which was raided yesterday is paying a rent of Rs.10,000/- per day to the owner of the premises. Every detail with regard to illegal betting as to where it is happening, how it is happening and also as to who is operating this, every detail is known to the police. In spite of that, the police is quiet, probably because if there is more and more betting, they will get more and more percentage. They are getting their due share. In yesterday's papers also, all the details pertaining to the recovery of Rs.3.6 lakh and seizure of colour televisions etc. have come up. Speaker Sir, It is very bad. In spite of knowing all the details, the police are not acting upon and stopping the illegal activities. Speaker Sir, not only this, two days back, I have raised the issue of satta, matka. Sir, in the Old City, Bhavani Nagar, Talabkatta, Dabirpura areas, the D.C.P. has taken action. I am very thankful to him. But the other officers are saying "Let the Assembly Session finish. You can again start your satta, matka and other gambling activities." Speaker Sir, this satta is really ruining the small children. Mothers working as servant maids swap the houses. They clean the houses and they earn some money. They prepare the breakfast for their children, prepare the books and bags for their children and they give one rupee to their children while going to school. But the children instead of going to schools are playing satta. The Government has to think over this matter very seriously. Sir, it is unfortunate that in spite of the fact that the police are aware of every detail, they are not acting upon. Therefore, through you, I request the Government to make some strong gambling Acts to stop this and also to take severe action against those people involved in gambling and see that all the culprits be sent tadi par by using the Magisterial power.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రికి తెలిపి యాక్షన్ తీసుకుంటాము .

మ.1.10

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు)ః అధ్యక్షా, ఈ స్పెషల్ మెన్షన్ ద్వారా మా కాన్‌స్టిట్యుఎన్సీకి సంబంధించిన విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. నిన్నా, మొన్నా, ఇరిగేషన్ డిమాండ్ మీద మాట్లాడే అవకాశం దొరికితే మా ప్రాంతంలో వుండే వనరుల గురించి మెన్షన్ చేద్దామని అనుకున్నాను.

మా నియోజక వర్గంలో మెజారిటీ ప్రాంతం అటవీ ప్రాంతం. అక్కడ వుండే జనాభా అంతా గిరిజనులు. వారికి వైద్య సదుపాయం లేదు. వైద్య సదుపాయానికి సంబంధించి ఎన్నోసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలను ఇస్తూ వస్తున్నాము కాని దానికి పరిష్కార మార్గాలను ప్రభుత్వం చూడడం లేదు. గుండాల, బయ్యారం, వేగిపల్లి, ఇల్లెందు మండల ప్రాంతాలలో వున్న అటవీ ప్రాంతాలలో వున్న ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే ఇరిగేషన్‌కు సంబంధించి, మా ప్రాంతాన్ని చాలా చిన్న చూపు చూడడం జరుగుతోంది. చిన్న చిన్న కుంటలకు సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు చేయడం జరుగుతోంది కాని ఎక్కువగా, ఉపయోగకరంగా వున్న వనరుల విషయంలో ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కనీసం ప్రభుత్వం వాటిని మన డిమాండ్స్‌లో చేర్చినట్లుగా లేదు. పినబాక మండలంలో పులుసువంక పెద్దవాగు అనే ప్రాజక్ట్‌కు సంబంధించి, దాని ప్రాసెస్ అంతా పూర్తవుతోంది. దానికి సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా వచ్చింది కాని గవర్నమెంట్ దానికి సంబంధించిన నిధులను కేటాయించే విషయంలో చిన్న చూపు చూస్తోంది.

మా నియోజక వర్గంలోని యార్ల మండలంలోని ముల్కనూరు ప్రాజక్ట్ పరిధిలో 30,000 ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. తద్వారా 4 మండలాలలో వ్యవసాయ భూమి సాగులోకి వస్తుంది. అందుకు గాను మినిస్టర్ గారికి వినతి పత్రాన్ని

ఇవ్వడం జరిగింది. పిల్లిగుండ్ల ప్రాజక్ట్ ఇల్లెందు మండలంలో వుంది. ఆ ప్రాజక్ట్ ద్వారా నీటి వనరులు ఇల్లెందు, రేగులపల్లి, పాల్వంచ మండలాలకు చేరే అవకాశం వుంది. ఆ వనరులను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆ ప్రాజక్ట్‌కు కావలసిన నిధులను కేటాయించాలని కోరుతున్నాను.

అట్లాగే గుండాల మండలంలో ఆళ్లపల్లి గ్రామంలో వైద్యానికి సంబంధించిన హెల్త్ సెంటర్స్ వున్నాయి కాని వైద్యులు వుండరు. ఎందుకంటే 70 కిలో మీటర్ల దూరం అడవిలోకి వెళ్లి వుండడం వారికి కూడా కష్టమవుతోంది. కునురవరం, బయ్యారం మండలాలలో వైద్య సదుపాయాలను కల్పించాలి. గుండాల మండలంలో , గుండాలకు 70 కిలో మీటర్ల దూరంలో వున్న కంబళ్లపల్లి గ్రామంలో ప్రజలకు ఏదైనా సమస్యలు వచ్చినట్లయితే వారికి టెలిఫోన్ సౌకర్యం లేక చాలా ఇబ్బందిగా వుంటోంది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గుండాల మండలానికి వచ్చినపుడు 3 నెలల్లో టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. 3 నెలలు గడచిపోవడమే కాదు, 5 సంవత్సరాల కాలం గడచిపోయింది కాని అది ప్రస్తావనకు రాలేదు. దయచేసి మా నియోజక వర్గంలోని అటవీ ప్రాంతాలలో వున్న మండలాలకు నీటి వనరులను, వైద్య సదుపాయాలను, టెలిఫోన్ సౌకర్యాలను కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి నియోజక వర్గానికి సంబంధించి మెడికల్ అండ్ హెల్త్, ఇరిగేషన్, టెలిఫోన్ శాఖలకు సంబంధించిన సౌకర్యాల గురించి మెన్షన్‌చేసారు. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, స్పెషల్ మెన్షన్‌లో మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లా భూర్గుంపహాడ్ నియోజక వర్గంలో సివిల్ హాస్పిటల్ మణుగూరులో ఏర్పాటు చేయాలని కోరాము. ఈ సమస్యపై అనేకసార్లు గతంలో ప్రజలు ఆందోళన చేయడం జరిగింది. భూర్గుంపహాడ్ నియోజక వర్గంలోని మణుగూరులో ఏర్పాటు చేసినట్లయితే అందరికీ ఉపయుక్తంగా వుంటుంది. ఎందుకంటే, మణుగూరు ఎక్కువ జనాభా వుండే ప్రాంతం. మణుగూరులో బొగ్గు గనులు ఎక్కువగా వుండి, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం, అక్కడ సివిల్ హాస్పిటల్ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

భూర్గుంపహాడ్ నియోజక వర్గంలో ఒక ఆసుపత్రి వున్నప్పటికీ, బోర్డర్ ఏరియాలో వున్న పినబాక మండలం నుంచి ఎవరైనా మరణించినా, లేక యాక్సిడెంట్స్ జరిగినా, పోస్ట్‌మార్టమ్ కోసం వారిని భూర్గుంపహాడ్ తీసుకు రావాలంటే 100 కిలోమీటర్లకు పైన ప్రయాణం చేయవలసి వుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన, హరిజన, గిరిజన ప్రజలు ఎక్కువగా వుంటున్నారు కాబట్టి వారు సివిల్ హాస్పిటల్‌కు రావాలంటే అనేక వ్యయ ప్రయాసలకు గురై, వెహికల్స్‌ను కిరాయికి తీసుకుని హాస్పిటల్‌కు వచ్చినట్లయితే అక్కడ అందుబాటులో డాక్టర్లు లేక పోస్ట్‌మార్టమ్ చేయడంలో చాలా ఆలస్యం అవుతోంది. ఒక రోజు రాత్రంతా వుండి, తెల్లారి పోస్ట్‌మార్టమ్ చేసుకుని వచ్చిన పరిస్థితులు వున్నాయి.

భూర్గుంపహాడ్ ఆసుపత్రిలో ఓ.పి.కి ఒకరే డాక్టర్ వున్నారు. ఒక డాక్టర్ పోస్ట్ ఖాళీగా వుంది. సర్జన్స్ లేరు. భూర్గుంపహాడ్ సివిల్ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఎక్కువగా వుంది. అక్కడకు దూర ప్రాంతాల నుంచి ప్రజలు రావాలంటే చాలా ఇబ్బందిగా వుంది కాబట్టి కొత్తగా సివిల్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఐ.టి.డి.ఎ. పి.ఒ. గారు ప్రపోజల్స్‌ను ప్రభుత్వానికి పంపించారు. అయినా గత ప్రభుత్వ కాలంలో మణుగూరులో సివిల్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ముందుకు పోలేదు. అక్కడ సివిల్ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లయితే 3 మండలాలలోని ప్రజలకు అందుబాటులో వుంటుంది కాబట్టి వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మణుగూరులో సివిల్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ఈ సమస్య వరంగల్ రేంజ్ ఉత్తర తెలంగాణాలోని 4 జిల్లాలకు సంబంధించిన సమస్య. 1993లో ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ మరియు న్యాయస్థానం వారు ఇచ్చిన డైరక్షన్స్ ప్రకారంగా రాష్ట్ర స్థాయిలో పోలీసు ఇన్‌స్పెక్టర్ల సీనియారిటీ లిస్ట్ తయారు చేయబడింది. ఆ సీనియారిటీ లిస్ట్ ప్రకారంగా ప్రమోషన్స్ ఇవ్వమని చెబితే మళ్లీ 2002 వరకూ దానిని పెండింగ్‌లో పెట్టి, 2002లో కొన్ని ప్రమోషన్స్ ఇచ్చారు.

అప్పుడు వరంగల్ రేంజ్‌కు సంబంధించిన సీనియారిటీ కలిగిన, అర్హత కలిగిన ఇన్‌స్పెక్టర్లను, మొత్తం ఆ రేంజ్‌నే ప్రక్కన పెట్టడం జరిగింది. రాష్ట్రంలో వున్న మిగతా అన్ని రేంజ్‌లలో సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ ఇచ్చారు కాని, వరంగల్ రేంజ్, అంటే ఉత్తర తెలంగాణాలోని 4 జిల్లాలలోని ఏ పోలీసు అధికారులైతే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవితాన్ని పణంగా పెట్టుకుని విధులను నిర్వహిస్తున్నారో, వారిని ఈ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయానికి గురి చేసింది.

1992 నుంచి ఇప్పటి వరకూ ఉత్తర తెలంగాణా జిల్లాలలో వుండే పోలీసు ఇన్‌స్పెక్టర్లకు ప్రమోషన్లు రాలేదు. ఈ సందర్భంలో మీ దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచాను. 1993 నుంచి 2003 వరకూ అక్కడ ఐ.జి.పి. ఆఫీసుకూ, డి.ఐ.జి. ఆఫీసుకూ మధ్య 13 సార్లు ఫుట్‌బాల్ ఆడుకున్నట్లుగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకున్నారు. ' దిస్ ఆఫీస్ లెటర్ ', 'చీఫ్ ఆఫీస్ లెటర్ ' అంటూ 13 సార్లు ఆ ఫైల్‌ను తన్నీ తన్నీ 10 సంవత్సరాల కాలం గడిపారు కాని ఆ 4 జిల్లాలలో వుండే ఇన్‌స్పెక్టర్లకు ప్రమోషన్స్ ఇవ్వలేదు, వారికి తీవ్రమైన అన్యాయాన్ని చేసారు.

అంతే కాదు, హై లెవెల్‌లో అంటే ఇక్కడ డి.జి.పి. ఆఫీస్‌లో కొంత మంది వెస్టెడ్ ఇంటరెస్ట్‌తో వరంగల్ రేంజ్ ఇన్‌స్పెక్టర్లను తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నారు. వారికి ఇప్పటికే తీవ్రమైన అన్యాయం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా దయచేసి వారికి జరిగిన అన్యాయాన్ని సరి చేసి, ఆ సీనియారిటీ లిస్ట్‌ను అనుసరించి, వారికి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో ప్రమోషన్స్‌ను ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

మ.1.20

ఇదే ఉత్తర తెలంగాణాకి సంబంధించింది. 1989లో జరిగిన డి.ఎస్.సి.,లో 380 మంది క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారు. తరువాత ఇంటర్వ్యూలో పాస్ అయ్యారు. 1989 నుండి ఈనాటి వరకూ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ , కోర్ట్, భారత రాష్ట్రపతి ఈరాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశిస్తే, ఇంతవరకూ ఈ క్వాలిఫైడ్ టిచర్స్‌ని 1989 నుండి ఇప్పటివరకూ తీసుకోలేదు. ముఖ్యమంత్రి గారు మొన్ననే 45 సంవత్సరాల వయో పరిమితి డి.ఎస్.సి.,కి సంబంధించి అనౌన్స్ చేశారు. దురదృష్టం ఏమిటంటే, వీరు 1989 నుండి ఆగమయ్యారు. కాబట్టి 45 సంవత్సరాల రేంజ్‌లో రావడం లేదు. 19వ తేదీ మీటింగ్‌లో మాట్లాడుతూ, 1989 నుండి 2002 వరకూ వివిధ కోర్టు కేసులు, సాంకేతిక కారణాలతో వయో పరిమితి దాటిన అర్హులైన అభ్యర్థులందరిని టీచర్లుగా అవకాశం కల్పించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని వారొక మాట అన్నారు. ఈ విషయం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రిగారు వింటున్నారు. వీరందరిని తీసుకోకపోతే వారిజీవితాలు ఏమి కావాలి? వయో పరిమితి ఇచ్చారు కాబట్టి ఈ 380 మందిని కాపాడాలని తమ ద్వారా ఈ ప్రభుత్వాని కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి: ఇది ఎడ్యుకేషన్ మినిస్టర్‌కి, నీటిపారుదల శాఖా మంత్రికి సంబధించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈసంవత్సరం పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సులలో ఉత్తీర్ణతా శాతం చాలా పెరిగింది. దీనికి అనుగుణంగా, ప్రభుత్వాన్ని కోరేదేమంటే, డిగ్రీ కళాశాలలు కొత్తవి ఏర్పాటు చేసే ఆలోచన ఏమయినా ఉందాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ప్రధానంగా ప్రైవేట్ కళాశాలల్లో గొల్ల, కూర్మ, చాకలి, మంగలి, కమ్మరి,

కుమ్మరి, వడ్ల, వడ్రంగి, మున్నూరు, ముదిరాజ్, బెస్త, గౌడ, హరిజన, గిరిజన, ముస్లిం మైనారిటి, పంచ, మరాఠి తదితర దళితులందరికి ఈ ప్రభుత్వం ద్వారా కాలేజీల్లో చదువుకునే అవకాశం ఉంటుంది. ప్రైవేట్ కళాశాలల్లో ఎంతో ఎక్కువగా ఫీజులు కట్టే అవకాశం రాక రెండు, మూడు సంవత్సరాల నుండి వారికి సీట్లు దొరకని పరిస్థితి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో ఉంది. కొత్త కళాశాలలు ఏర్పాటు చేసే అవకాశం ప్రభుత్వంలో లేదు. ప్రతీ సెక్షన్‌లో బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి., ఇంగ్లీష్, తెలుగు మీడియంలు ప్రతీ సెక్షన్‌లో 50 సీట్లు పెంచి నిరుపేద విద్యార్థులకు విద్యను అభ్యసించే విధంగా చేయాలని కోరుతున్నాను. భారత రాజ్యాంగం కల్పించిన రైట్ టు ఎడ్యుకేషన్‌ని కల్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నీటి పారుదల శాఖకి సంబంధించి నా నియోజక వర్గంలో ఘనాపురంలో ఆనకట్ట 1905లో నిజాం ప్రభుత్వం కట్టించిన విషయం అందరికీ తెలిసిందే. యం.యన్. కెనాల్, ఎఫ్.ఎన్ కెనాల్ వాటిని సిమెంట్ లైనింగ్ చేసి చివరి భూముల్లో పంట పొలాలను రక్షించవలసిందిగా .3 టియంసి సింగూరు ప్రాజెక్ట్ నుండి విడుదల చేయవలసిందిగా నీటి పారుదల శాఖామంత్రిగారిని కోరుతున్నాను. తొలుత, ఫస్ట్ ఫేజ్‌గా రు.5 కోట్లు ఇచ్చి సిమెంట్ లైనింగ్ చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: విద్యాశాఖకి సంబంధించి సభ్యులు చెప్పింది తప్పకుండా పరిశీలిస్తాను.

ఛైర్మన్: మేజర్ ఇరిగేషన్‌కి సంబంధించింది నోట్ చేసుకొని మంత్రిగారికి చెప్పండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: ఇరిగేషన్‌కి సంబంధించింది, నోట్ చేసుకున్నాను. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి చెబుతాను.

శ్రీ యం. వెంకట రమణ: రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మత్స్యకారులకు సముద్రతీరంలో ఉన్న సమస్య. ఈ మత్స్యకారులందరూ సముద్ర తీర ప్రాంతంలో ఉండే కాలువల మీద ఆధారపడి చేపలను పట్టుకొని వాటినే జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్నారు. ప్రస్తుతం మూడు, నాలుగు సంవత్సరాల నుండి వ్యవసాయ రంగానికి సంబంధించి రైతాంగం కరువులో చిక్కుకుంది. మత్స్య సంపద కూడా పూర్తిగా కనుమరుగైనది. వేటాడే మత్స్య కారులకు వారి అవసరాలకు సంబంధించి వారు ఖర్చు పెట్టే డీజిల్ కూడా లేకుండా, నానా బాధలుపడి అప్పులపాలైన పరిస్థితి ఈ రాష్ట్రంలో మత్స్యకారులకు దాపురించింది. మత్స్యకారుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని గతంలో, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేక పర్యాయాలు తీసుకురావడం జరిగింది.

మత్స్యకారులకు సంబంధించి మెకనైజ్డ్ బోట్స్‌కి సంబంధించినంతవరకూ డీజిల్ నెలకు 1,000 లీటర్ల చొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. ఒక్కో బోట్‌కి వచ్చేసరికి యావరేజ్‌గా నెలకు 6,000, 7,000 లీటర్లు ఖర్చవుతుంది. ఈనాడు మత్స్య సంపద లభించకపోవడం, డీజిల్ రేటు పెరిగిపోవడంవల్ల ఆ వ్యవస్థ పూర్తిగా కుంటుపడిపోయి సరిగ్గా సాగించలేని పరిస్థితిలో వాటన్నింటిని డ్రాప్ చేసుకొనే దౌర్భాగ్య పరిస్థితి ఈ రాష్ట్రంలో మత్స్యకారులకు దాపురించింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. గతంలో అనేక పర్యాయాలు డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నెలకు 1000 లీటర్ల డీజీల్ ప్రొవైడ్ చేస్తోంది. దానిని 3,000 నుండి 4,000 లీటర్లకు ప్రొవిజన్ కల్పిస్తే, ఇంత ఇబ్బందులున్న ఆ రంగాన్ని కాస్తో, కూస్తో ఆదుకున్నట్లవుతుంది. గౌరవ మత్స్య శాఖా మంత్రి, ఆర్థిక శాఖా మంత్రి గారు ఈ విషయంలో కల్పించుకొనవలసిందిగా కోరుతున్నాను. దీనికి సంబంధించి ప్రభుత్వంలో ప్రపోజల్స్ కూడా ఉన్నాయి. నెలకు ఇస్తున్న 1,000 లీటర్ల సబ్సిడీని 4,000 లీట్లర్ల సబ్సిడీగా ఇవ్వాలని కోరుతున్నాను.

రెండవది దీనికి అనుసంధానమయిన అంశం. రాష్ట్రంలో ఆక్వా కల్చర్, రొయ్యలసాగు మొత్తం మీద తుడిచిపెట్టుకుపోయింది. వైరస్ ప్రభావం వల్ల ఇంటర్నేషనల్ మార్కెట్‌లో కూడా సరయిన గిట్టుబాటు ధర లభించకపోవడం వల్ల కోట్లాది రూపాయలు నష్టం వచ్చి ఆ రంగం మీద పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులైన చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టాలకు గురయ్యారు. టోటల్‌గా ఆక్వా రంగం కొలాప్స్ అయ్యే పరిస్థితి ఈరాష్ట్రంలో ఉంది.

దీనికి సంబంధించినంతవరకూ ప్రభుత్వపరంగా లభించే సహాయం శూన్యం. అంతేకాకుండా, మరొక ప్రధానమైన అంశం, మురికి కాలువ నీటిని ఉపయోగించి సాగు చేస్తారు. కాబట్టి ఈ రెండింటికి సంబంధించి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం ఏ మాత్రమూ లభించడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో సముద్రం నుండి వచ్చే ఎగుమతులు కానివ్వండి, ఆక్వా రంగం ద్వారా వచ్చే వేలాది రూపాయల విదేశీ మారకద్రవ్యం లోపిస్తోంది. వీరి మనుగడకి సంబంధించి ఆక్వా కల్చర్ అథారిటీకి సంబంధించినంతవరకూ దానిని అభివృద్ధి చేయడానికి ఎంపెడా అనే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకి చెందిన వారు ఎక్కడ ఉంటారో, ఏ రైతుకు సలహాలు ఇస్తారో, ఎవరికీ తెలియని పరిస్థితి ఉంది. ఆక్వా రంగానికి సంబంధించినంత వరకూ, ఎంపెడా ద్వారా పూర్తిగా సబ్సిడీ అందించవలసిన పరిస్థితి ఉంది. ఈ రోజు వరకూ ఏ రైతుకు కూడా ఎంపెడా నుండి సరయిన సూచనలుకానీ, సలహాలుకానీ లభించకపోవడం దురదృష్టకరం.

ఇటువంటి పరిస్థితిలో ఆక్వా రంగాన్ని కూడా వ్యవసాయ రంగంగా గుర్తించాలి. ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఆక్వా రంగానికి ఎకరానికి వచ్చేసరికి రు500 శిస్తు వసూలు చేస్తున్నారు. వారికి ప్రభుత్వం చేస్తున్న సహాయం శూన్యం. ఏ విధమైన సహాయం అందించకపోగా, శిస్తు రూపంగా ఎకరానికి రు.500 వసూలు చేసే విషయం దారుణమైనది. ఇదే ఆక్వా రంగానికి సంబంధించి, కర్ణాటక, తమిళనాడు, పాండిచేరి తదితర రాష్ట్రాల్లో వ్యవసాయ రంగంగా దీనిని గుర్తించి, రైతుకు ఏ విధమైన సదుపాయాలు కల్పిస్తున్నారో, అదే విధంగా మన రాష్ట్రంలో కూడా కల్పించాలని కోరుతున్నాను. రు.500 శిస్తు తగ్గించి అగ్రికల్చర్ సెక్టార్ క్రింద ఆక్వా కల్చర్‌ని గుర్తించాలని కూడా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా, ఎంపెడా నుండి రావలసిన సహాయ, సూచనలను కూడా రాబటేటట్లు చేయాలని , వీటన్నింటికి సంబంధించి తగు చర్యలు గైకొనాలని సభాముఖంగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి(పంగనూరు)ః ఇది ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంట్‌కి సంబంధించిన విషయం. నాకు తెలిసినంతవరకూ, ఏ.పి. పొల్యూషన్ కంట్రోల్ అఫిలియేటెడ్ అథారిటి పదవీకాలం ఎక్స్‌పైరీ అయింది. 31.5.02కి రెన్యూవల్ చేయడం జరిగింది. ఆ పదవీ కాలం 31.5.04కి ముగిసింది. దీని వల్ల ఇండస్ట్రీస్‌కి సంబంధించిన కేసులు అడ్జర్న్ అవుతున్నాయి. న్యాయం జరగడం లేదు.

మ.1.30

న్యాయం జరగడం లేదు. పరిశ్రమల వారిపై హెరాస్‌మెంట్ జరుగుతోంది. అవినీతి పెరిగిపోతోంది. ప్రోడక్షన్ ఆగిపోతోంది. నిరుద్యోగం పెరిగిపోతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఎ.పి. పొల్యూషన్ కంట్రోల్ అప్పిలియేట్ అథారిటీని వెంటనే రెన్యువల్ లేకపోతే, రీ కాన్స్టిట్యూట్ చేయాలని కోరుతున్నాను. ఈ మధ్య కాలంలో దీనికి సంబంధించి, ఆల్టర్‌నేటివ్ మెకానిజం తీసుకువచ్చి అర్జెంట్ కేసులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

MR. SPEAKER : Now, I would like to put cut-motions to vote.

MR. SPEAKER : Now, I will put the demands for voting.

Now, the question is :

**2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం . **XXXI** | (31) | - | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన నెం . **XVII** | (17) | - | పురపాలన, పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . **XXXII** | (32) | - | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . **VI** | (6) | - | ఆబ్కారీ పాలన |
| అభ్యర్థన నెం . **X** | (10) | - | హోం పాలన |
| అభ్యర్థన నెం . **VII** | (7) | - | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం . **V** | (5) | - | రెవిన్యు, రిజిస్ట్రేషను, సహాయం |
| అభ్యర్థన నెం . **VIII** | (8) | - | రవాణా నిర్వహణ |
| అభ్యర్థన నెం . **XV** | (15) | - | క్రీడలు, యువజనసేవలు |
| అభ్యర్థన నెం . **XIV** | (16) | - | వైద్య, ఆరోగ్యం |
| అభ్యర్థన నెం . **XII** | (12) | - | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం . **XIII** | (13) | - | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం . **XIV** | (14) | - | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం . **XL** | (40) | - | ప్రభుత్వరంగ సంస్థలు |
| అభ్యర్థన నెం . **XXXIX** | (39) | - | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం . **XXXVII** | (37) | - | పర్యాటన, కళలు, సంస్కృతి |
| అభ్యర్థన నెం . **XXVI** | (26) | - | మత సంబంధ దర్మాదాయాలు నిర్వహణ |

అభ్యర్థన నెం . **XXIX** (29) – అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
అభ్యర్థన నెం . **XX** (20) – కార్మిక, ఉపాధికల్పన
అభ్యర్థన నెం . **II** (2) – గవర్నరు, మంత్రి మండలి
అభ్యర్థన నెం . **III** (3) – న్యాయ పరిపాలన
అభ్యర్థన నెం . **IV** (4) – సాధారణ పరిపాలన, ఎన్నికలు
అభ్యర్థన నెం . **XIX** (19) – సమాచార, పౌర సంబంధాల
అభ్యర్థన నెం . **I** (1) – రాష్ట్ర శాసనమండలి
అభ్యర్థన నెం . **IX** (9) – విత్తపాలన, ప్రణాళిక,సర్వేలు, గణాంకాలు

(ఆమోదించబడినవి)

" That the Government be granted a sum not exceeding Rs.1944,42,77,000/- under Demand No.31 - Panchayat Raj".

" That the Government be granted a sum not exceeding Rs.1195,73,50,000/- Demand No.17 - Municipal Administration and Urban Development."

" That the Government be granted a sum not exceeding Rs.743,07,66,000/- under Demand No.32, Rural Development."

" That the Government be granted a sum not exceeding Rs.131,25,43,000/- under Demand No. 6, Excise Administration."

" That the Government be granted a sum not exceeding Rs.1564,18,08,000/- under Demand No.10, Home Administration."

" That the Government be granted a sum not exceeding Rs.213,67,89,000/- Demand No. 7, Commercial Taxes Administration."

" That the Government be granted a sum not exceeding Rs.669,39,42,000/- Demand No.5, Revenue, Registration and Relief."

" That the Government be granted a sum not exceeding Rs.52,51,94,000/- under Demand No.8, Transport Administration."

" That the Government be granted a sum not exceeding Rs.124,60,92,000/- under Demand No.15, Sports and Youth Services."

" That the Government be granted a sum not exceeding Rs.1658,58,47,000/- under Demand No.16, Medicl and Health."

" That the Government be granted a sum not exceeding Rs.4238,38,62,000/- under Demand No.12, School Education."

" That the Government be granted a sum not exceeding Rs.930,70,61,000/- under Demand No.13, - Higher Education."

" That the Government be granted a sum not exceeding Rs.199,43,94,000/- under Demand No.14, - Technical Education."

" That the Government be granted a sum not exceeding Rs.30,64,64,000/- under Demand No.40, - Public Enterprises."

" That the Government be granted a sum not exceeding Rs.82,50,40,000/- under Demand No.39, - Information Technology and Communications."

" That the Government be granted a sum not exceeding Rs.84,64,14,000/- under Demand No.37, - Tourism, Art and Culture."

" That the Government be granted a sum not exceeding Rs.18,74,70,000/- under Demand No.26, - Administration of Religious Endowments ."

" That the Government be granted a sum not exceeding Rs.429,73,99,000/- under Demand No.29, - Forest, Science, Technology and Environment ."

" That the Government be granted a sum not exceeding Rs. 129,98,76,000/- under Demand No.20, - Labour and Employment ."

" That the Government be granted a sum not exceeding Rs.13,28,46,000/- under Demand No.2, - Governor and Council of Ministers."

" That the Government be granted a sum not exceeding Rs.255,65,23,000/- under Demand No.3, - Administration of Justice ."

" That the Government be granted a sum not exceeding Rs.224,70,25,000/- under Demand No.4, - General Administration and Elections ."

" That the Government be granted a sum not exceeding Rs.47,32,08,000/- under Demand No.19, - Information and Public Relations ."

" That the Government be granted a sum not exceeding Rs.34,63,70,000/- under Demand No.1, - State Legislature ."

" That the Government be granted a sum not exceeding Rs.3920,94,28,000/- under Demand No.9, - Fiscal Administration, Planning, Surveys and Statistics ."

**(Pause)**

**The Motion was adopted and the Demands were granted.**

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**(The House then adjourned at 1-37 pm to meet again at 8-30 Am on Thursday, the 29th of July, 2004)**